REGISTERED No. 1118.

విడిపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA DAILY

Editor
S. SAMBHU PRASAD

Vol. 26 } మద్రాసు 27-3-40 బుధవారము MADRAS, WEDNESDAY MARCH 27, 1940 { No. 313

314664

అమృతాంజనం ట్రేడుమార్కు ఉల్లంఘనము

29-1-1940 తేదిన నాగపూరు సెషన్సు జడ్జిగారొసగిన తీర్పునందు:— "...అమృతరంజను తయారుచేయు నిందితుడను పండిత రామబహాదరుగారు, సివిలు కేసు విచారణ సమయమునందే, కొద్ది మార్పులను (అనగా ట్రేడుమార్కు పైభాగమున క్రిందిభాగమున సింహపు తలను చిత్రించుటను) గానించి, మందును తయారుచేయుటను బట్టి, వారి దురుద్దేశము స్పష్టమగుచున్నది. ఫిర్యాది తయారు చేయుచున్న మందు అని పామరులను నమ్మించి, వారిని మోసపుచ్చవలయునను ఉద్దేశముతో, నిందితుడు ఫిర్యాది మందుబుడ్లను పోలియుండునట్లు తన మందుబుడ్లను కూడ తయారుచేసెరి. చట్టములవల్ల తనకు ముప్పువాటిల్లకుండునట్లు నిందితుడు అప్రాముఖ్యమగు మార్పులను గానించిరి గాని అమృతాంజనమునకు యున్న పేరు వ్యాప్తివల్ల లాభము పొందుటకు అనుకూలమగు విధమునపోలిక యుండునట్లు తనుజాగ్రత వహించిరి. ఇండియను పీనలుకోడు 482 సెక్షను క్రింద వీరికి విధింపబడిన శిక్ష యుక్తమైనదే. క్రింది కోర్టువారు విధించిన జరిమాన కఠినముగనున్నదని అప్పీలుకు ఒక కారణముగ సూచింపబడెను. ఒక్కొక్క నేరమునకు 250 రూప్యముల చొప్పున నిందితునకు జరిమాన విధింపబడెను. ట్రేడ్‌మార్కునందు స్వల్పమగు మార్పులు గానించి చట్టముబారినుండి తప్పించుకొనుటకై ప్రయత్నించినందువల్లను, తన వ్యాపారస్థలమును నాగపూరుకు మార్చి ఆ కోర్టులో మరల పిటీషను పెట్టుకొనవలసిన శ్రమను ఫిర్యాదికి కలుగచేసినందువల్లను, ఈ విధింపబడిన జరిమాన కఠినమైనది కాదని నేను అభిప్రాయపడుచున్నాను. పై పెద్ద విచారణ జరిపిన మాజిస్ట్రేటుగారు నిందితునినివయ్యమై కొంత దయచూపిరని తలచుచున్నాను. కావున ఈ జరిమాన మొత్తమును తగ్గించుటకు ఎట్టి కారణము కనుబడుట లేదు."

రు. 8,68,000
1939 లో భీమా వ్యాపారమును చేసి
హిందుస్థాన్ మ్యూచుయల్ ఇన్సూరెన్సుకంపెనీ, లిమిటెడ్.
మచిలీపట్టణము.
వారు మరొక అడుగు ముందంజ వైచిరి!

WANTED

Wanted Representative on Rs. 100/- P. M. Plus T. A. Etc. to push our business in prominent business centre.
Post Box 2392, Calcutta.

శ్రీ దుర్గాకళామందిరము,
26-3-40 మంగళవారము
మొదలు
న్యూ థియేటర్సువారి గొప్ప హిందీటాకీ
అధికార్
ADHIKAR
(A NEW THEATRE'S SUPER PICTURE)
ముఖ్య పాత్రధారులు:
మిస్టర్ పహారిసన్‌యాల్,
బారున, పంకజ్ ముల్లిక్.
మిస్ జమునా, మేనక,
రామకుమారి, రాజలక్ష్మి వగైరా.

జెసి షర్టింగు
వైనా సిల్కువలె ఉండి, అతిమృదువుగాను, సొగసుగానుండి చాలకాలం మన్నును. 6 మట్టలకు సరిపోవు 9 గ × 54" తునక రూ. 5-4-0. పోస్టేజి ఉచితము.
నచ్చకపోయినచో డబ్బు వాపసు.
ఉత్తరములు ఇంగ్లీషులోనే వ్రాయండి.
JAGAN NATH CHANAN RAM
Jeci Bhavan, LUDHINA, A 43.

నెరసిన వెంట్రుకలు??
నెరసిన వెంట్రుకలకు కప్పులను ఉపయోగింపకలదు. మా తైలము నుపయోగించినచో 40 సంవత్సరములైనను వెంట్రుకలు నెరవవు. కొన్ని వెంట్రుకలు మాత్రమే నెరసియుండినచో రు. 2/- లు ఖరీదు గల బుడ్డిని కొని వాడినచో చాలును. అధికముగ వెంట్రుకలు నెరసినచో రు. 3/8 లు ఖరీదు గల బుడ్డి మందు వాడినచో చాలును. పూర్తిగ వెంట్రుకలు నెరసియుండిన రు. 5/- లు ఖరీదు గల సీసా చాలును. నూనె లేనిచో ఇచ్చిన డబ్బుకు రెండింతలు వాపసు యబడును.
ఉత్తరములు ఇంగ్లీషున వ్రాయవలెను.
Mrityunjaya Sudha Oushadhalaya,
No. 281, P. O. Katrisarai (Gaya)

ఇండియన్ బ్యాంకు
లిమిటెడ్,
సీజన్ డిపాజిటులు
రు. 10,000 అంతకుమించినవి ప్రస్తుతము సం॥ నకు 2¾% వడ్డీ వంతున 3, 4 నెలలకు, సం॥ నకు 3% వడ్డీ వంతున 5, 6 నెలలకు తీసుకొనబడుచున్నవి.

EARN Rs. 300.

Beautiful, Rectangular, Chromium, 5 years Gtd., Swiss Jewel Wrist Watch, may be sold to others for Rs. 18/-, but we offer them at Rs. 4/8/- ; 4 Jewls, Rs. 6/8/-; Gold gilt, Rs. 5/8/- Round or Square. Superior, Rs. 3-8 ; Gold gilt, Rs. 4-8 ; Ladies ; small Rectangular, Rs. 9-8 ; Round, Rs. 4-8 Postage and Packing annas 9/- in India, out of India Extra. free for 3 at a time.
EDMUND & CO.,
66-B, SADANANDA ROAD, CALCUTTA.

వసంతకుసుమాకరము
రసాయనము త్రిమోక్షములవయుండి
అర్థరసాయనశాలముక్కాల

ది ఏషియాటిక్ బ్యాంక్ లిమిటెడ్
(ప్రధాన కార్యాలయం: కరాచీ)
బెంగాల్: కలకత్తా, హౌరా, శ్యాంబజార్, భవానీపూర్, శెర్బోర్‌పూర్, ఢాకాలాకటి, బారిసాల్, ఢాకా, మైమెన్‌సింగు, జల్‌పైగూరి, కొమిల్లా, చిట్టగాంగ్,
బీహార్: పాట్నా, గయ.
పంజాబ్: లాహోర్, రావల్పిండి. సం॥ రాష్ట్రములు: పెషావరు.
బర్మా: అక్యాబ్. అస్సాము: హబీగంజ్, సిల్లాంగు, గౌహతి, మార్వీ బజారు, సిల్చార్.
బొంబాయి: బొంబాయి, పూనా, అహ్మదాబాదు. మ॥ రాష్ట్రములు: క్రొత్త ఢిల్లీ.
మద్రాస్ కార్యాలయం: హైకోర్టుకు ఎదురుగా
అన్ని రకముల బ్యాంకింగ్ వ్యాపారం సరసమైన ధరలకు జరుగును
సూడేండ్లకాలం - రూ. 100/- ఫిక్సెడ్ డిపాజిట్టులో నుంచువారికి రూ. 500/- ఉచిత భీమా పట్టా యివ్వబడును. అటువంటి ప్రతి డిపాజిటరుకు రూ. 5,000/- వరకు ఋణ మివ్వబడును. మిగతా వివరములకు నాల్గణాలు తపాలాబిళ్లతో వ్రాయుడు. మద్రాస్ కార్యాలయము, జార్జిటౌను.

ప్రకృతియే అతిమూత్ర వ్యాధికి చికిత్సను ప్రసాదించుచున్నది

— అని ఉత్తర అమెరికాయందలి ఒక జాతి యొక్క వందలకొలది ప్రాచీనుల అనుభవము తెలుపుచున్నది. వారికి అతిమూత్ర వ్యాధిచేత బాధపడుట యనగేమో తెలియనే తెలియదు. వారి యీఅభ్యాసము, పండుగలు పబ్బముల సమయములందు వారలవాటుపడిన పానీయములో కలుపబడు ఒక విశిష్టమైన చెట్టు మూలికవలన పృథపడినది. ఈ మూలికయొక్క గుణములకు అతిజాగ్రతగా పరిశోధనలు పలిపిచూడగా దాని సామర్థ్యము అతిమూత్ర వ్యాధిని అరికట్టుటయందేకాక శాశ్వతముగా రోగమును నివారించుటయందు గూడ అమోఘమని బుజువయ్యెను.
అతిమూత్రవ్యాధికి పరిశుభ్రమైనదీ మూలికలో యీ మూలిక కోపల్ ట్రా అను వ్యవహార నామముక్రింద అమ్మబడుచున్నది.
వర్తమానకాలమందు సర్వత్రవ్యాపించియున్న అతిమూత్రవ్యాధినుండి యిక మీదు యేమాత్రము బాధపడ నక్కరలేదు. వైద్యశాస్త్రనీత్యా మీకు యేర్పడియున్న యీ సులభ చికిత్స యొక్కవ డబ్బు ఖర్చులేక నూరు కొన్నది. దానిని వాడుటకు గూడ అనుకూలముగా నుండదు. వ్యాధి శాశ్వతముగా కుదురు నని ఆశ గూడ లేదు. అతిమూత్రవ్యాధికి నిరపాయముగా తప్పక గుణ మిచ్చు "కోపల్ ట్రా" వ్యాధి యొక్క అయుపుపట్టునే యెదుర్కొని నిర్మూలముగా సంహరించును. ఇట్టి సులభ చికిత్స కొరకు చాల డబ్బు ఖర్చుచేసి, ప్రయోజనము కానక, "కోపల్ ట్రా" చికిత్సచే గుణము పొందిన వారు, శాశ్వతముగా తమ వ్యాధి నివారణమైనదని కృతజ్ఞతాపూర్వకముగా మాకు వ్రాయుచున్నారు. మీ అతిమూత్రవ్యాధి నుదురువంతవరకు వేచియుండవద్దు. వెంటనే "కోపల్ ట్రా" ప్రారంభించుడు. ఉచితము కేళ ఒక రిజిస్టరు చీటీ తీసుకుండుట యెంత సులభమో "కోపల్ ట్రా" చికిత్స ప్రారంభించుట అంతసులభము.


ఎటువంటి స్థితిలో నున్న మూలవ్యాధి కైనను సుభ్రముగా గుణమిచ్చు కోపల్ ట్రా ఖ్యాతి దేండ్ల తరబడిగా ఫ్రాంసులోను ఐరోపాలోను స్థిరమై యున్నది. అది దివ్యమైన చికిత్సగా ఆమోదింపబడి, ప్యారిస్ (ఫ్రాంసు) లో నేషనల్ లేబరేటరీ యందు కంట్రోల్ ఆఫ్ మెడిసిన్సు క్రింద 1662-1 నెంబరున రిజిష్టరు చేయబడినది.
ఒకనెల మోతాదు పూర్తి మందు— రు 10/-లు
ప్రతి పెద్దమందుల దుకాణములో అమ్మబడును.
"అతిమూత్రవ్యాధి, కారణములు, లక్షణములు, చికిత్స" అను 40 పేజీల పుస్తకము కోరినవారికి ఉచితముగా పంపబడును.
దినవ అడ్రసుకు వ్రాయుడు:
కోపల్ ట్రా & కో, లిమిటెడ్.,
34, మంగేష్ బిల్డింగు,
న్యూ థట్వాడి స్ట్రీట్, బొంబాయి 4.
మద్రాసు రాజధాని స్టాకిస్టులు:—
మెసర్సు అప్పా అండ్ కో, మద్రాసు;
మెడికల్ స్టోర్సు, గుంటూరు.
వినాయకర్ మెడికల్ హాల్, తిరుచినాపల్లి
టి. యస్. నటరాజ్ & కో, మైసూరు;
డి. యస్. వి. & సన్సు, కోయంబత్తూరు;
ఎ. ఎస్. రావు అండ్ కో, బందరు.
యం. వి. బాలిగ, షోలాపూర్.
సయ్యదు అబ్దుల్ రజాక్ అండ్ కో, హైదరాబాదు.
టైమర్ అండ్ కో, కలకత్తా.
మద్రాసురాజధానికి సోల్ డిస్ట్రిబ్యూటింగ్ యేజంట్లు: నిసం అండ్ కంపెనీ, 1/17, మౌంటు రోడ్డు, మదరాసు.

కుష్టు, బొల్లి వగైరా
మేహమచ్చలు, సెగ, పవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితము.
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరిజిల్లా.

ప్రకటన
స్వర్గీయ జేకుసంపత్తుశెట్టిగారి భార్యయును కీ॥ శే॥ దివాన్ బహద్దర్ కలవల రామానుజం శెట్టిగారి కుమార్తెయునైన శ్రీమతి దేవకన్నమ్మగారు, శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానమందు తన భర్తగారి సంవత్సరీకము జరిపిరి. దేవస్థానమందలి అన్నసత్రములోని 200 మందిలో ప్రతివారికి నేటి ఉదయం 9 గంటలకు ఫలహారములను, తువాళ్లను, నోటుపుస్తకములు, పెన్సిళ్లు ఇచ్చియుండిరి.

BOOKS
'IS IT INDIAN?' Price Re 1 only.
"A very interesting and instructive guide to Swadeshi." Dr. C. R. Reddi, Vice-chancellor.
Central Industrial Museum,
Mount Road, Madras.

టెండరులు
రూ. 25,000/- లకు పైబడ్డ రైల్వే ఫీడరు రోడ్డు వేయుట, మెటలు చేయుట అను పనికి 12—4—1940 తేదీని పగలు 11 గంటలు మొదలు సాయంత్రం 4 గంటలవరకు ఏలూరులో జిల్లా బోర్డు ఇంజనీరువారి ఆఫీసులో సీలువేయబడిన టెండర్లు తీసికొనబడును.
టెండరు నోటీసు, ఫారములు ఇంజనీరు ఆఫీసులో దొరకును.
ఆర్. కృష్ణమూర్తి,
డిస్ట్రిక్టు బోర్డు యింజనీరుగారు,
పశ్చిమ గోదావరి జిల్లా.

THE BOMBAY MUTUAL LIFE ASSURANCE SOCIETY, Ltd.
ది బాంబే మ్యూచుయల్
లైఫ్ అష్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.
(స్థాపితము 1871)
భారతదేశమున అనాదిగా నున్న గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు
గత 69 సం॥ నుండి భారతదేశమునకు సేవచేయుచున్నది.
1939 అత్యధిక అభివృద్ధిగాంచిన మరొక సంవత్సరం
ఉద్దేశించిన వ్యాపారము రు. 2,58,25,000
చెల్లించిన వ్యాపారము రు. 2,07,15,000
హెడ్ ఆఫీసు:
బాంబే మ్యూచుయల్ బిల్డింగు, ఫోర్టు, బొంబాయి.
సరసమైన షరతులకు ఏజంట్లు కావలెను.
ఈ దినవ అడ్రసుకు దరఖాస్తులను పంపుడు:—
యస్. ఏ. రామస్వామి అండ్ బ్రదర్సు,
మదరాసు రాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములకు చీఫ్ ఏజంట్లు.
11, లింగిశెట్టి వీధి, మదరాసు.

సిమెంటుకు ఆర్డరిచ్చేటప్పుడు
"సిమెంటు" అని చెప్పక
ACC
"ఏ. సి. సి. సిమెంటు" అని చెప్పుడు
భారతదేశమున వివిధప్రాంతములలో 10,000 మంది స్టాకిస్టులవద్ద ఏ. సి. సి. సిమెంటు దొరుకును
ది అసోసియేటెడ్ సిమెంటు కంపెనీస్, లిమిటెడ్.
ఏజంట్లు:— బెస్టు అండ్ కో, లిమిటెడ్, మద్రాస్, కాకినాడ, విశాఖపట్టణము.

కావలెను
పట్టు, నూలు, ఉన్నిగుడ్డలకు యేజంట్లు కావలెను. సరసమైన ధరలు తీతము 100/- ప్రయాణపు బత్తాలేరు. వివరములకు కాంపిల్సుకు.
GIRSON KNITTING WORKS,
Dept. 82, LUDHIANA.

ఏజంట్లు కావలెను
9 గజములు రేగ అంగుళముల క్రిమ్‌శిల్కులను అమ్ముటకు ఏజంట్లు కావలెను. వైనాశిల్కువలెనుండి అదు మట్టులకు సరిపోవు ముక్క ఒక్కటి రూ. 6/- కాంపిల్సు ఉచితము.
Golden Eagle Knitting, Ludhiana.

నోటీసు

ఎం. అండు ఎస్. ఎం. రైల్వే.

1940 సం॥ ఏప్రిల్ 1 వ తేదీ నుండి రైల్వే రాక పోకలలోని మార్పులను సూచించు క్రొత్త టైంటేబిలు యీ రైల్వే యొక్క అన్ని స్టేషన్లలోను, బుక్‌స్టాలులలోను అమ్మకమునకు సిద్ధముగా నున్నది.

వెల 3 అణాలు.

ప్రకటన

సోంపేట డిస్ట్రిక్టు మునసబు కోర్టు
ఫైల్ O. S. No. 153 of 1938.
వాది: యర్రమిల్లి లక్ష్మయ్య.
ప్రతివాదులు: అంపోలు బంగారి వగైరాలు.

ఈ నెంబరు 3-వ ప్రతివాది గంట్యాడ చిన్నతిన్న నాయుడు 1938 వ సంవత్సరం డిసెంబరు నెలలో చనిపోయినందున వార్సు కుమారుడు గంట్యాడ సన్యాశిని వార్సుగా చేర్పించమనియు, సప్లిమెంటల్ ప్రతివాదిగా చేర్పమని కోరిన చీమలకొండ ఆదిత్య సుబ్రమణ్యంగారు 27-1-39 తేదీని చనిపోయినందున అతని వార్సుకు మూడ్లు 1. యీ రామూర్తి పంతులుగారు, 2. యీ వెంకటదీక్షితులు పంతులుగారు Advocate Madras, 3. యీ పద్మనాభం పంతులుగారున్ను 3 రును, 14-వ ప్రతివాది అయిన చీమలకొండ ఆదిత్య సుబ్రమణ్యంగారి వార్సులుగా చేర్పమనియు, వాది యీకోర్టులో పిటీషను దాఖలు చేసినాడు. సదరు దావా 6-4-1940 తేదీ వాయిదా అయి యున్నది. యెవరికైన యేదైనా ఆక్షేపణ లున్నయెడల సదరు వాయిదా దినము కోర్టుకు హాజరయి తెలియచేసుకొనవలెను. లేనియెడల సదరు వార్సులను ప్రతివాదులుగా చేర్పించి గ్రంథం జరిగించబడు నని యిందుమూలముగా తెలియచేయడమయినది.

Sompeta, 5-3-1940 } Khajana Venkatarao Pantulu, వాది తరఫు ప్లీడరు.

నోటీసు

మద్రాసు కార్పొరేషన్

1936-వ సంవత్సరము X ఆక్టుచే సవరింపబడిన 1919-వ సంవత్సరము మద్రాసు సిటీ మునిసిపల్ ఆక్టు IV యొక్క IV వ షెడ్యూలు, పార్టు I A లోని రెండవ నిబంధన ననుసరించి మదరాసు 4, 5, 6, 7, 8, 28, 29 మరియు 38 వ డివిజన్లలో తిరిగి నిర్ణయింపబడిన ఆస్తి పన్నుకు సంబంధించిన ప్రకటనయొక్క ఇంగ్లీషు, తెలుగు, తమిళ, హిందూస్థానీ ప్రతులు రిప్పన్ బిల్డింగ్స్ మొదటి అంతస్థు మార్గమువద్దనున్న మునిసిపల్ ఆఫీసు నోటీసుబోర్డున కంటింపబడినవని ఇందు మూలముగా ప్రజలందరికి తెలియజేయడమైనది.

ఆ నోటీసులయొక్క మాతృకలు (ఒరిజినల్సు) చూడగోరువారు ఆఫీసు దినములలో రిప్పన్ బిల్డింగ్స్‌లోని మునిసిపల్ ఆఫీస్ రెవిన్యూశాఖలో మధ్యాహ్నం ఒంటి గంట నాల్గుగంటల మధ్య పరిశీలింపవచ్చును.

ఆస్తి విషయంలో పన్నును హెచ్చి పై డివిజన్లలో ఎవ్వరైనా రివిజన్ దరఖాస్తు పెట్టవలచిన అది యీ ప్రకటన గానించిన 15 రోజుల లోపలగాని, లేక 1888 వ సంవత్సరం డిసెంబరు 20 వ తేదిన ప్రకటింపబడిన జి. ఓ. నెం. 5091 ప్రకారం షెడ్యూలు IV లోని పార్టు I A రెండవ నిబంధన సవరణ ననుసరించి పార్టీలకు పన్నును ఎక్కువ జేసినట్లు తెలియబడిన నోటీసు అందిన 15 రోజులలోగాని రివిజను పిటిషను పంపుకొనవలెను.

ప్రభుత్వము, రైల్వే పాలకవర్గము, లేక ఏదైన కంపెనీకి సంబంధించిన రివిజను పిటిషనులు పై తేదినుండి 30 రోజులలోగా మునిసిపల్ ఆఫీసులో చేరవచ్చును.

రిప్పన్ బిల్డింగ్స్, మద్రాస్, 21-3-1940 } ఓ. పుల్లారెడ్డి, కమిషనర్.

ధరల హెచ్చుదల

5 వ అఖిలభారత కిసాన్ మహాసభ తీర్మానములు

బాబా సోహన్‌సింగుగారి అధ్యక్షత

(స్వకీయవిలేఖరి)

కాశీబుగ్గ, మార్చి 26 —

అఖిలభారత కాంగ్రెసుమహాసభలు, రామఘడ్‌లో జరుగునప్పుడు, వర్షముచే, ఎటువంటి కష్టపరంపరలను ప్రతినిధులు, ప్రేక్షకులు పడిరో ఆహ్వానసంఘమువారు కాంగ్రెసునగరు నిర్మించుటలో, ఎట్టి శ్రమలుపడిరో యీ అఖిలభారత కిసాన్ సభలకు యీ కిసాన్ నగరము (కాశీబుగ్గ)ను నిర్మించుటలో అటువంటి శ్రమలను పడిరి. గాలిచే పాకలు పందిళ్లుకూలినవి. తిరిగి పునర్నిర్మించవలసి వచ్చినది. మధ్యాహ్నముపూట గడచుట గండముగా నుంటున్నది. ప్రతిరోజు దిన దిన గండమువలెనున్ననూ యువకులకు రైతులకు నాయకులకు ఉత్సాహము తగ్గలేదు. 25-3-40 దీ మధ్యాహ్నం 2 గంటలకు అఖిలభారత కిసాన్ సంఘసభ్యులు ఆచార్య రంగా (ఉపాధ్యక్షులు అ॥ భా॥ కి॥ సభా)గారి అధ్యక్షతను సమావేశమైరి.

స్వామీ సహజానంద సరస్వతి (కార్యదర్శి) గారు గత సం॥ర నివేదికను వివరించుచు, సంఘమును నడుపుటలో గలుగుచున్న ఆర్థికదుస్థితిని గూర్చియు, రాష్ట్రీయ సంఘముల బాధ్యతలు 12 లక్షల సభ్యులైనా అగుము, కావలెనని జెప్పిరి.

పిమ్మట, బుఖారీగారు కార్యదర్శిగారి కృషిని ప్రశంసించిరి. స్వామీజీగారు, పంజాబు నాయకుడును, అనేక కష్టపరంపరలకు గురియై, 25 సం॥ రములు దాదాపు జైలు అనుభవించియు, అండమానులో లాహోరు కుట్రకేసు సందర్భమున, పంపబడినట్టియు, అనేకసార్లు నిరాహార దీక్షలను సల్పినట్టియు 70 సం॥రముల వృద్ధులైన బాబాసోహన్‌సింగ్ భకానాగారిని, యీసభకు, ఎన్నుకోబడిన, రాహుల్ సాంకృత్యాయన్ గారు అరెస్టు కాబడినందున, శాఖాలికాధ్యక్షులుగ యీ సభకు ఎన్నుకొనుచు ఉపపాదించిరి.

బుఖారీగారును, తదితరులును, ఆమోదాలను తెలిపినమీద సోహన్ బాబాగారు, ఏకగ్రీవముగా ఎన్నుకోబడిరి. వెంటనే అఖిలభారత కిసాన్ కమిటీ విషయనిర్ణయకమిటీగా కాబడెనని ప్రకటింపబడెను.

అధ్యక్షుని రెండుమాటలు

మహా సభాధ్యక్షులు బాబా సోహన్‌సింగ్ గారు నిలువబడి యిట్లు చెప్పిరి.

నేను యువకుడను కాను. మీరందరు యువకులు. నేను మిమ్ములను నావెంటపెట్టుకొని పని చేయుటకు తన శక్తిలేనప్పటికి మీరంతా, నన్ను ఏకగ్రీవముగా, ఎన్నుకున్నందున మీయొక్క ధైర్యసాహసములు, మీ బలముల ననుసరించి, నేను, మీ వెంటనే, కార్యాచరణ జరిపించెదను. మీరందరు యీ క్లిష్ట పరిస్థితులలో చాలముఖ్య విషయముల నెరుగొన్నవలసియున్నది. వాయందు గొప్ప బాధ్యత మీరు ఉంచితిరి. ఆ బాధ్యతలో మీరున్నూ భాగస్వాములే అనిరి.

తీర్మానములు

పిమ్మట దిగువ తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదింపబడెను: రైతు యుద్యమమున కష్టముల నెన్నియో యెదుర్కొని తుదకు జీవములను కూడా పోగొట్టుకొనిన లాహోరు ఉమార్ ధీ హారులలోని ధీరులున్ను బాజాసింగ్ (జైమెడ్పూర్) గత సం॥రము కార్మికులకై మరణించినవారికి యీసభవారు సానుభూతిని తెల్పుచున్నారు.

పాటలు కీర్తనలద్వారా, ఆంధ్రప్రాంతములలోను, యావద్భారత దేశములోను బ్రహ్మాండమయిన సేవచేసి దివంగతమైనయువకుడు "సెట్టిపల్లి" మరణమునకు యీసభవారు, సానుభూతిని తెల్పుచున్నారు.

3. సెప్టెంబరు నెలలో యుద్ధమును ప్రకటించినమీదట కోట్లకొలది యున్న పనివాండ్లకు, జీతగాండ్రకు సమస్త పదార్థముల ధరలు అందుముఖ్యముగ పంచదార, కిరసనాయిలు, ఉప్పుల పైని, రైలుచార్జీలు హెచ్చుచేయబడినందున మిక్కిలి కష్టముగా యున్నందున యీ సభవారు ధరల హెచ్చుదలలతోపాటు నెలజీతములు రోజు కూలీల జీతబత్తెములు హెచ్చించవందుకు బాధపడవలసివచ్చినదని విచారించుచూ యావత్తు దేశమున్న యిందు విషయమైగా ప్రయత్నమును జేయదీసి గవర్నమెంటును, రైల్వేలును, మునిసిపాలిటీలను, పరిశ్రమల పెట్టుబడిదారులును, పనివాండ్రకు యుద్ధమున్నంతవరకు ఆహారమునకై ఎలవెన్సులను యివ్వవలసినదిగా చేయవలసినదని తీర్మానించుచున్నారు.

(4) ధరవరల హెచ్చింపునకై బొంబాయి లేక్ పైనులవర్కరులు, డెహిరి ఆన్ సోనులోని డాలమియా ఫ్యాక్టరీలోను, బెంగళూరు పాగాకుఫాక్టరీలోను, మాంఛీ పంచదార ఫాక్టరీలోను, ఘోరకష్టములలోను, యితర ప్రదేశములలోను పనివాండ్రు ఎదుర్కొనుచున్న కష్టములపై యీ సభవారు సానుభూతి తెల్పుచున్నారు.

(5) బొంబాయి, బీహారు యితరరాష్ట్రముల లోని ప్రభుత్వములు నాయకులను వర్కర్లను ఎరస్టులు చేయుటను డాల్మియనగరులో భయోత్పాతము గావించుటను యీ సభవారు ఖండించుచున్నారు.

(6) బొంబాయి రంగుమిల్లు పనివారలు తమ కోర్కె నెరవేరువరకు నిలువవలెననియు, అందులకు ప్రజలు సహాయసానుభూతులు కలిగించవలెనని కోరుచున్నారు.

7. బ్రిటిషు ప్రభుత్వమువారు యిండియా దేశముయొక్క అనుమతి లేనిదే యుద్ధములోనికి దింపిరి. బ్రిటిషు ధనికవాదము హిందూదేశ ద్రవ్యమును, వర్తకము, ఉప్పుపన్నులు, పారిశ్రామిక విధానములు మూలముగా ఆర్థిక దుస్థితిని కలిగించినందులకు యీ సభవారు నిందించుచున్నారు.

8. ఈ సభవారు, రైతుల ఆర్థికావశ్యకతలను ప్రభుత్వమువారు తమ సామ్రాజ్య వాదమునకై చేయు యుద్ధమున కుపయోగించుటవలన యిండియా యొక్క ప్రజలకు దారిద్ర్యము గలిగినదనియు, ఉదాహరణకు యిండియా, యుద్ధపు ఆర్డినెన్సు క్రింద పరకలను విశోధంలకు పంపకూడదు. ఈజిప్టు దూది, ఆస్ట్రేలియా వూలు కొనుటయు, అనేక అడ్డు తాటస్థ్యదేశములకు ఎగుమతులవిషయములో చేయబడినందునను, కొద్దిపాటి దేశములకై ఎగుమతిచేయు లైసెన్సులు, యివ్వడము చేతను, ధరవరాలు హెచ్చింపబడెను.

పాటక జనులకు పంచదార, ఉప్పు, కిరసనూనెల ధరలు రైల్వేక్లెట్లు హెచ్చించుటవలన, చాల కష్టముగాను భారముగాను యున్నదని తలంచుచున్నారు.

వీటన్నిటికిని, ముఖ్యముగా యీ సభ రైతులకు హెచ్చరించు ఎడేమనగా యీక్రింది చర్యలకును ఎదుర్కొనవలయే మార్గము.

(1) ధరలు హెచ్చుటకు పూర్వము ఉన్నటువంటి లేట్లనుబట్టి వ్యవసాయ కూలీలకు కనీసపు కూలి నిర్ణయించునట్లున్ను వ్యవసాయ పదార్థముల ధరలను హెచ్చు చేయకుండా చేసే పద్ధతి జరుగకుండా తగిన చర్య తీసుకొనవలెను.

2. హెచ్చుధరలనుటకు తగిన ఐక్యత కలిగి పని చేయవలెను.

3. కర్మాగారములలో తయారయ్యే వస్తువుల మీద విశేష లాభాలు ఉండకుండా యుండుటకు ఆందోళనచేయవలెను.

4 వార్ డియర్‌ప్ ఎలవెన్సు కర్మాగారములలో పనిచేసే ప్రతి కార్మికునకు రాబట్టుకొనుటకు చేసే ఆందోళనకు, సమ్మెలకు సహాయము చేయవలెను.

5. ప్రస్తుతము ఎగుమతులమీద విధించినన్యాయమును తొలగించి ఎగుమతికి తగిన వస్తువులను యితర దేశములకు ఎటువంటి నిర్బంధము లేకుండా పంపుటకు ఆందోళన చేయవలెను.

6 వ్యవసాయిక వస్తువులకును, కర్మాగారములలో తయారగు వస్తువులకును, శోధనము మాపుచు రెండవదానికి తగిన వెలలు హెచ్చుగుటకు అవలంబించే పద్ధతిని ఎదుర్కొనవలెను.

7. విదేశములకు ఎగుమతి చేయుటకు కావలసిన, పదార్థములను తయారుచేయుటకు బ్రిటిషు ప్రభుత్వము యిచ్చిన ప్రత్యేక హామీని తొలగించుటకు ప్రయత్నించవలెను.

8. అమెరికా సంయుక్త రాష్ట్రములు అవలంబించిన డబ్బు యిచ్చినచో అమ్మడము"(క్యాష్ అండ్ కారీ పోలసీ) పద్ధతినే హిందూదేశము పట్లను అవలంబించవలెనని బ్రిటిషు ప్రభుత్వముతో పోరాడవలెను.

9. కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వములు విధించిన యున్న పన్నులను వెంటనే తొలగించవలెనని ఆందోళన చేయవలెను.

అన్ని రాష్ట్రములలోను ఆయా ప్రభుత్వములు కిసాను యుద్యమము పట్లను, రైతుప్రచారకుల పట్లను చూపెట్టిన అన్యాయములను, ప్రచారముమీద జరిపించిన దౌర్జన్యములను, యీ సభవారు తీవ్రముగా ఖండించుచున్నారు—

భోజనశాలల కాంట్రాక్టులు

రైల్వేలకు రైల్వేబోర్డు ఉత్తర్వు

పాటించవలసిన సూత్రములు

న్యూఢిల్లీ, మార్చి 26:—

స్టేషనులలో భోజనఫలాహారవసతులు ఏర్పాటుచేయు హక్కును కాంట్రాక్టుకిచ్చు విషయమును, భారత శాసనసభలో తెలిపిన ప్రకారము రైల్వే సభ్యులను సర్ అంద్రూక్లాగారు రైల్వే కేంద్ర సలహా కౌన్సిలుచేత పరిశీలన చేయించిరి. ఆ కౌన్సిలు సలహా యిచ్చిన సూత్రములను అనుసరించవలెనని రైల్వేబోర్డు ప్రభుత్వ రైల్వేల నుత్తర్వు చేసినది. ఆ సూత్రము లేవనగా:—

(1) ఇష్టము సరిగా పనిచేయుచున్న కాంట్రాక్టరులను మార్చరాదు.

(2) రెండు రైల్వే డివిజనులమీద కాంట్రాక్టు ఉన్నవారికి ఇంకను ఎక్కువ కాంట్రాక్టు లియ్యరాదు.

(3) వీలైనంతవరకు ప్రదేశనివాసులకే కాంట్రాక్టు లియ్యవలెను. ఆ వృత్తిగలవారికే కాంట్రాక్టు లియ్యవలెను. (అ. ప్రె)

బిడ్డలచేత బిచ్చమెత్తించి లక్షలకొలది ధనమును గడించుట

బొంబాయినగరంలో 2 వేలమందికలిసి సాలుకు $7\frac{1}{2}$ లక్షల రూపాయిల నార్జించుట

బొంబాయి, మార్చి 26:—

"బొంబాయినగరంలో కొందరు 12 యేళ్ల లోపు వయసుగల చాలామంది బిడ్డలను తమ ఆధీనంలో వుంచుకుంటున్నారు. వారు పగలస్తమానం బిచ్చమెత్తాలి. ఆపిల్లలలో వక్కొక్కడు వకరోజుకు తమ యజమానికి వకరూపాయి యియ్యవలెను. అందుకు అతడువారికి ఉచితంగా బసయిచ్చి భోజనంపెడతాడు. బట్టలయిస్తాడు.

ఒకనివద్ద 12 మంది పిల్లలున్నారు. వారివల్ల అతనికి నెలకు 300 రూపాయిలు నికరం ఆదాయంవస్తోంది. 12 యేళ్లలోపు వయసుగల 2000 మంది పిల్లలు ముష్టెత్తడంవల్ల బొంబాయినగరంలో వక సంవత్సరంలో 7 లక్షల 50 వేల రూపాయిలను సంపాదిస్తున్నారు" అని బిడ్డలను కాపాడడాని కేర్పడిన సంఘంతాలూకు ఒక ముఖ్య ఉద్యోగి చెప్పాడు (అ. ప్రె.)

మద్యపాన నిర్మూలనం

క్రిష్టియన్లులో పెళ్లికాని స్త్రీల సంఖ్య చాలా తగ్గిపోవుట

బొంబాయి, మార్చి 26:—

బొంబాయిలో మద్యపాన నిర్మూలనచట్టం అమలులో లేనప్పుడు దేశీయ క్రయిస్తవులలో త్రాగుడు చాలా హెచ్చుగా వుండేది. వారు తమ కుమార్తెలకు పెళ్లికట్నం యియ్యడానికి డబ్బు లేకపోవడంవల్ల వారిలో పెళ్లికాని స్త్రీల సంఖ్య చాలా హెచ్చుగావుండేది. ఈ చట్టం అమలులోకివచ్చిన తరువాత వారందరూ తాగుడు మానేశారు. అందువల్ల ధనం మిగిలింది. తమ కుమార్తెలకు పెళ్లికట్నం యియ్యడానికివారికి శక్తి కలిగింది. అందువల్ల యిప్పుడు వీరిలో వివాహాలు చాలా అధికంగా జరుగుతున్నాయి. పెళ్లికాని స్త్రీల సంఖ్య వెనుకటికంటే చాలా తగ్గిపోయింది. రిజిస్టరు కచేరీల లెక్కల ప్రకారం పెళ్లిళ్ల సంఖ్య 100 కి 15 వంతున హెచ్చింది. (అ. ప్రె)

బొంబాయి జంతు ప్రదర్శనశాలలో సింహాలసంఖ్య చాలా అధికమగుట

బొంబాయి, మార్చి 27:—

"బొంబాయిలో దొరతనంవారి జంతు ప్రదర్శనతోట వుంది. దీనిలోని యేర్పాటులు చాలా బాగావుండడంవల్ల దీనిలో సింహాలసంఖ్య చాలా అధికమయింది. "ఈ తోటలో ఒక ఆడసింహం ఒక సంవత్సరంలో ఆరుపిల్లలను పెడుతోంది. ఒక ఆడసింహం తన జీవితంలో ఒకపిల్లనుమాత్రమే కంటుందన్న నమ్మకం సరియైనదికాదు. ఇక్కడ వీటికి స్వేచ్ఛలేకపోయినా యిన్నేసి బిడ్డలను కంటున్నాయి. ఆడవులలో స్వేచ్ఛగా తిరిగే సింహాలింకా యెన్నిబిడ్డలనుకంటాయో తెలియదు. ఈ తోటలో అన్ని జంతువులకూ నిర్బంధం వుండడంవల్ల యిని చాలాకాలం బతుకుతున్నాయి. వేళప్రకారం ఆహారముతింటాయి. వీటికి జబ్బుచేస్తే వెంటనేమందులిస్తారు. అందువల్ల వీటికి త్వరగా సుఖలితనంరాదు. ఈ తోటలో సింహాలు 12 యేళ్లకు తక్కువ లేకుండా 16 యేళ్లకు మించకుండానుబ్రతుకుతాయి ఆడవులలో యింతకాలంవరకు యిని బ్రతకవు. ఈ తోటలో వక సింహానికి వకరోజుకు 15 మొదలు 16 పౌనుల మాంసం పెడతారు. వారానికి వకరోజున తిండిపెట్టరు. నెలకొకరోజున ఆముదమును క్రిమిసంహారక మందును యిస్తారు. ఆడవులలో సింహాలు గడ్డినితింటాయి అందువల్ల క్రిములు చచ్చిపోతాయి యీ తోటలో వాటికి గడ్డి దొరకదు గనక క్రిమిసంహారకమందులను యిస్తారు. జంతువులు పత్రులు మొదలైనవి ఆడవి మొగవి కలిసివుంటేనే చాలాకాలం బ్రతుకుతాయి. లేకపోతే త్వరగానే చచ్చిపోతాయి. నిర్బంధంలో చాలాకాలం వుంచబడ్డ సింహానికి తిక్కున అన్నిలాభాలూ వున్నాయి గాని సంహారకశక్తిమాత్రం తగ్గిపోతుంది. వాటికి శాంతగుణం అధికమవుతుంది. ఒకసారి ఒక ఆడసింహం తనబోనులోనుంచి బయటకుపోయింది. వెంటనే కొందలావాడువచ్చి బోనుతలుపు తెరిచాడు. ఆసింహం చూస్తూవుండగా బోనులో వున్న దానిపిల్లలనుకొట్టాడు. వాటియేడ్పులు వినపడగానే ఆసింహం పరిగెత్తివచ్చి తనబోనులో ప్రవేశించింది. అని సూపరింటెండెంటు చెప్పాడు. (అ. ప్రె.)

జిన్నాగారు ఢిల్లీవచ్చుట

న్యూఢిల్లీ, మార్చి 27:—

జిన్నాగారు లాహోరునుండి ఫ్రాంటియరు మెయిలుమీద నేడుదయము ఢిల్లీవచ్చిరి. (అ. ప్రె.)

1-4-40 తేదిన మీరు ఎదురుచూచుచున్న.
మా తెలుగు చిత్రము విడుదల కానున్నది

నలకలు లేని మేటి నట నటీ వర్గముతో, ఇంతకుమున్ను కని ఎరుగని బ్రహ్మాండమగు సెట్టింగులతో,
సాటిలేని దర్శకత్వముతో, కిన్నెర గానములతో మీ హృదయము చూరగొనగలదు

జయా ఫిల్మ్సు వారి మూడవ తెనుగు చిత్రము

కాళిదాస

రాకుమార్తె విద్యాధరి, మంత్రికుమారుడు కళానిధి ప్రేమను తిరస్కరించింది. కళానిధి కాలసర్పము నలె ప్రతీకారము నిశ్చయించినాడు. విద్యాధరికి మూఢగొల్లవానిని మహా పండితుడని మైజేసి అంటగట్టినాడు. తెలిసినదీ కుతంత్రము విద్యాధరికి - కన్నీరు మున్నీరుగా ఏడ్చింది - కరుణామయి కాళి ప్రత్యక్షమైంది - వెఱ్ఱి గొల్లవానిని మహాకవి గావించింది - కాని కాళిదాసు తన భార్యను, గురుభావంతో నమస్కరించాడు - ఆమె ఇది సహించునా? —

చూడండి మా కాళిదాసులో

-: తారాగణము :-

కన్నాంబ, అద్దంకి, కృష్ణవేణి, కొత్తూరి, రాఘవన్, నాగరాజారావు పాల్గొన్నారు.

డైరెక్టర్:— హెచ్. వి. బాబు.

1-4-40 విడుదల కేంద్రము

పూర్ణాథియేటర్ - విశాఖపట్నం

4-4-40

శ్రీ మారుతీ సినీమా- బెజవాడ
జయా టాకీస్ - రాజమండ్రి
మెజిస్టిక్ సినీమా - కాకినాడ
భారత లక్ష్మీ టాకీస్ - విజయనగరం
శ్రీ కృష్ణటాకీస్ - గుంటూరు
సాగర్ టాకీస్ - బెంగుళూరు
రాజేశ్వరీటాకీస్ - సికింద్రాబాదు
జమ్రుత్‌మహల్ టాకీస్ - హైదరాబాదు
ఏలూరు
మీ మీ నగరములలో
విడుదల తేదికై నిరీక్షింపుడు

విడుదలకు
సిద్ధముగా నున్నది
మా సాంఘిక చిత్రము:
జీవనజ్యోతి
కృష్ణవేణి, కమల, నారాయణరావు,
కుంపట్ల నటించినది

For Booking apply to:—
JAYA FILMS LTD.,
Mylapore, Madras.

For Ceded Districts,
Nizams & Mysore State,

CONTINENTAL PICTURES
CORPORATION, Bangalore City.

ప్రత్యేకాంధ్రరాష్ట్రనిర్మాణము

న్యాయకార్య నిర్వాహకశాఖా విభజనము

తూర్పు, పశ్చిమగోదావరిమండల న్యాయవాది సభాతీర్మానములు

సర్ అల్లాడి కృష్ణస్వామి అయ్యగారి అధ్యక్షత

(స్వకీయవిలేఖరి)

కాకినాడ, మార్చి 24:—

సర్ అల్లాడి కృష్ణస్వామిగారి యధ్యక్షత క్రింద గోదావరిజిల్లా న్యాయవాదులసభ నిన్నటి రోజున కాకినాడలో పిఠాపురంమహారాజా గారి బంగాళాలో జరిగెను. సుమారు 100 మంది కిపైగా హాజరయిరి. పశ్చిమగోదావరిజిల్లా న్యాయవాదు లెవ్వరు దీనికిరాలేదు. న్యాయవాదులుమాత్రమే సభ కాహ్వానింపబడిరి. పత్రికా ప్రతినిధులలో హిందూ, మయిలు విలేఖరులు మాత్రమె యీ సభకు ఆహ్వానింపబడిరి.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ లక్కరాజు సుబ్బారావుగారు అధ్యక్షునికి, ప్రతినిధులకు స్వాగత మొసగిరి. ఇటీవల ప్రభుత్వపక్షీయులు వారి దివరలో న్యాయవాద వృత్తిలోని వారయిన ప్పటికి న్యాయవాద వృత్తిని తక్కువగా చూచుట న్యాయవాదులు గమనించియుండు రని సుబ్బారావుగారనిరి. న్యాయవాదులు దేశాభివృద్ధికి తోడ్పడుటయే గాక రాజకీయ ప్రబోధము వ్యాపింప జేయుటే గాక, ఎనిమిది రాష్ట్రములలో పరిపాలనచేసిన కాంగ్రెసుపార్టి విజయమునకు తోడ్పడిరను విషయము గర్వముతో చెప్పదగుననిరి. స్వాతంత్ర్యోద్యమమును న్యాయవాదులు బాసట సాగించిరి. అయినప్పటికి న్యాయవాదులు పరాయత్త స్వజీవులని విమర్శింప బడుచుండుటకు కారణములు గోచరింపకున్నవి.

మరియు ప్రభుత్వములో న్యాయశాఖను, కార్యనిర్వాహక శాఖను వేరు జేయవలసిన ఆవశ్యకతను సుబ్బారావుగారు నిరూపించిరి. పరిపాలనా సౌష్టవమున కిదెంతయు అవసరమని కాంగ్రెసు ప్రభుత్వముచే చేయబడిన ఋణ పరిష్కార చట్టము మున్నగునవి అనుకొనినంతమేలు ప్రజలకు చేకూర్చలేదనిరి. కాబట్టి న్యాయవాదసంఘములు సరియైన చట్టముల తయారుచేయుటకు పూనుకొనవలసిన విధి కలదనిరి.

న్యాయవాదవృత్తి నవలంబించినవారి సంఖ్య హెచ్చు పెరిగిపోవుచున్నదనియు కోర్టు వ్యాపారము మాత్రము చలనముజేసుండెననియు సుబ్బారావుగారు చెప్పిరి. ప్రాసెక్యూటింగు ఇన్స్పెక్టరులను అసిస్టెంటు ప్రాసెక్యూటింగు ఇన్స్పెక్టర్లను న్యాయవాదులలోనుంచే తీసికొనుట సరియైనమార్గమనిరి. మేజస్ట్రేటులను న్యాయవాదులనే నియమించినయెడల కొంత సదుపాయము జరిగినట్లగునని. పరిపాలనా శాఖలో పైతరగతులకు న్యాయవాదులనే నియమించవలెననొక్కవక్కాణించిరి.

అల్లాడి కృష్ణస్వామిగారి ఉపన్యాసము

అధ్యక్షులు సర్ అల్లాడి కృష్ణస్వామిగారు మాట్లాడుచు రాజధానిలోని అన్ని జిల్లాలలోని న్యాయవాదులతో టి క్కలసి మెలసియుండుట మొదటినుంచి తమకు అదృష్టముగా భావించుచుంటి మనిరి. న్యాయవాదులు సంఘమునకు నాయకులుగా పరిగణింపబడుటవారి ఉత్కృష్టతను వెల్లడి చేయుచున్నదనియు, అంతియేగాక వారిపైకల గొప్ప బాధ్యత సూచింపబడినదనియు అల్లాడి కృష్ణస్వామిగారనుడివిరి. ఇప్పటి న్యాయవాదవృత్తి ఆంగ్లో - ఇండియను స్వరూపములో నన్నదనియు, యిటీవల పరకోటి నలబట్టి న్యాయశాస్త్రము యొక్క ఆగగణ్యత ధర్మనిర్ణయము చేయుటయందు కాలము వినియోగించినవారి కొసంగబడు ప్రాధాన్యము తెలియుచున్నదనియు చెప్పిరి. వేదకాలములో ఋత (న్యాయశాస్త్రము) అనునది పారమార్థికముగా యెంచబడినది. పాశ్చాత్య భావమున న్యాయశాస్త్రము రాజుకంటె యక్కువదిగా చెప్పబడినది. తర్వాత ధర్మశాస్త్రముల నిరూపణ వచ్చినప్పుడు సూత్రకాలమున న్యాయశాస్త్రము యొక్క గంభీరత వివరముగ నిర్వచింపబడెను. నారద, కౌటిల్యులోను న్యాయపరిపాలనయొక్క యోర్పాటు సాక్షిభూతముగ కనబడుచున్నది. మృచ్ఛకటిక (సంస్కృతనాటకము) లో నియమబద్ధమైనవాదన గోచరించుచున్నది. చారిత్రికమైన విషయముల నుదాహరించి, పాశ్చాత్య నవీనపద్ధతులతో పరిపోల్చబడిన న్యాయవిధానము మన దేశమున అమలులోనుండెనని కృష్ణస్వామిగారు సిద్ధాంతీకరించి నిరూపించగలిగిరి. రాజుయొక్క అభిప్రాయములకు వ్యతిరేకమైనప్పటికి సంఘములోని పెద్దలు నిర్వచించిన ప్రకారము న్యాయు మెట్లు జరుగునుండెనో చెప్పిరి. న్యాయవాదులు పూర్వపద్ధతుల ననుసరించేవారే యెక్కువైనప్పటికి సంఘములో వీరు ముఖ్యులగుచున్నారు. క్రమముగ యీవృత్తిలోనివారు మార్పు జెందుచున్నారు. ప్రాక్ పశ్చిమ దేశములలో గలుగుచున్న భావపరిణామము గమనింపదగునని. సంఘసంస్కరణలకు అమెరికాలో ధనికులెట్లు ఆదుకొనులుచువచ్చిరో తెలియజేసిరి. కాని మనము ముందుసాగిపోవలెను. అభివృద్ధిగాంచవలెను. న్యాయవాది కొలాను పరణముగ సరిపుచ్చుకొనజాలకపోయినచో పనుకబడుట తటస్థించును. సంఘములో స్థానము తీసుండి పోవును. సంఘము యేవిధముగ స్థిరముగ మార్పుజెందకుండ నుండజాలదో, అట్లే న్యాయమునేదికూడ. న్యాయశాస్త్రము యెల్లప్పుడు విజ్ఞాంశీస్తూ మార్పుజెందే విధానము. దీనిని మనము నుత్తింపకపోయినచో నాశము జెందగలము. మన వృత్తిని, మనలను మనము పోషించుకొనుటయే గాక, ధర్మకార్య నిర్వహణములో సంఘము యాపత్తుకు కలుగు మేలు, అవసరములు మన దృక్పథము నుంచి తొలగ నివ్వకూడదు. అని కృష్ణస్వామిగారు హెచ్చరించిరి.

న్యాయ పరిపాలనయందు, ప్రజల హక్కుల కాపాడుటయందు, చట్ట నిర్మాణమునందు న్యాయవాదియొక్క స్థానము గమనింప దగినది. న్యాయశాఖ, పరిపాలనా (కార్య నిర్వాహక) శాఖ విడదీయవలెనను సిద్ధాంతము సరియైనదే. కాని అట్లు చేయుటవలన కలిగెడి కష్టములు గుర్తింపవలెను. ఏ విధమైన న్యాయశాఖ యేర్పడవలెను, దాని కర్తృతి లేమిటి, చిక్కు లేమి గలవు, అనే విషయములు పరిపాలనా సిద్ధాంతముల ననుసరించి యుండును. కొన్ని పరిస్థితుల నెదుర్కొనుటలో శాసన సభలు కార్యము సరిగ నిర్వహించ లేదనెడు విమర్శన తరుచు బయలుదేయుచుండును. కాని యిటివరలో పావకాశము గగందరగోళములేని పరిస్థితులలో చేయబడినచట్టములకు, యిప్పటి క్లిష్టసమయములో అతి తొందరగ ప్రజల ఆర్థిక దుస్థితిని తొలగించుటకు ప్రవేశపెట్టే శాసనములకుగల భేదమును గుర్తింపవలసి యున్నదని కృష్ణస్వామిగారు న్యాయవాదులకు హితవొసంగిరి. రాష్ట్రీయ స్వతంత్రపరిపాలనలో ప్రజాభీష్టము ననుసరించి మంత్రులు సంఘోద్ధరణకుగాను ప్రజల దురవస్థ తొలగించుటకుగాను కొన్ని పనులు హడావడిగ చేయవలసివచ్చెను. శాసనముల గురించి తర్కించునప్పుడు కాలపరిమితిని మనము మరువరాదు. అలవాటుచొప్పున, శిక్షణచొప్పున న్యాయవాదులు చక్కటి విమర్శకులు; కాని చట్టముల తయారుచేయు సమర్థత నిర్మాణకార్యక్రమములోనిదని తెలుసుకొనవలెననిరి. కాబట్టి న్యాయవాదులు ప్రస్తుత ప్రజాజీవితమును గమనించి నడువవలెననిరి. హిందూదేశములోని లా రిపోర్టులేగాక, వివిధ దేశములలోని రాజ్యాంగ పరిపాలన తెలియజేయు పుస్తకముల తమ లైబ్రరీలలో నుంచుకొనదగునని చెప్పిరి. పాశ్చాత్యసంఘములో కలుసుముఖ్యమైన మార్పులన్నియు యెప్పటికప్పుడు తెలియజేయు పుస్తకముల ననుసరించిన, న్యాయశాస్త్రము ప్రజాజీవితములో కలుగజేసే వికాసము తెలుసుకొనగలుగుదుమనిరి.

న్యాయవాదివృత్తి అనేకరకముల విమర్శింపబడవచ్చును. అయినప్పటికి న్యాయవాదులు ప్రజాబాహుళ్యముయొక్క ఔన్నత్యమే దృష్టిలోనుంచుకొని పనిజేసినయెడల వారి నాయకత్వము సాగుచు నేయుండునని కృష్ణస్వామిగారు స్పష్టీకరించిరి.

తీర్మానములు

ఆంధ్రరాష్ట్ర నిర్మాణము తొందరగా చేయవలసినదనియు; న్యాయశాఖ, పరిపాలనాశాఖ నేరుగా చేయవలసినదనియు, కోర్టుఫీజు తగ్గించుటకు చట్టముగావింపవలెననియు, కో ఆపరేటివ్ రిజిస్ట్రార్ నిర్ణయములపై అప్పీళ్లు విచారించుటకు సివిలు కోర్టుల కధికార మొసంగబడవలెననియు, న్యాయవాది వృత్తిలోని వారినే సబుమేజస్ట్రేటులుగను, ప్రాసెక్యూటింగు ఇన్స్పెక్టర్లుగను, పబ్లిక్ ప్రాసిక్యూటర్లుగను, ఇన్కమ్‌టాక్సు ఆఫీసర్లుగను, పంచాయత్ ఆఫీసర్లుగను, కో ఆపరేటివ్ సొసయిటీలకు డిప్యూటీ, అసిస్టెంటు రిజిస్ట్రార్లుగను, న్యాయశాఖలో పెద్ద ఉద్యోగులుగను, నియమించవలెననియు, ప్రభుత్వమువారిని కోరుచు తీర్మానములు గావించిరి. మరియు పరిస్థితుల గమనించి న్యాయవాదుల నుద్యోగ విషయమై గావించిన సూచన తిరస్కరింపవలసినదనియు హైకోర్టువారిని కోరుచు తీర్మానము గావించిరి. క్రిమినలు కోర్టులలో ప్రయివేటు ప్లీడర్లు హాజరగుట వీలులేకుండ చేయుటకు మేజస్ట్రేటుల కుత్తరువు లొసంగబడవలెనని తీర్మానించిరి. సివిలు కోర్టులకు ఆఫీషియలు లిసీవర్ల నేర్పాటుచేయవలెననియు, జిల్లా కోర్టులోను సబుకోర్టులలో న్యాయవాదవృత్తిచేసే వారందరికి హైకోర్టులోనివారితో సమానస్థానమిర్మవలెననియు, ఏజన్సీలో సివిలు పరిపాలన ప్రత్యేకింపబడవలెననియు, కమిషనర్లను, రిసీవర్లను స్థానిక న్యాయవాదులనుంచే తీసికొనవలెననియు ప్రభుత్వమువారికి సిఫార్సుచేసిరి. దేశములో కొనబడవలసినమార్పుల సూచించుటకుగాను న్యాయవాద సంఘములు తీర్మానములు పంపవలెననియు, ప్రభుత్వమువారు న్యాయశాస్త్ర సంస్కరణకు గాను ఒక స్థాయి సంఘము నేర్పరచవలసినదనియు కోరుచు తీర్మానించిరి.

సభకు జరుపుకొనుటకు గాను బంగాళా నిచ్చిన శ్రీ పిఠాపురము మహారాజాగారికి కృతజ్ఞతాదము లర్పించిరి.

శ్రీ యం. వి. వి. కె. రంగాచారిగారు అధ్యక్షులకు వందనములు తెలిపిరి.

రాజమండ్రి ప్లీడర్ల తరపున శ్రీ ఎ. రంగారావుగారు అధ్యక్షునికి, ఆహ్వానసంఘమువారికి వందనములు తెల్పిరి.

శ్రీ సి. యల్. నారాయణగారు వచ్చే సంవత్సర మీ సభ పెద్దాపురములో జరుపుట కాహ్వానించిరి. సభ వారంగీకరించిరి.

అంతటితో సభ ముగిసెను.

నెల్లూరు స్వదేశి వ్యవసాయక ప్రదర్శనము

రాజన్‌గారు తెరచుట

మార్చి 24:— ఉదయం శ్రీ రంగనాథస్వామివారి బ్రహ్మోత్సవములో నెల్లూరు వ్యవసాయక స్వదేశీ ప్రదర్శనమును మునుశిపాలటీవారు ఏర్పాటు చేసిరి. ఈ ప్రదర్శనమును పూర్వము మదరాసు మంత్రిగాయున్న శ్రీ పి. టి. రాజన్‌గారు ప్రారంభోత్సవ మొనర్చుచూ ప్రతివ్యక్తియు స్వదేశీ వస్తువులనే ఉపయోగింపవలెననియు స్త్రీలలో ఖద్దరునే ధరించి ప్రోత్సహింపవలెననియు నుడివిరి.

జిల్లాబోర్డు అధ్యక్షుని వందనసమర్పణతో సభ ముగిసినది. (స్వ. వి)

కీ॥ శే॥ సూరి వేంకట నరసింహం పంతులుగారు

—(*)—

రామమోహన గ్రంథాలయమున చిత్రపట ఆవిష్కరణము

బెజవాడ, మార్చి 25:—

రామమోహనధర్మపుస్తకభాండాగారమందు కీ॥ శే॥ సూరి వెంకటనరసింహం పంతులు బి. ఏ. బి. ఎల్. గారి ఛాయాపటమును రాయప్రోలు సుబ్బారావుగారు నిన్న బహిర్గత మొనర్చిరి. ఆసభకు సి. రాజగోపాలాచారిగారు అధ్యక్షత వహించుచూ సూరి నరసింహశాస్త్రిగారు గ్రంథాలయమున కొనర్చినసేవను ప్రశంసించిరి 1903 నుండి గ్రంథాలయోద్యమము నందు ప్రవేశించి వానిని ఎక్కువఅభివృద్ధిలోనికి తెచ్చిరి. ఈ రామమోహనగ్రంథాలయమునుకూడా ఈస్థితికి తెచ్చినవారేను. ఈగ్రంథాలయమునకు డబ్బుపెట్టుబడిపెట్టినవారిలో వారు ఒకరు. వారు చాల హెచ్చుమొత్తమును ఈగ్రంథాలయ నిమిత్తము వదలుకొని యితరుల బాకీలుకూడా రద్దుపరుచునట్లు చేసిరి.

తరువాత దంటు సుబ్బావధాని, అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగార్లు ఉపన్యసించుచూ సూరి నరసింహం పంతులుగారు ఆంధ్రోద్యమము గ్రంథాలయోద్యమములలో బాగా పనిచేసినారు. ఇచ్చటనుండియే గ్రంథాలయోద్యమము స్థాపించబడినది. దీనికి గొప్ప ఆదర్శములువున్నవి. రాయప్రోలు సుబ్బారావు పంతులుగారి కీర్తి కూడా యిక్కడనుండియే ప్రథమమున వెల్లడికాబడినది వీటికన్నిటికి సూరి నరసింహశాస్త్రిగారే ప్రథములు అనిరి.

తరువాత రాయప్రోలు సుబ్బారావుగారు కీ॥ శే॥ సూరి వేంకటనరసింహం పంతులుగారి ఛాయాపటమును బహిర్గతముచేయుచు నరసింహం పంతులుగారు పెద్దిభొట్ల వీరయ్యపంతులు, కాళేశ్వరరావు పంతులుగార్లు ముగ్గురు త్రిమూర్తులలాగా యిచ్చటవుండేవారు. నరసింహం పంతులుగారు నవ్యభారత దీపములు నాటిన మహావ్యక్తి. ఆటువంటివారి ఛాయాపటము నవ్యభారత మహాసభలు జరుగునప్పుడు బహిర్గతమొనర్చుట పంతసించవలసినది. అందుచేను వారి ఛాయాపట బహిర్గత మొనర్చు చున్నందులకు చాలా ఆనందించుచున్నానని చెప్పిరి. ఆఖరున తుర్లపాటి వేంకటేశ్వరరావుగారి అభివందనములతో సభముగింపబడెను. (స్వ. వి)

బందరు తాలూకా నూతనఆయకట్టుమహాసభ

ఆయకట్టు రుసుమును రద్దుచేయగోరుట

బెజవాడ, మార్చి 25:—

బందరు తాలూకా నూతన ఆయకట్టు రైతుమహాసభ 16 తేదీన పెడనలో శ్రీ పొన్నపల్లి వేంకటసుబ్బయ్యగారి అధ్యక్షతను జరిగెను. ఆ సభలో నీక్రింది తీర్మానము గావింపబడెను.

గత సంవత్సరమును యీ సంవత్సరమును కూడా తుపానులవల్ల అధికవర్షమువల్ల పరిపంట పూర్తిగా నష్టమై రైతులు పుదరపోషణార్థమే నానాఅవస్థలు పడుచున్నారు. పంటలుపోవుటచే గతసంవత్సరమును ఈ సంవత్సరమును పెక్కుభూములకు ప్రభుత్వము శిస్తు రిమిషన్ యిచ్చి యున్నది. కాని న్యాయముగా రెమిషన్ యివ్వవలసిన ఎన్నోభూములకు రెమిషన్ యివ్వకుండా అన్యాయము జరిగినది

ఇట్టి పరిస్థితిలో ఈ డెల్టాలో ఆయకట్టులో చేర్చబడిన భూములపై వెల్లింపవలసిన నజరానాలు మార్చి నెలాఖరులోగా చెల్లింపనిచో సదరు భూములను ఆయకట్టునుండి తొలగింపబడునని 18-8-39 తేదీగల శ్రీ కృష్ణాజిల్లా కలెక్టరుగారి ప్రకటన మిక్కిలి ఆందోళన కలిగించుచున్నది.

శిస్తు చెల్లించలేక దినదినత్యాలేకరుపై నానా అవస్థలుపడుచున్న రైతులు ఈ ఆయకట్టు రుసుమును చెల్లించుట దుర్భరమై యున్నది. ఈ తాలూకాలోని పెక్కుభూములు యీ ఆయకట్టు రుసుముకంటె ఎక్కువ కిమ్మతు కలిగియుండలేదు.

కాబట్టి ప్రభుత్వము ఈ తాలూకా రైతుల దుస్థితిని గమనించి ఈ ఆయకట్టు రుసుమును పూర్తిగా రద్దుపరచవలసినదిగా ప్రభుత్వమువారిని యీ సభవారు ప్రార్థించుచున్నారు. (జ. వి.)

కాకినాడ

మార్చి 25:—

కాకినాడలో నిన్నటి రోజున వర్షము పడినది. ఈ రోజున కూడ విడువకుండ వాన కురియుచున్నది.

జిల్లా మెడికలు అసోసియేషను

శనివారము సాయంకాలము టవున్ హాలులో జిల్లా మెడికలు ఆఫీసరు లెస్టిటెంటు కలెక్టరు యస్. సి. అలగప్పన్‌గారి యధ్యక్షత క్రింద తూర్పు గోదావరి జిల్లా మెడికలు అసోసియేషను సమావేశ మయ్యెను. "విటమిన్సు" గురించి అసిస్టెంటు జిల్లా మెడికలు ఆఫీసరు శ్రీ వి. సుందరేశ్‌గారు ఉపన్యసించిరి. శ్రీ బి. శంకరరావుగారు, యల్. యమ్. పి., "సూప్రప్యూబిక్ లిథోటమీ, గురించి, శ్రీ హెచ్. సుమిత్రరావు, యమ్. బి. బి. యస్. గారు "ఏంకిలోస్టామియాసిస్" గురించి మాట్లాడిరి. (స్వ. వి.)

కీ॥ శే॥ కోకా సుబ్బారావుగారు

నిన్న సాయంకాలము శ్రీ పెద్దాడ రామస్వామిగారి యధ్యక్షత క్రింద పి. ఆర్. కాలేజీలో జరిగిన సభలో శ్రీ కోకా సుబ్బారావు (పిఠాపురపు దివాను) గారి మరణమునకు చింతిల్లుచు, వారి కుటుంబమునకు సానుభూతి తెలుపుచు తీర్మానము గావించిరి. (స్వ. వి.)

న్యూజిలండు రేడియో చెడుట

లండను, మార్చి 25:—

గతవారాంతమున తుపానువలన ప్రపంచంలో చాల భాగములందు ఎలక్ట్రికు ఏర్పాటులు చెడిపోయినవి. ఇంగ్లాండునుండి వచ్చిన రేడియో వార్తలను న్యూజిలండు తిరిగి ప్రసారము చేయలేకపోయెను. ఇంగ్లాండులో గూడ టెలిగ్రాఫ్ ఏర్పాటులు చెడినవిగాని రేడియో చెడలేదు.

అత్యుత్తమమైన

వజ్రములకు,

నవనాగరీక ఆభరణములకు

నమ్మకమైన స్థలము.

"బాపలాల్"

"రామకోటి" బిల్డింగ్

రత్తన్ బజారు

పార్కు టౌన్, మదరాసు.

★

మా కంపెనీ 216, చైనాబజారునుండి పైన అడ్రెసునకు మార్చబడినది.

మా షాపు, ఆదివారములలోగూడ తెరచియుండును.

సారము తీయబడినది—

అందుచే మితవ్యయము చేకూర్చునది

శ్రేష్ఠమైన టూత్ పేస్టువాడుడు. డబ్బు మితముగా ఖర్చుపెట్టదలచిన పక్షమున మీరు కొలినాస్ Kolynos "డ్రయ్‌బ్రష్" పద్ధతిని ఆచరింపవచ్చును బ్రష్‌పై అరఅంగుళము కొలినాస్ Kolynos పేస్టును తీసుకొనుడు. రుచికి బాగుగా నుండి ఎంత త్వరగా నురుగు ఏర్పడి, వివిధ సందులలోనికి వ్యాపించి, పాచినంతను ఏరీతిగా తొలగించునో చూడుడు. దంతములపై నుండు మచ్చలు, రంగు వెంటనే తొలగిపోవును.

అద్భుత గుణమొసగు కొలినాస్ Kolynos "డ్రయ్‌బ్రష్" పద్ధతిని వెంటనే ప్రారంభింపుడు. ఎంత పరిశుభ్రముగాను, ఎంత ప్రకాశవంతముగా మీ దంతము లుండునో వాడుకలో కొలినాస్ Kolynos వలన ఖర్చు ఎటుల కలిసివచ్చునో చూడుడు.

పోడిమికి పెద్ద ట్యూబును కొనుడు కొలినాస్ Kolynos లో జంతువుల క్రొవ్వు లేదు. తయారుచేయునప్పుడు అది మానవ హస్తముతో స్పృశింపబడదు.

325

KOLYNOS

the economical

DENTAL CREAM

ఇతను కన్యాదాన మహోత్సవమును జరుపవలెనండి యుండును

శాంతినికేతనంలో ధనాభావం

మహాత్ముని సహాయం

విశ్వభారతి ప్రధాన కార్యదర్శి తెలిపిన సంగతులు

శాంతినికేతనము, మార్చి 25:—

"శాంతినికేతనంలో ధనాభావం చాలా గొప్పగా కలిగింది. అందువల్ల విశ్వభారతిలో కొన్ని శాఖలను నిలిపివేయవలసిన స్థితి కూడా కలిగింది. అయితే దీనికి ధనసహాయం చేస్తానని గాంధిమహాత్ముడు వాగ్దానం చెయ్యడంవల్ల యే శాఖను నిలిపివేయవలసిన అవసరం కలుగదు.

విశ్వభారతి యేర్పడి 89 యేళ్లు పూర్తి కావచ్చింది. దీనిని రిజిస్టరు చేయుంటాము. దీనికి ట్రస్టీలసంఘమున్నూ, కార్యనిర్వాహక సంఘమున్నవున్నాయి. వీరు రెండుసంఘాల సభ్యులను యెన్నుకోబడవలసినవారే. ఇది పూర్తిగా ప్రజలసహాయంమీద మాత్రమే ఆధారపడివుంది. కళాభవనానికిమాత్రం మూలధనమున్నది. ఇక్కడ పశుభవనం అనే పేరుగల పాఠశాలయున్ను శిక్షాభవనం అనే పేరుగల కళాశాలయున్నవున్నాయి. 1901లో యీ పాఠశాల యేర్పడింది. విశ్వభారతికి నేనూలాధారం. ఆరు బయటనే చదువుచెబుతారు. భాషలను ప్రత్యక్షపద్ధతినే (డైరెక్టు మెథడు) బోధిస్తారు. చేతిపనులు, లోపలిఆటలు నీటిద్వారా యింద్రియాలకు ట్రెయినింగు యిస్తారు. ఇక్కడ స్వపరిపాలన మే జరుగుతోంది గనక దీనిద్వారా విద్యార్థులను పౌరసత్వబాధ్యతలలోకూడా అనుభవం కలుగుతోంది. దీని ఆదర్శంగా పెట్టుకొని యితర దేశాలలోకూడా యీలాటి గురుకుల ఆశ్రమాలను యేర్పరుస్తున్నారు. ఇప్పుడు నాలుగు 15 వేలు నష్టం వస్తోంది అందువల్ల అభివృద్ధిని కలిగించడానికి వీల్లేకుండా వుంది.

శిక్షాభవనకళాశాలలో ఇండియాలోని అన్ని రాష్ట్రాల యువజనులున్ను చదువుకుంటున్నారు. ధనాభావంవల్ల పయింటిఫికేట్లను యేర్పరచడానికి వీలుకాలేదు. ఇది ముఖ్యంగా వుండాలి.

దీనిలో సంగీతభవనం చాలా విఖ్యాతిని బడసింది. దీని సభివృద్ధికొందించడానికి ఆధ్రమహత్తం పక్క లక్ష రూపాయలైనా కావాలి.

హిందీభవనానికి కలకత్తా మార్వాడీలు ధనసహాయం చేశారు గాని తగిన పరికరాలు లేకపోవడం యిది కూడా పనిచెయ్యడంలేదు.

చీనాభవనానికి చీనాదేశీయుల ధనసహాయం చేశారు. దీనిలో పరిశోధనలు జరుగుతాయి. దీనికి మంచి భవనంవుంది. ఇక్కడి గ్రంథాలయంలో విలువగల గ్రంథాలు చాలావున్నాయి. కాని దానికి సరకైన ఆదాయం లేదు.

విద్యాభవనంలో ఉన్నతవిద్య నభ్యసిస్తారు. దీనికి కూడా ధనలోపం కలిగింది.

విశ్వభారతి గ్రంథాలయంలో అమూల్యములైన గ్రంథాలు చేలకొలదిగావున్నాయిగాని దీనికి విశాలమైన భవనం లేదు.

గ్రామ పునర్నిర్మాణశాఖవారు గత 17 యేళ్లలోను చుట్టుపట్ల గ్రామాలలో చాలా పని జేశారు. విదేశాలవారు ప్రతి సంవత్సరం యీ శాఖవారికి ధన సహాయం చేస్తున్నారు. అది చాలడం లేదు.

నా తండ్రిగారైన రవీంద్రనాథ టాగూరు గారు దీనిని ప్రాణప్రదంగా కాపాడుతున్నారు." అని విశ్వభారతి ప్రధాన కార్యదర్శియైన రతీంద్ర నాథ టాగోరుగారు నెప్పారు.

(అ. ప్రె)

భూమిలేని రైతులకు భూమి

బర్మా శాసనసభలో బిల్లు నెగ్గుట

రంగూను, మార్చి 25:—

భూమిలేని రైతులకు సులభమగు వడ్డీల మీద ఇచ్చివేయు నిమిత్తం వ్యవసాయభూమిని నిర్బంధముగా కొనివేయుటకు ప్రభుత్వమున కధికారమిచ్చు బిల్లు బర్మా శాసనసభలో (హౌస్ ఆఫ్ రిప్రెజెంటేటివులో) పదిహేనోట్ల అధిక సంఖ్యతో నెగ్గినది ఋణభారం మూలంగా భూమి సాంతిసేవ్యం చేసికొనువారి దగ్గరనుండి, సాంతిసేవ్యం చేసికొనని వారికి సంక్రమింపకుండ ప్రభుత్వంవారు దీనితో చేసి ఇంతవరకు చేసిన చట్టములు గూడ, ఈబిల్లు ప్రకారం భూమి పొందు రైతులు 35 ఏళ్లపాటు ప్రతిఏటా చాలా స్వల్ప మొత్తము ప్రభుత్వంవారికి చెల్లించవలసి యుండును. 35 ఏళ్లగు వరకి రైతు మరణించడా అని ఒక సభ్యుడు అడుగగా ఆర్థికమంత్రిగారు "మరణించినను భూస్వామిగా మరణించును" అని గంభీరముగా జవాబు చెప్పిరి. ఎక్కువ భూమితగాఖా బ్యాంకులకు పోయింపు సభ్యులను వెలిబుచ్చిరి. (అ. ప్రె.)

దేశవిభజనము పనికిరాదు

(*)

దిమ్మజాతి నాయకుని ప్రకటన

ఇందూరు, మార్చి 25:—

లాహోరు ముస్లిలీగు సమావేశమునకు వచ్చిన అ॥ భా॥ నిమ్నజాతిసమితి కార్యదర్శియగు పి. ఎన్. రాజభోజ్ గారు ఒక ప్రకటనము గావించుచు దేశమును హిందూ ఇండియా గాను, ముస్లిమ్ ఇండియాగాను విభజించుటకు అసమ్మతి తెలిపిరి. హిందూ సంఘములలో తమ హక్కులకై నిమ్నజాతులవారు పోరాడుచు, భారతదేశమును విభజించి, తద్వారా ఆంగ్లజాతీయ వ్యవహారములలో భారతదేశముయొక్క బలమును ప్రతిష్ఠనుభగ్నించు ప్రయత్నములన్నిటిని తీవ్రముగా ప్రతిఘటింతు రని ఆయన చెప్పెను. (అ. ప్రె.)

ఇందూరు రాజకీయసంస్కరణములు

(*)

శాసనసభ్యులసంఖ్య హెచ్చించుట

ప్రజాప్రతినిధి మంత్రిగా నియమించుట ఇష్టము కాదు

ఇందూరు, మార్చి 25:—

ఇందూరుసంస్థానమునకు కావలసిన రాజ్యాంగసంస్కరణములను ఒకకమిటీ తయారుచేసెను. ఆకమిటీ సిఫార్సులను చాలావరకు మహారాజుగారు అంగీకరించిరి.

శాసనసభలో సభ్యులసంఖ్య ఏబదికి హెచ్చింపబడును. వీరిలో 30 మంది ప్రజలచే ఎన్నుకొనబడుదురు. 16 మందిని నామినేటు చేసెదరు. ఎన్నుకొనబడు స్థానములలో 17 గ్రామ నియోజకవర్గములకు సంబంధించినవి పోటీకి పరీక్షపు ఎన్నికలు జరుగును. అనగా గ్రామ పంచాయతీల సభ్యుల నెన్నుకొనును. ముస్లిములకు సాంఘిక నియోజకవర్గము లేర్పాటు చేయబడును. శాసనసభాధ్యక్షుని మహారాజుగారు నియమించును.

సంస్థానాధిపతినిగురించి, వారి కుటుంబమును గురించి, ఉద్యోగుల జీతములనుగురించి, బ్రిటిషు ప్రభుత్వంతో చేసికొనిన ఒడంబడికలను గురించి, మహారాజుగారు సొంత అధికారముతో చేయుపనులను గురించి చర్చించుటకు వీలుండదు. శాసనసభలో నెగ్గిన బిల్లు మహారాజుగారి అనుమతిపొందనిది చట్టముగా కావు.

ఈ క్రొత్త రాజ్యాంగ విధానము సరిగా పనిచేసేటట్లు శాసనసభలోని ప్రజాప్రతినిధులలో నొకరిని మంత్రిగా అవ్వమని నియమింతురు.

ఆరేళ్లవరకు క్రొత్త రాజ్యాంగ విధాన మమలులో నుండును. (ప్రె. (అ.)

అహమదీయ సంఘ భవిష్యత్తు

లీగులో చేరవలెనా, కాంగ్రెసులో చేరవలెనా?

లాహోరు, మార్చి 25:—

అహ్మదీయ సంఘము కాంగ్రెసులో చేరవలెనా, లీగులో చేరవలెనా యను విషయమును నిర్ణయించుటకు సర్ మహ్మదు జఫరుల్లాఖాను గారి అధ్యక్షతను ఒక ఉపసంఘ మేర్పరుపబడియుండెను కాని రాబోవు అహమదీయ సభవరకు నిర్ణయమును ఆపియుంచుటకు ఉపసంఘము వారు నిర్ణయము గావించిరి. మతబోధ చేయుటకు మాత్రమే గాక యితరులను తమ మతములో చేర్చుకొనుటకు గూడ ప్రతివారికి హక్కుండవలెనని కాంగ్రెసువారు ప్రాథమిక హక్కులలో తెలుపవలెనని సంఘమువారు కోరియుండిరి. ఈ మతము అంగీకరించుచూ తాము కాంగ్రెసులో చేరుదుమని వారు చెప్పిరి. కాని కాంగ్రెసు వారందుల కంగీకరింపలేదు. తాముమహ్మదీయులని తెలుపుచా రందరు మహమ్మదీయ సంఘమునకు సంబంధించిన రాజకీయ హక్కులకు సంబంధించినంతవరకు మహమ్మదీయులుగా పరిగణింపబడవలెనని అహమ్మదీయ సంఘమువారు చెప్పి, ఈ మతము లీగువా రంగీకరించుచో లీగులో చేరుదుమని చెప్పిరి. రాజకీయమత్యమునకు యిది మంచి ప్రాతిపదిక యని వారనిరి. కాని యిందువిషయమై లీగువారు నిర్ణయ మేమియు గావించి యుండలేదు. కనుక రాబోవు సంవత్సరము వరకు ఉపసంఘమువారు నిర్ణయమును ఆపియుంచిరి. (అ. ప్రె.)

బుందేఆలీమంత్రివర్గం

కాంగ్రెసుపార్టీ సందిగ్ధవైఖరి

కరాచి, మార్చి 25:—

రాంఘరునుండి అల్లాబక్షుగారును సింధు కాంగ్రెసుపార్టీ సభ్యులను, లాహోరునుండి ముస్లిలీగుపార్టి సభ్యులను కరాచికి తిరిగి వచ్చిన తర్వాత విరిపార్టీలు క్రొత్తమంత్రివర్గమునేర్పరుచుట మూలముగా కలిగిన పరిస్థితులను చర్చించుటకు మొదలుపెట్టిరి. బుందే ఆలీగారి క్రొత్తమంత్రివర్గముయొక్క జయాపజయములు కాంగ్రెసుపార్టీ వైఖరిమీద ఆధారపడియున్నది. క్రొత్తమంత్రివర్గం ఏర్పడినచో దానిని వెంటనే పడద్రోయు రుండుటకు సింధు కాంగ్రెసుపార్టీ నిశ్చయించెను. క్రొత్తమంత్రివర్గమునకు సహాయము చేయుట దేశంలో కాంగ్రెసువాదులకు గిట్టకపోవచ్చును. కాబట్టి ఆ పార్టీ ఏమి చేయుటకు తోచనిస్థితిలో నున్నది.

బుందే ఆలీగారి మంత్రివర్గము జాతీయవిధానమును అనుసరింపదలచు చున్నదని ఋజువుపరచు నిమిత్తం, ఈసమావేశం ముగియులోగా సమష్టి నియోజకవర్గముల బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టవలెనని యు, మరి ల్లాతిగా దానిమీద యు నవనిమ్నవర్గ పాతినుకు సంస్థను ఏర్పాటు చేయవలెనని యు కాంగ్రెసు పార్టీ కోరవచ్చును.

ఈ క్రొత్త మంత్రివర్గం ఏర్పడ్డ తర్వాత, అసెంబ్లీ సమావేశములచున్నది కేవే.

సింధులో అల్పసంఖ్యాక సంఘములపట్ల తా మవలంబించు విధానమును బుందే ఆలీగారు వివరించుచు అసెంబ్లీలో రేపాక ప్రకటన చేసెదరని అనుకొనుచున్నారు. (అ. ప్రె.)

మహమ్మదీయ స్త్రీలకు జిన్నా ఉద్బోధము

కలముకంటె, కత్తికంటె శక్తికలవారు

లాహోరు, మార్చి 25:—

రామన్న పోరాటములో స్త్రీలు పురుషులతోబాటు నిలువవలెనని నవన్‌రోట మహమ్మదీయ బాలికా కళాశాల బాలిక లనుద్దేశించి ఆహ్వానపత్రమునకు ప్రత్యుత్తర మొసంగుచు లీగు అధ్యక్షుడు జిన్నాగారు చెప్పిరి. ఈ కళాశాల సేటినుండియు జిన్నా కళాశాల యని నామకరణము గావింపబడినది.

జిన్నాగారు స్త్రీలనుద్దేశించి:స్త్రీలనుతమతోపాటు అభివృద్ధి పరుపని జాతి జాతియని పిలువబడజాలదు. పురుషులతోబాటు స్త్రీలును పాల్గొనని పోరాటము జయప్రదము కాజాలదు. కలముకంటె కత్తికంటె యెక్కువ శక్తికలవారు స్త్రీలు. కష్టము లెరుగ్గని నప్పుడు కలమెప్పుడుపయోగింపవలెనో కత్తినెప్పుడుపయోగింపవలెనో తమ పురుషులకు చెప్పగల వారు స్త్రీలుమాత్రమే.

॥ శ్రీ॥ సర్ మహమ్మద్ ఇక్బాల్‌గారి సాంవత్సరికము నందు జిన్నాగా రధ్యక్షత వహించి, ఆ మహాకవి మహమ్మదీయులకు చేసిన సేవనుగ్గడించెను. సర్ అబ్దుల్ కాదర్ గారుగూడ మాట్లాడిరి (అ. ప్రె)

భారతముస్లిం రైల్వే ఉద్యోగులసభలో తీర్మానం

ఫజులులుహకుగారి అధ్యక్షత

ఉద్యోగాలెక్కువ కోరుట

లాహోరు, మార్చి 24:—

భారతముస్లిం రైల్వేవుద్యోగుల వార్షికసభ యీవారాల లాహోరులో బెంగాలు ప్రధానమంత్రి ఫజులులుహకుగారి అధ్యక్షతక్రింద జరిగింది.

తీర్మానాలు

"ఇండియాలో రైల్వే వుద్యోగులుగా వున్న ముస్లిముల కందరికీ యీ సంఘం ఒక్కటే ప్రతినిధిసంఘమని ఇండియా దొరతనంవారు గుర్తించవలెను. భారతరైల్వే వుద్యోగుల ఫెడరేషనుతో రైల్వేవుద్యోగులైన ముస్లిముల కేమీ సంబంధం లేదు." అనే తీర్మానమును భారతఅసెంబ్లీ సభ్యుడు పవుమనుగారు రూపపాదించారు.

"ఇండియాలో ముస్లిముల జనసంఖ్య 100 కి 30 వంతున హెచ్చింది గనుక ముస్లిములకు ప్రత్యేకించబడిన డైరెక్టు వుద్యోగాల సంఖ్యను 100-25 నుంచి 33 కు హెచ్చించవలెను."

ఇండియాలో అన్నిప్రభుత్వ శాఖలలోను రైల్వేలలోను ముస్లిములకు హరిజనసంఖ్యనుబట్టి లభించవలసిన ఉద్యోగములన్నీ అతిశీఘ్రంగానే వారికి లభించటానికి భారతముస్లిం లీగువారు గట్టికృషిని సలుపవలెను.

డిపోజా విచారణసంఘంలో సభ్యుల నియామకము సరిగాలేదు. వారు అన్నివిషయాలను గురించిన్నీ విచారణచెయ్యడానికి వారికవకాశ మియ్యబడలేదు. కాబట్టి ఒక హైకోర్టుజడ్జీ అధ్యక్షతక్రింద మరివక సంఘమును నియమించవలెను. దీనిలో ఇండియా సివిలుసర్వీసు ఉద్యోగులున్ను, ప్రముఖులైన ప్రజానాయకులున్ను సభ్యులుగా వుండవలెను. రైల్వేలలో ఉద్యోగులుగా వున్న ముస్లిముల యిబ్బందులను గురించి యీసంఘమువారు స్వతంత్రంగా విచారణచెయ్యవలెను.

అనే తీర్మానాలు సభలో ఆమోదించబడెను. (అ. ప్రె)

ఓం మండలి

కరాచీ మేజిస్ట్రేటు ఉత్తరువు

కరాచీ, మార్చి 26:—

ఓంమండలి వ్యవహారములు తిరిగి ప్రజలదృష్టి నాకర్షించుచున్నవి. ప్రభుత్వమువారు ఓంమండలిని నిషేధించినను దాదాలేఖరాజుగారు తన వ్యవహారమును పూర్వమువలె సాగించుచున్నారని సిటీ మేజిస్ట్రేటుకోర్టులో చాల దరఖాస్తులు పెట్టబడినవి. ఒక దరఖాస్తును సిటీ మేజిస్ట్రేటు పరిష్కరించెను. ఓంమండలిలో నివసించుచున్నట్లు చెప్పబడు ఒక బాలికను, ఆమె తల్లిదండ్రులకడకు పంపవలసినదని ఆయన ఉత్తరువు గావించెను (అ. ప్రె)

అఖిలభారత

రైలుయూనియను కాంగ్రెసు

బొంబాయి, మార్చి 23:—

మార్చి 31, ఏప్రిలు 1 వ తేదీలందు బొంబాయిలో జరుపబడునట్లు ప్రకటింపబడిన అఖిలభారత రైలుయూనియను కాంగ్రెసు 18 వ వార్షిక సమావేశము బొంబాయి నేతమిల్లుల కార్మికులసమ్మె నిమిత్తము బహుశా వాయిదా వేయబడునని ప్రకటింపబడుచున్నది.

పెద్దూరు గ్రామ

ద్వితీయ రాజకీయమహాసభ

పలమనేరు తాలూకా పెద్దూరుగ్రామ ద్వితీయ రాజకీయమహాసభ యీనెలకు 31 వ తేదీ సగము 1 గం॥ శ్రీ నాగేశ్వరమంటపమందు జరుగును. శ్రీ సి. రామప్రహ్మణ్యంగారు జాతీయపతాకోత్సవము జరిపెదరు. శ్రీ యల్. సుందరరాజఅయ్యంగారు సభాప్రారంభోత్సవము జరిపెదరు. శ్రీ సి. శ్రీనివాసఅయ్యంగారు అధ్యక్షత వహింతురు.

బర్మాసద్భావప్రతినిధిసంఘ సంచారం

సంఘంవారు అలహాబాదు వచ్చుట

అలహాబాదు, మార్చి 25:—

బర్మాసద్భావసంఘంవారు యీవారాల అలహాబాదులో స్వరాజ్యభవనంలో భారతకాంగ్రెసు కార్యాలయానికి వచ్చారు. ఆచార్య కృపాలనీగారితో మాట్లాడారు. డా॥ పట్టాభిసీతారామయ్యగారు వ్రాసిన కాంగ్రెసుచరిత్ర ఒకప్రతిని భారతకాంగ్రెసు కార్యాలయంవారు ప్రకటించిన యితర గ్రంథాలను కృపాలనీగారు వీరికిచ్చారు.

వీరిలో ముగ్గురు డోబామాపార్టికి చేరినవారు. వీరు రేపు అలహాబాదునుంచి కాన్పూరు వెళ్లి అక్కడి కార్మికుల స్థితిగతులను తెలుసుకుంటారు. అక్కడినుంచి వారు ఢిల్లీ, లాహోరు, పెషావరు, ఆగ్రా, అహమ్మదాబాదు, బొంబాయి మొదలైన నగరాలకు వెళతారు. బొంబాయినుంచి కలకత్తా వెళతారు. కలకత్తానుంచి స్టీమరులో రంగూను వెళతారు.

వీరు అలహాబాదులో వాళ్ళావిద్యానిధానం ట్రెయినింగు కాలేజీని విశ్వవిద్యాలయమును చూస్తారు.

"బర్మా యిండియా దేశాలకు సాంఘిక ఆర్థిక రాజకీయాది అనేక సమస్యలు సమానంగానే వున్నాయి. కాబట్టి యీ రెండు దేశాలవారు కలసి పనిచేయాలి. మీదేశంలోని సమస్యలను తెలుసుకోవడానికిన్నీ, మా దేశంలోని సమస్యలను మీకు తెలుపడానికిన్నీ మేమిప్పుడిక్కడికివచ్చాం. డోబామా పార్టీవారు॥ కమ్యూనిస్టులు కారు. నిరుడు బర్మాలో భారతీయులకు బర్మావారికి కొట్లాటలు జరిగినందుకు మేమెంతమాత్రం బాధ్యులము కాము. బర్మాలో మాత్రమే కాకుండా ప్రపంచంలో అన్ని దేశాలలోను కూడా సామాన్యప్రజలకు మంచిస్థితి కలగవలెనే మేము ముఖ్యంగా కోరుకున్నాము. బర్మాలోకూడా పూర్ణస్వరాజ్యం యేర్పడాలి. బర్మాకు తగిన రాజ్యాంగవిధానమును బర్మాప్రజాప్రతినిధి సంఘంవారే స్థిరపరచవలెను. మేము బర్మాలోకూడా వక శేమనలు ప్లానింగుకమిటీని యేర్పరుస్తాము" అని ప్రతినిధులలో వకరు చెప్పారు. (అ. ప్రె.)

కాంగ్రెసుకర్తవ్యము

శ్రీ శంకరరావుదేవు ఉపన్యాసం

బొంబాయి, మార్చి 25:—

కాంగ్రెసువారి దృక్పథం పూర్తిగామారాలి. గాంధిమహాత్ముడొక్కడే నాయకుడుగా వుండాలి. మహాత్ముడు నిర్ణయించిన కార్యక్రమం వక్కటే వుండాలి. కాంగ్రెసువారు యేకాగ్రతతో పనిచెయ్యాలి. సత్యాగ్రహం జరిగితీరాలని మహాత్ముడే చెప్పాడు కాని తన మరణమును కాంగ్రెసు వారందరూ సెరవేరిస్తేగాని మహాత్ముడు సత్యాగ్రహమును ప్రారంభించడు. ఈపారి సత్యాగ్రహమును ప్రారంభిస్తే స్వరాజ్యం వచ్చేవరకూ దానిని విరమించడానికి వీల్లేదు. ఖద్దరు అస్పృశ్యతా నిర్మూలనం, సాంఘిక సామరస్యం మొదలైన నిర్మాణ కార్యాలను కాంగ్రెసు వర్కరు లందరూ శ్రద్ధగా నెరవేర్చవలెను" అని యీవారాల బొంబాయిలో కాంగ్రెసు వర్కరులసభలో భారత కాంగ్రెసు కార్యవర్గ సభ్యులలో వకరైన శంకరరావు దేవుగారు చెప్పారు. ఈ సభకు బొంబాయి ప్రెసిడెన్సీలో అన్ని ప్రాంతాలనుంచిన్నీ కాంగ్రెసు వర్కరులు వచ్చారు. (అ. ప్రె.)

శ్రీ సి. ఎఫ్. ఆండ్రూసుగారికి మళ్ళీ శస్త్రచికిత్స

కలకత్తా, మార్చి 26:—

ఇక్కడ జనరలు హాస్పిటలులో చికిత్సను పొందుతూవున్న సి. ఎఫ్. ఆండ్రూసు గారికి నిన్న మళ్లీ శస్త్రచికిత్స రెండవసారి జరిగింది. ఆరోగ్యాభివృద్ధి సంతృప్తికరంగానే వుంది అని ఆసుపత్రి అధికారులు చెప్పారు. (యు. ప్రె.)

53 వ కాంగ్రెసు

వైస్రాయికంపెనీవారి యేర్పాట్లు

రాంఘర్, మార్చి 25:—

రాంఘరులో జరిగిన 53 వ కాంగ్రెసుమహాసభ మొదలయిన సభలనిమిత్తం 28 స్పెషలు ట్రెయినులలో 55 మామూలు ట్రెయినులలోను 25000 మంది రాంచిరోడ్డు రైలుస్టేషనుకు వచ్చారు. రాంఘరులో వర్షాలవుపద్రవం లేకుండావుంటే వీరినందరిని నాలుగురోజులలో తీసుకొనివెళ్లడానికి రైల్వేకంపెనీవారు నిశ్చయించారు. కాని అమాంతంగా వానల వుపద్రవం వచ్చినందువల్ల 24 వేల మందిని వకరోజునసే తీసుకొనిపోవలసి వచ్చినది. అందువలన రోజుకు 24 ట్రెయినులవంతున రాంచిరోడు రాంఘర్ రైలుస్టేషనులనుంచి బయలుదేరి వెళ్లాయి. ప్రజలందరూ బయలుదేరి వెళ్లడానికి 50 గంటలు. గంటకో ట్రెయిను చొప్పున 50 ట్రెయినులు బయలుదేరాయి. రైలుస్టేషనులవద్ద ప్రయాణికుల సౌకర్యాల నిమిత్తం రయిల్వే కంపెనీవారు 50 వేల రూపాయలను ఖర్చుపెట్టారు. ఒక ప్లాటుఫారమును ఒకవోవరు బ్రిడ్జిని మిక్కిలివిశాలంగా వున్న రేసల షెడ్లను కట్టించారు. చాలా స్టేషనులలో ప్రత్యేకంగా పారిశుద్ధ్యపు యేర్పాట్లనూ కూడా చేశారు. (అ. ప్రె.)

ఢిల్లీ రాష్ట్రీయ ఫార్వర్డ్డు బ్లాకును రద్దుచేయుట

ఢిల్లీ, మార్చి 25:—

ఢిల్లీ రాష్ట్రీయ ఫార్వర్డ్డు బ్లాకును రద్దుచేసి వక కార్యసంఘమును యేర్పరచవలెనని భారత ఫార్వర్డ్డు బ్లాకు అధ్యక్షుడు రాష్ట్రీయ ఫార్వర్డ్డు బ్లాకు కార్యదర్శికి వ్రాశాడు. ఈ నెల 29 తేది రాష్ట్రీయ ఫార్వర్డ్డు బ్లాకు కార్యసంఘ సభ జరుగనుంది. (యు. ప్రె.)

ఆర్యవైశ్య యువజన మహాసభ

కొల్లా కాశీ విశ్వనాథంగా రధ్యక్షులవహించెదరు

(స్వకీయవిలేఖరి)

తెనాలి, మార్చి 24:—

ఆర్యవైశ్య యువజన సంఘ కార్యవర్గ సమావేశము తెనాలిలో శ్రీ కొల్లా కాశీవిశ్వనాథం శ్రేష్ఠిగారి భవనమున మొన్న శ్రీ ఉప్పలగారి శంకరసుప్రగారి అధ్యక్షతను జరిగినది. అధ్యక్షతను జరిగినది. ఏప్రియల్ నెల 12, 13 తేదీలలో మద్రాసులో జరుగనున్న ఆర్యవైశ్యదీయువజన మహాసభకు శ్రీ కొల్లా కాశీవిశ్వనాథం శ్రేష్ఠిగారిని అధ్యక్షులుగాను శ్రీ తటవర్తి నాగభోతేశ్వరుసుప్రగారిని మహాజనసభ ప్రారంభకులుగాను ఎన్నుకొనుచు తీర్మానించిరి. సాయంకాలం కన్యకాపరమేశ్వరిసత్రంలో శ్రీ మానేపల్లి సత్యనారాయణసుప్రగారి అధ్యక్షతను బహిరంగ సభజరిగినది. సంఘాభివృద్ధిని గురించి శ్రీ బోలిశెట్టి సీతారామయ్యగుప్త కొల్లా సుబ్బారావుగుప్త అన్నవరపు సుబ్బారావుగుప్త మొదలగువారు మాట్లాడిరి.

ప్రతాప కస్తూరిమాత్రలు

మిక్కిలి ఘాటు, సువాసన గలవి. 1-2 మాత్రలను పుచ్చుకొనిన అజీర్ణము, వాయువు, జలుబు, జ్వరము, దగ్గు, ఉబ్బసము, కలరా, మొదలగు వానిని అద్భుతముగా ఖండించును.

300 మాత్రల సీసా రు 0-4-0
డజన్ సీసాలు రు 2-8-0
పోస్టేజి ప్రత్యేకము.

(2) పి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం – పెరిదేపి – నెల్లూరుజిల్లా.

అమూల్యమగు ఆప్రాణమును కాపాడుకొనుము

అమూల్యమగు ప్రాణములు-తల్లి, బిడ్డ-వారిని సంరక్షించుకొనుటకు అన్నివిధములజాగ్రత్త తీసికొనవలెను. అన్నిటికంటె ముఖ్యము విషనివారకమైన పదార్థము దేనిని మీరు వాడుచున్నారో జాగ్రత్త. ప్రసవకాలమందువిషనివారకమగు "డెట్టాల్" పూర్తియగు రక్షణనొసగును. అనేక ప్రసవ ఆస్పత్రులలో దానిని వాడుచున్నారు.

'DETTOL'
THE MODERN ANTISEPTIC

అట్లాంటిస్ (ఈస్టు)లిమిటెడ్., 20-1 చెట్లారోడ్, కలకత్తా.
ఇంగ్లండులో చేయబడినది 36

రాత్రులు, పసిపిల్లలు యెందు చేత యెక్కువగా దగ్గుచే బాధ పడెదరు?

యీ రాత్రికే, దగ్గు ప్రారంభించుటతోనే ఛేంబర్లేన్సు దగ్గు నివారిణిని వాడుము. అది వాడినంతనే శ్వాసకోశములు శుభ్రపడి, కఫము తెగి, పూటకి ధారాళముగా పీల్చుటకు వీలుకలుగును.

ఆ దగ్గు యీ రాత్రికే ఆపుము. ఛేంబర్లేన్సు దగ్గు నివారిణిని వాడిన త్వరలో గుణము కనుపించును.

మామూలు ధరలకే దొరకును.

240

ఛేంబర్లేన్సు దగ్గు నివారిణి



ఇంగ్లాండులో తయారైనవి

7 ఓ'' క్లాక్ బ్లేడులకు ఇదివరలో మూడు రంధ్రము లుండెడివి. ప్రస్తుతము వీటికి నిడుపాటి కోతలున్నవి. ఇది అభివృద్ధిని సూచించుచున్నది. ఖరీదు చాల తక్కువ. పదునైన ఈ బ్లేడులు చాలసార్లు క్షౌరకర్మచేసుకొనుటకు వినియోగపడును. చర్మము చాల మృదువుగాను, నున్నగా నుండును.

7 ఓ'' క్లాక్ బ్లేడులు ప్రాత క్రొత్తరకము రేజరులకు అనుకూలించును.

భారత శాసనసభ:

ఆర్థికబిల్లు చర్చ

బడ్జెటు సంఖ్యలబద్ధములు

సభ్యుల విమర్శలు

క్రొత్తఢిల్లీ, మార్చి 26:—

భారతశాసనసభలో ఆర్థికబిల్లుమీద చర్చ కొనసాగింపబడెను.

సప్లయిశాఖకు వర్తకులకు మధ్య సంబంధము కలిగించు ఉద్యోగులుగ ఒక్కరినితప్ప మిగతవారి నందరిని ఆంగ్లేయులనే నియమించినందుకును, వారైనను, ఏ వర్తకముమీద అదుపు ఆజ్ఞ కలిగి యుండవలెనో ఆ వర్తకముచేయుచున్నవారే యనుటకును ఘజ్నవీగారు తీవ్రమగు ఆక్షేపము తెలిపిరి. వర్తకముచేయుచున్నవారు ఆ వర్తకము మీద తనరీతిగా అధికారము చెలాయించరనియు తమకు నష్టముకలుగకుండనూచనొసంటే ప్రధానముగా భావింతురనియు సూచించిరి. "త్రోళ్ల పరిశ్రమకు సప్లయిశాఖకు మధ్య సంబంధము కలిగించు ఉద్యోగి ఆంగ్లేయుడగుటవలన భారతీయ త్రోళ్లవర్తకుల వర్తకమర్మము లన్నియు కనుగొనెను. కాంట్రాక్టు డైరెక్టరేటు, స్టోర్సుశాఖ వర్తకులతోను పారిశ్రామికులతోను వ్యవహరించుచుండెను. గనుక ఈ సప్లయిశాఖ చేయుచున్నపనిని అవి నిర్వహింపకలిగియుండెడివి. ఈ సప్లయిశాఖ కేవలము అనవసరము" అని వీరివాదం.

కలకత్తానుంచి హజీప్రయాణమున కవకాశము లేకుండచేయుట వీరికిగిట్టలేదు.

భారతీయ ఓడకంపెనీలు అడుగంటి ఇండియా సముద్రములందు నడుచుచున్న బ్రిటిషు కంపెనీలఓడలు పైకిరావలెనని ప్రభుత్వంవారి భావము.

ఇంగ్లండులోకన్న ఆస్ట్రేలియాలో ఓడల తయారుచేయుటకు రెండింతల ఖర్చుపట్టుచున్నను ఆస్ట్రేలియాలో ఓడలు తయారగుటకు అచ్చటి ప్రభుత్వము బోలెడంతడబ్బు ఖర్చుపెట్టుచున్నది.

ఏదేశమునకు కావలసినఓడలు ఆదేశములోనే తయారగుచున్నవి. ఇండియాలో కూడ అట్లు జరుగవలెను. గత యుద్ధసమయమున వశము చేసికొన్న జర్మను ఓడలమూలంగా 8లక్షల పౌనులు ఇండియా కార్యాలయం సంపాదించగలిగెను. ఆడబ్బు ఇండియాలో ఓడల నిర్మాణపరిశ్రమను ప్రోత్సహించుటకు వినియోగించవలెను. అని చెప్పిరి.

ప్రభుత్వ కార్యదర్శి బాజ్‌పాయిగారు సభ్యుల విమర్శల కిట్లు సమాధాన మొసగిరి:—

"టాజ్‌మహాలుకు ప్రస్తుతం భయమేమియు లేదు. అని నిపుణులు చెప్పిరి. టాజ్‌మహాలు గోపురమును పరిశీలించుటకుగాను పరవంజా కట్టుట త్వరలో ప్రారంభమగును.

ఇప్పటి యుద్ధపరిస్థితులలో ఓడలు ఎక్కువగా యుద్ధమున కవసరమగుచున్నప్పుడైనను హజీప్రయాణీకులకు ఓడలలో చోటు దొరకని పరిస్థితి ఏర్పడలేదు. ఇనికవరకుమారుహజీకి బయలుదేరిన ఐదుఓడలలో తగినంతమంది జనము లేకుండిరి. ఆరవ ఓడలో మాత్రం కొంత మందిని ఎక్కువగా ఎక్కించుకొనవలసివచ్చెను ప్రయాణపుఖర్చు భరించగల ఎవ్వడును ఓడలో చోటు లేకపోయిన కారణమున ప్రయాణము మానుకొనవలసి రాలేదు.

కలకత్తానుంచి హజీకి ఓడలుబయలుదేరకుండ చేసినది తాత్కాలికముగా యుద్ధావసరముల కొరకు.

కలకత్తానుండి బొంబాయికివచ్చి బొంబాయి నుండి హజీకి పోవుటకు కలకత్తానుండి సరాసరి హజీకి పోవుటకన్న చార్జి రెండు రూపాయలు తక్కువ.

హజీప్రయాణీకులలో భారతీయ ఓడకంపెనీ ఎక్కించుకొనిపోతగ్గ వారి సంఖ్య చాలాతక్కువ కంటుగా నిర్ణయింపబడెనని కొందరు సభ్యులు తెలిపిరి. భారతీయ ఓడ కంపెనీల ఓడలలో హజీ ప్రయాణీకులలో నూటికి 26వ వంతు మందికి మాత్రమే చోటున్నది. నూటికి 25వ వంతు మందిని ఎక్కించుకొని పోవుటకు ప్రభుత్వంవారు ఏర్పాటుచేసిరి. ఇది గొప్ప అన్యాయంకాదు. ఈ ఏర్పాటు తాత్కాలికమైనది మాత్రమే."

బూటకపు బడ్జెట్లు

ఎల్. కె. మైత్రాగారు ఇట్లు విమర్శించిరి:— "ఆదాయమును కావలెనని తక్కువగా అంచనా వేసి, అనుకున్నంతకన్న ఎక్కువ ఆదాయము వచ్చినట్లు చూపించుచున్నారు. తమ రాజ్యంలో ఇండియా చాలా అభివృద్ధి పొందుచున్నదనియు, ఆమధ్యనంత ఆదాయము వచ్చుచున్నదనియు ప్రమాణమునకు ప్రగల్భముగా చెప్పుకొనుటతప్ప ఇతరమగు ప్రయత్నమేదియు ఈ బడ్జెటులలో కనబడదు. దేశము బాగుపడుట ఏ కోశమునను కనుపించదు. దేశములో బాగుపడుచున్నది ఒక్క ప్రభుత్వోద్యోగులే. క్రమక్రమముగా వృద్ధియగుచున్నది వారిజీతము మాత్రమే. యుద్ధలాభములు బిల్లు మూలంగా పుటలు గర పడిపోవును. ప్రజల కొనుగోలు శక్తి తగ్గును. చక్కెర సుంకము హెచ్చింపు అసమర్థనీయము. సభలో కాంగ్రెసుపార్టీ లేకపోవుటవలన గత ఐదేళ్లనుండి వెగ్గని ఆర్థిక బిల్లు ఈ తేప వెగ్గగలదు."

యుద్ధ పరిస్థితులనుబట్టి నెమియారు నివేదిక సవరించుట అవసరమేనని యు, యుద్ధ పరిస్థితులలో సరియైన అంచనావేయుట సంభవముకాదు గనుక ఎస్టిమేట్లుకంటికి బదులు ఆర్థికస్థాయి సంఘమును నియమించుటే సమంజసమనియు తపాలాక్యాష్ సర్టిఫికేట్ల మూలంగా తపాలా శాఖవారికి వచ్చు లాభమును యుద్ధానంతరం ఏర్పడు ఆర్థిక దుస్థితి సమయమున వినియోగించుటకుగాను నిలువయించవలెనుగాని ఇప్పుడే వినియోగించగూడదనియు ప్రభుత్వ రైలేలు పెట్టుబడిలో 16వ వంతు విలువతరుగు నిధిలో వేయవలెనను నిబంధనను సవరించవలెననియు, పెట్టుబడి చాలా హెచ్చిన ఇప్పటి సందర్భములో ఆవంతును తగ్గించవలెననియు, యుద్ధసమయము గనుక ఇంకను ఎక్కువపన్నులు చెల్లించుటకు సిద్ధముగా నుండవలెననియు, ముస్లిం కార్మిక యూనియనులను గుర్తించవలెననియు, కేంద్ర విద్యా సలహా బోర్డుచేత సరిగా పని చేయించవలెననియు, జియాయుద్దీనుగారు చెప్పిరి. నీరి సలహా పట్టిక ఇంతటితో పూర్తికాలేదు. మరల ఆర్థిక బిల్లుపై సరుపవారం చర్చ జరుగును. రేపు అనధికార తీర్మానములు చర్చకు వచ్చును. (అ. ప్రె.)

జాతీయవారం

ఏప్రిలు 6-13

భారత కాంగ్రెసు కార్యదర్శి ప్రకటన

అలహాబాదు, మార్చి 26:—

"1940 ఏప్రిలు 6-వ తేది శనివారం మొదలు 13- తేది శనివారంవరకూ 8 రోజులూ భారత దేశమందంతటా మూయులు ప్రకారం జాతీయ వారమును జరుపవలెను. ఖద్దరు మొదలైన గృహపరిశ్రమలవల్ల తప్ప మరి దేనివల్లను భారత జనసామాన్యానికి స్వరాజ్యంరాదు. ఈ సంగతిని దేనిదివరకు ఆనేకసారులు చెప్పివున్నప్పటికీ యిప్పుడు మళ్లీ చెబుతున్నాను. అని గాంధి మహాత్ముడు వ్రాసిన వ్యాసం యీనెల 23వ తేదీని వెలువడిన హరిజనపత్రికలో ప్రకటింపబడింది. ప్రతిసంవత్సరమూ ఏప్రిలు 6 మొదలు 18 వరకూ దేశమందంతటా ప్రజలందరూ నిర్మాణకార్యక్రమమును జరుపుతూనే వున్నారు. ఈ వారంలో నిర్మాణకార్యక్రమమును అత్యధికంగా కొనసాగించడం వాడుకగా వుంది. ఈ సంవత్సరము మళ్లీ సత్యాగ్రహం ప్రారంభమయ్యే సందర్భాలు కనపడుతున్నాయి గనుక మహాత్ముని మరతులను నెరవేర్చేందుకు ప్రజలందరు నిర్మాణ కార్యక్రమమును అత్యధికమైన దీక్షతో కొనసాగించవలెను. లేకపోతే గాంధి మహాత్ముడు సత్యాగ్రహమును ప్రారంభించడు" అని భారత కాంగ్రెసు కార్యదర్శి ఆచార్యకృపాలనీగారు ప్రకటించారు. (అ. ప్రె.)

బర్మా ఎసెంబ్లీ

రహస్య సమావేశము

సభ్యుల లంచగొండితనము వైచర్చ

ఆయుధములకై పోలీసు సోదాలు

రంగూన్, మార్చి 26:—

నిన్న 'లాండ్ పర్చేజుబిల్లు'పై వోటింగు జరిగినప్పుడు సభ్యులు లంచములు పుచ్చుకొని వోటు చేసిరను ఆరోపణమును విచారించుటకై రహస్య సభ జరుపుటకు తీర్మానింపబడగా సభనుండి ప్రేక్షకులను, పత్రికలవారిని పంపివేసిరి. బిల్లు వోటింగు సమయమున గత రెండు మూడు రోజుల విషయముమాత్రమే గాక 2, 3 సంవత్సరములలో జరుగుచున్న పనులమగూడ విచారింపవలెనని చెప్పెను. 'లాండ్ పర్చేస్‌బిల్లు'పై చాలా కాలహరణము జరుగుటచే బిల్లు ఆగస్టు సమావేశములో తిరిగి చర్చింపబడునపుడు, ఈలోపుగా ప్రభుత్వమువారు బిల్లు క్రింద చేయబడవలసిన నిబంధనలను తయారుచేసి సభవారియెదుట నుంచెదరనియు రహస్యసమావేశాంతమునసభలో రెవెన్యూమంత్రి ప్రకటించెను. ప్రకటన చేయబడినప్పుడు పత్రికా ప్రతినిధులెవ్వరు లేకుండిరి.

సభ్యులను పోలీసులు వెదుకుట

ఆయుధములకై నేడు పోలీసులు సభ్యులను సోదాచేసిరి. సభ్యుడెవ్వడు సభలోనికి ఆయుధములతో రారాదను పార్లమెంటరీ నియమమును ఉల్లంఘింపకుండ చూచుటకు పోలీసులిట్లుచేసినరని తెలియుచున్నది. 1938 సం॥ము జూలైనుండి సెప్టెంబరువరకు జరిగిన కొట్లాటల సమయమున సభ్యులు ఆయుధములను కలిగియుండ వచ్చునని స్పీకరు ఉత్తరువు చేసెను. అప్పటి నుండి సభ్యులు లంచములు యథేచ్ఛగా పుచ్చుకొనిరని సోమర్సెటుబట్లరుగారు స్పీకరుకు తెలియజేసెను.

ఈ విషయమును విచారింపవలెనను సూచనను మాజీప్రధాని డా॥ బామాగారు సమర్థించుచు ఆయుధములతో సభకు వచ్చుచుండిరి. కాని వానిని కౌన్సిల్ ఆఫీసులో నుంచకపోయిరని స్పీకరుకు తెలియజేయబడగా సభ్యులను సోదాచేయుటకు ఆయన పోలీసులకు అనుజ్ఞ యిచ్చెను సభ్యులు అగ్రహించినిచర్యకు అసమ్మతితెలుపగా పోలీసులకు యిచ్చియుండిన అధికారమును ఆయన తొలగించెను. సభ రభసలేకుండ ప్రారంభమయ్యెను. కాని సభకు ఎక్కువమందిసభ్యులు రాలేదు. (అ. ప్రె.)

బిర్లాగారు మహాత్మునితో మాట్లాడుట

వార్ధా, మార్చి 26:—

ఘనశ్యామదాసు బిర్లాగారు నిన్నరాత్రి వార్ధావచ్చారు. ఈవాళ సేవాగ్రామంవెళ్లి మహాత్మునితో మాట్లాడారు. రెండురోజులిక్కడ వుండి మళ్లీ ఢిల్లీవెళతారు. (అ. ప్రె)

నూతన సింధు ప్రభుత్వ విధానం

ప్రధాని మీర్ బుందాలీగారి ప్రకటన

మంజిల్గా విచారణ-సంయుక్త నియోజకవర్గములు

కరాచీ, మార్చి 25:—

సింధు జాడిషల్ కమిషనరు, ఒక హిందూ ప్రముఖుడు, ఒక మహమ్మదీయ ప్రముఖుడు కల విచారణ సంఘము నేర్పరచి మంజిల్గా తగాదాను విచారణ చేతురని నేడు సింధు ఎసెంబ్లీలో ప్రకటన గావించుచు ప్రధాని మీర్ బుందాలీగారు చెప్పిరి. హిందువులకును, మహమ్మదీయులకును అనుకూలభావ మేర్పరచుటకు తన ప్రభుత్వమువారు గైకొనదలచిన చర్యలను బుందాలీగారు తన ప్రకటనలో వివరించిరి. హిందువులకును, మహమ్మదీయులకును సఖ్యభావ మేర్పరచుట ప్రస్తుతము చాల అవసరమని ఆయన చెప్పెను. మంజిల్గా తగాదా విషయమై జరిగిన అత్యాచారములకు దుఃఖించుచు, సింధులో వివిధ మతములవారి మధ్యనుండియున్న సహనభావమును బుందాలీగారు వివరించి, స్వల్పవిషయమై యిరు మతములవారును పోరాడుటవలన దుండగీండ్రు హాయమగుపనులు చేయుట తటస్థించెనని చెప్పెను. నేరస్థులను దండించి సహకారు కొట్లాటలలో నష్టపడినవారికి తగిన పరిహార మొసంగుటకు ప్రభుత్వమువారు సంకల్పించిరని ఆయన చెప్పెను.

'బరోలలోను, మునిసిపాలిటీలలోను సంయుక్త నియోజకవర్గము లేర్పరచుటకు అల్లాబక్షు ప్రభుత్వమువారు ప్రతిపాదింపదలచిన బిల్లు రెండు మతములవారికిని అనుకూలభావము పెంపుచేయుననియు, ఆగస్టు సభలోపల, స్థానిక బోర్డులలోను, మునిసిపాలిటీలలోను సార్వజనిక నియోజనాధికారమును, సంయుక్త నియోజకవర్గములను యేర్పరచుట కవసరమగు బిల్లును తాము ప్రతిపాదింపదలచిరనియు ఆయన చెప్పెను.

మద్యనిషేధము

ద్రవ్యముచూచుకొని క్రమేపి సింధులో మద్యపాననిషేధము నేర్పరచుటకు తాత్కాలిక కార్యక్రమము నేర్పరిచెదరనియు, నిర్బంధశాసనములను పునర్విచారించెదరనియు, గృహపరిశ్రమల నభివృద్ధిచేయుట కేమి చర్యలవసరము విచారింతురనియు, భూములను యెవ్వరికిత్వదనునో వారికిచ్చి వానిపై శ్యామ సఎస్సెస్సుమెంటు వేయుటకు గడంగెదరనియు ఆయన చెప్పెను. సింధులో సాగునకై పంజాబునందలి 5 నదులనుండి నీరు సరఫరా యగుచుండెననియు, ఆసరఫరాను చలికాలములో మాత్రమే గాక వరదలసమయములగూడ ఆపివేయుటపై పంజాబుప్రభుత్వమువారు సంకల్పించుచుండిరనియు, సింధురాష్ట్రముయొక్క వ్యవసాయము నీటిసరఫరాపై ఆధారపడియుండుటచేత పంజాబు ప్రభుత్వచర్య సింధుకు చాలనష్టము కలగజేయుననియు ఆయనచెప్పెను. ఇందువిషయమై అల్లాబక్షుప్రభుత్వమువారు పంజాబు ప్రభుత్వమువారికి విజ్ఞాపనలు గానించి తగినపరిష్కారము చేయ ప్రయత్నింతురని ఆయన చెప్పెను.

ఆనకట్ట ఋణములవిషయమున ఇండియా సింధు ప్రభుత్వముల మధ్యకల ధోరణులు సరసమగు విధమున మార్చబడవలెననియు, ఇట్లు జరుగనిది సింధు ఆదాయము అభివృద్ధికాదు, దేశాభివృద్ధికరమగు పనులు చేయుటకు వీలులేదు అని ఆయన చెప్పెను.

పత్రికలు దేశసేవ చేయవలెనని ఆయన కోరెను. కొన్ని పత్రికలవారిపై ప్రభుత్వమువారు విధించియుండిన నియమములు తొలగింపబడునని ఆయన ప్రకటించెను.

ప్రకటనపై చర్చ

గత సమావేశములో ప్రతిపాదింపబడని గ్రాంటులన్నిటిని నేడు ప్రధాని మీర్ బుందేలు ఖాన్ టాల్‌గారు ప్రతిపాదించి సభవారిచే నామోదింపజేసిరి. సభాకార్యక్రమము నేడత్యంత మనోహరముగా నుండునని దాదాపు అందరు సభ్యులును సభకు వచ్చిరి. ప్రేక్షక స్థానములు క్రిక్కిరిసియుండెను. సభ్యులలో ననుకూల భావముగూడ యెక్కువగా కనబడుచుండెను. రాజకీయ ప్రశ్నలను మరచి క్రొత్తమంత్రులు ప్రతిపక్షవర్గ సభ్యులతో కరస్పర్శనములు చేయుచుండిరి. గ్రాంటు ఆమోదము ఆరగంట కంటె యెక్కువకాలము పట్టలేదు. తరువాత ప్రభుత్వమువారి పాలసీ గూర్చి ప్రధాని ప్రకటన గావించెను. ప్రధాని మాట్లాడుచుండగా ప్రతిపక్షవర్గమువారు చాల సార్లు అడ్డుసవాళ్లు వేసిరి

ప్రకటన అసంతృప్తికరము, నిరుత్సాహకరము నని చెప్పుచు కాంగ్రెస్ నాయకుడగు ఆర్. కే. సిద్ధ్వాగారు ప్రకటనపై చర్చ జరుగవలెనని కోరుటచేత ప్రతిపక్షవర్గమువారి కట్టియ వకాశ మొసంగబడెను. పర్ సుఖామ్ హుస్సేన్‌గా రడ్డువచ్చి ప్రధాని ప్రకటనలో క్రొత్తయేమియు లేదనియు, బుందేలు గారు అల్లాబక్షుగారి ప్రాతఅంగరఖాను ధరించు నుండిరనియు చెప్పెను. ఐరోపీయ గ్రూపుగూడ ఆసంతృప్తి జెందినట్లే కనబడెను. బుందేలుగారు ప్రాతప్రభుత్వ పద్ధతులనే ప్రకటించెనుగాని క్రొత్తయేమియు ఆయన చెప్పినదానిలో లేదని ఒక ఐరోపీయ ప్రముఖుడు పత్రికల వారికి చెప్పెను. ఇతియిట్లు

సరిహద్దున దుండగములు

ప్రభుత్వ పద్ధతి మారవలెను

భంజురామ్ గాంధిగారి అభిప్రాయము

కలకత్తా, మార్చి 26:—

సరిహద్దునందు జరుగుచున్న దోపిడులు, హత్యలు, అపహరణముల విషయమై సరిహద్దు రాష్ట్ర మాజీ ఆర్థిక మంత్రి శ్రీ భంజురామ్ గాంధిగారు కలకత్తా పత్రికా ప్రతినిధులకు వివరములు తెలిపిరి. శరణాగతులకష్టస్థితిని ఆయన వర్ణించి, ఆ రాష్ట్రమున శాంతి యేర్పడవలసినచో ఇండియా ప్రభుత్వమువారు వలంబింపవలసిన చర్యలను తెలిపిరి.

సరిహద్దు రాష్ట్రములో దుర్మార్గములు యింకను జరుగుచున్నందుకు సంతాపము దెలుపుచు భారత పత్రికా రచయితల సంఘమువారు ఒక తీర్మానము గావించిరి. బ్రిటిషు పరిపాలిత దేశములో శాంతి నెలకొల్పు కేంద్రప్రభుత్వము రాష్ట్రీయ ప్రభుత్వము తగిన చర్యలు గైకొనవలెననియు, అవసరమైనచో యిందు విషయమై వారిదివరకవలంబించుచుండిన పద్ధతులను మార్చుకొనవలెననియు సభ్యవాదు కోరిరి. నష్టపడినవారికి కేంద్రప్రభుత్వమువారు తగిన పరిహార మొసంగవలెననియు, ఇంకను శత్రువుల చేతులలోనున్న 20 మందిని విడిపింపవలెననియు సంఘమువారు తీర్మానించిరి. (యు. ప్రె.)

బన్నూ గాంధిచౌకులో బాంబుప్రేలుడు

బన్నూ, మార్చి 26:—

ఆదివారము సాయంత్రము గాంధిచౌకులో ఒక బాంబుప్రేలుటచేత ముగ్గురు, అందులో నొకడుపోలీసు, గాయపడిరి. గాయపడినవారిలో నొకడు లాకేగేటు వెలుపలనేదో సుంద్రని బంతివలెనున్న వస్తువును చేతులలోనికి తీసుకొని అది యేమిటోయని పరీక్షించుటకు కాళీ అమ్మువాని పొయిలో వేసెను. అది ప్రేలెను. ముగ్గురికి గాయములు తగిలెను. (అ. ప్రె.)

సరిహద్దులో దుండగములు తగ్గుట

షేక్ హైదర్, షేక్ బడిన, బెహరామ్ ఖెలులలో సరిహద్దు దుండగీండ్రు బాసుగా దెబ్బలు తినియుండుటచే ఈ 15 దినములనుండియు డేరా జిల్లాలో అల్లరులు జరుగలేదు. పెరోరా పోలీసుస్టేషనుక్రిందనున్న రషీద్ గ్రామములో మాత్రము ఒక బందిపోటు జరిగెను. కొంతమంది గ్రామస్థులకు గాయములు తగిలెను. ఇది స్థానిక దుర్మార్గుల పనియని తెలియుచున్నది.

సరిహద్దు కావలినుండి వచ్చుదుండగీండ్రను హతమార్చ అధికారులు సర్వశక్తులను వినియోగించుచున్న సమయమున వీరు సందు చేసుకొని యిట్టి పని చేసిరి. వీరిని బంధించుటకు పోలీసు అధికారులు చర్యగైకొనుచున్నారు.

కొంతకాలమునుండియు షేక్ బడిన కొండలలో శత్రువుల ముఠాయుండెనని వార్తలు వచ్చినవి. కాని వారు ఖాక్రీడ్రస్సులో నుండుటవలన వారు సరిహద్దు పోలీసుదళమేమోయని తలంపబడెను. గూఢచారులవలన వాస్తవము తెలిసెను. బ్రిటిషు పోలీసులు వారిజాడలు కనుగొనుటకు వెళ్లిరి. (అ. ప్రె.)

మణిపుర సంస్థానం

ప్రజామండలి అధ్యక్షునకు శిక్ష

ఇంఫలు, మార్చి 26:—

ఇటీవల ఇంఫలులో రాజద్రోహకరమైన పుస్తకము యిచ్చినందుకు మణిపుర సంస్థానం ప్రజామండలి అధ్యక్షుడైన హీజాం యిర్బతుసింగుగారికి ఆ సంస్థానం అధికారులు మూడేళ్లు విడిచిపెట్టారు. (అ. ప్రె.)

మణిపురుమహారాజుతమ్ముని హత్యచేయుట

ఇంఫలు, మార్చి 26:—

మణిపురు సంస్థానం మహారాజు తమ్ముడు రాజకుమారు దిగేంద్రజిత్తుసింగుగారిని మహారాజుగారి కార్యదర్శిని యీ నెల 22వ తేదీ ఉదయమున ఒకడు మహారాజుగారి భవనంలోనే హత్యచేశాడు. హంతకుడు పారిపోతూవుంటే వక సైనికాధికారి అతనిని పట్టుకోబోయాడు హంతకుడు సైనికాధికారి చేతిమీద కొట్టి పారిపోయాడుగాని అతనిని పట్టుకొని రిమాండులో వుంచారు. (అ. ప్రె)

భరతపూరు క్రొత్త దివాను

ఢిల్లీ, మార్చి 26:—

సర్ రిఛర్డు టాటనుహోంగా రిదివరకు భరతపూరు దివానుగా వున్నారు. ఇప్పుడు కే. పి. ఎస్. మీనను సి. ఐ. ఇ., ఐ. సి. ఎస్. గారిని దివానుగా నియమించారు. ఇతడు 1-4-40 వ తేదీని దివానుపదవిని స్వీకరిస్తాడు. ఇత డిప్పుడు ఢిల్లీలో వున్నాడు ఎల్లుండి భరతపూరు వెళతాడు. (అ ప్రె.)

మత కలహములు

అలహాబాదులో సంచలనము

అలహాబాదు, మార్చి 26:—

ఇక్కడ జరిగిన యొక కొట్లాట మతకలహముగా పరిణమించి నగరప్రజలను చాలా కలవరపరచినది. ఈ భయముతో వర్తకులు అంగళ్లు మూయదొడగిరి. హోలీపండుగల సందర్భమున కడపటి ఊరేగింపు సేటి మధ్యాహ్నము క్రెడ్ గంజ్ ప్రాంతమున పోవుచుండగా ఊరేగింపుపై రాళ్లుపడినది. ఇది సంచలనముకలుగజేసెను. కొట్లాటనాపుటకు వెంటనే పోలీసులువచ్చి కొట్లాటమాన్పించిరి. కొందరికి గాయములుతగిలినట్లు తెలియుచున్నది.

ఈ దెబ్బలాట జరిగినందువల్ల అన్ని అంగళ్లు మూయబడియున్నవి. పోలీసు అధికారులు యీ ప్రాంతమున యింకా కాపలాకాయుచున్నారు. ఈస్థలమందు కొన్ని అంగళ్లు కూడా లూటీచేయబడినట్లు తెలియుచున్నది. రాళ్లు పడగనే జనులు ఉద్రేకపరులై లాఠీల ఉపయోగించి, పోరాడినట్లు తెలియుచున్నది.

కలవరము తగ్గుట

నగరమున యిపుడు కలవరము చాలాతరకు తగ్గినదనియు కొన్ని అంగళ్లు తిరిగి తెరువబడినవనియు వార్తలు దెలుపుచున్నవి. క్రెడ్ గంజ్ ప్రాంతమున కొన్ని అంగళ్లు దోచబడినవార్త స్థిరపడలేదు.

జిల్లా మేజిస్ట్రేటు ప్రకటన

క్రెడ్‌గంజ్‌లో శాంతముగా జరుగుచుండిన హోళి ఊరేగింపుపై రాళ్లుపడుటవల్ల కలహానికి కారణమై సంఘర్షణ జరిగెననియు, దుండగీండ్ర విషయమై చర్యగైకొనేపని పోలీసులకు వదలకుండా ఊరేగింపులోనివారే కొట్లాడుటకు సన్నాహపడిన కారణమున పరిస్థితి విషమించెననియు కాని పోలీసులు అల్లరిని త్వరలో అణచివేయగల్గిరనియు జిల్లా మేజిస్ట్రేటు ప్రకటించెను. అల్లరి వ్యాపింపకుండుటకు కొందరిని అరెస్టు చేయుటయు కొన్ని యిండ్లను సోదా జేయుటయు, కర్ఫ్యూ ఉత్తరువును, 5 గురి కంటె ఎక్కువ మంది సమావేశము కాకూడదను ఉత్తరువును అమలు జేసి పోలీసువారు శాంతి నెలకొల్పుటకు యత్నించిరనియు సంఘర్షణలో కొంత మందికి గాయములు తగిలినవనియు, ప్రస్తుతము పరిస్థితి శాంతముగా నున్నదనియు ప్రకటనలో దెలుపబడుచున్నది.

20 మంది అరెస్టు చేయబడుట

క్రెడ్‌గంజ్‌లో జరిగిన కొట్లాట సందర్భమను పోలీసువారు యిప్పటికి 20 మందికి పైగా అరెస్టు జేసి, వారినుండి లాఠీలను పొరలను పట్టుకొనిరి. ఈ సామానులు సోదా చేసిన యిండ్లలో దొరికెను. కర్ఫ్యూ ఉత్తరువు రాత్రి 7 గంటల నుండి ఉదయము 5-30 గంటల వరకు అమలులో నుండును. ఊరేగింపు మీద రెండుచోట్లలో రాళ్లు రువ్వబడినట్లు యిప్పుడు తెలియవచ్చుచున్నది. (అ. ప్రె.)

కాన్పూరులో స్థితి శాంతముగానుండుట

కాన్పూరు, మార్చి 26:—

కాన్పూరులో పరిస్థితులు శాంతించుచున్నవి. ఎక్కడ ఏవిధమైన దౌర్జన్యము అల్లరి నేడు జరుగలేదు. నిన్నరాత్రి యిద్దరు గాయములతో ఆసుపత్రిలో చేర్చబడిరి. మరొకడు ఖఫార మహాల్ వద్ద చనిపోయి పడియుండెను. గాయపడిన మరొకవ్యక్తి నిన్నరాత్రి ఆసుపత్రిలో మరణించెను. దీంతో కలిసి మొత్తము మరణించినవారి సంఖ్య 10. (అ. ప్రె)

కేరళ దేశంలో ఫజులులు హకుగారి సంచారము

ఏప్రిలు 29నుంచి మేనెల 3వ తేదీవరకు జరగనుండుట

కలకత్తా, మార్చి 26:—

బెంగాలు ప్రధానమంత్రి ఫజులులు హకుగారు 1940 ఏప్రిలు 26వ తేదీన కలకత్తా నుంచి బయలుదేరి 28వ తేదీవుదయానికి మదరాసు చేరుతారు. ఆ నాడు సాయంకాలమే మలబారు ఎక్స్‌ప్రెసులో మదరాసునుంచి బయలుదేరి 29వ తేదీ వుదయానికి కాలికటు చేరుతారు.

ఫజులులుహకుగారి అధ్యక్షత క్రింద కాలికట్టులో ఏప్రిలు 29, 30 తేదీలలో కేరళ ముస్లిం లీగు సభ జరుగుతుంది. మేనెల 1, 2 తేదీలలో హకుగారు కేరళంలో సంచారం చేస్తారు. 3వ తేదీ వుదయానికి మదరాసునగరం చేరుతారు. ఆనాడే బొంబాయి ఎక్స్‌ప్రెసులో బొంబాయి వెళతారు.

హకుగారి అధ్యక్షత క్రింద మేనెల 4వ తేదీని బెల్గాంలో బొంబాయి రాష్ట్రీయ ముస్లిం లీగు సభ జరుగుతుంది. ఈ కార్యక్రమంలో యే విధమైన మార్పు జరగదు. భారత అసెంబ్లీ సభ్యుడు హాజీ ఇబ్రహీం సేటుగారు (మదరాసు) ప్రకటించారు.

జిన్నాగారు ఢిల్లీకి బయలుదేరుట

లాహోరు, మార్చి 26:—

భారత ముస్లింలీగు అధ్యక్షులు ఎం. ఏ. జిన్నాగారున్నూ, ఆయన సోదరియున్నూ నవాబు జాదాగారున్నూ ఆయన భార్యయున్నూ యీ వాళ్ళ సాయంకాలం లాహోరునుంచి ఫ్రాంటియరు మెయిలులో ఢిల్లీకి బయలుదేరారు.

లాహోరు రైలుస్టేషను జట్ట పెద్దమనుషులు ముస్లిములు వారిని సాగనంపారు. నవాబు యూసుఫ్ బహదూరుగారు కూడా ఆ ట్రేయిలులోనే వెళ్లారు. (అ. ప్రె.)

బ్రిటిష్ సైనికులకు క్రొత్త అలవెన్సు

నెలకు 180 రూపాయలు

క్రొత్తఢిల్లీ, మార్చి 26:—

బ్రిటిష్ సైన్యమునకు చెందిన సైనికాధికారులకు, ఇండియా సైన్యంలో కింగ్సుకమిషనులు గల అధికారులకు బ్రిటిషు సైనికులకు, యుద్ధమునకు సంపుటవల్ల తమజీతములో తమ ఆర్థిక వ్యవహారములకు సర్దుకొనలేని పరిస్థితిలో, నెలకు 185 రూపాయల చొప్పున అలవెన్సు ఇప్పించవలెనని అర్జీపెట్టుటకు వీలు కల్పించుచున్నారు. ఇండియా సైన్యంలోని బ్రిటిషు సైనికుల పిల్లల చదువుకు ఇచ్చు అలవెన్సు ఆపిల్లలు చదువు చున్నంతవరకు ఈయబడును. విమానవళములలో గూడ ఇట్టి ఉత్తర్వు చేయబడెను. (అ. ప్రె.)

కోర్టులో చెప్పు విసరుట

జబ్బల్‌పూరు, మార్చి 27:—

గత డిసెంబరులో జరిగిన అల్లర్లకు సంబంధించిన కేసులో ప్రాసిక్యూషను తరపు సాక్షి ఒక నేరస్థుని సూచించగా నేరస్థుడుతపితుడై అతనిపై చెప్పు విసరెను. నేరస్థుని పోలీసువారు పట్టుకొని ఈ నేరమునకు గాను మరియొక మేజిస్ట్రేటుయొద్ద విచారణకు కేసు పెట్టగా కోర్టు ధిక్కార నేరమునకుగాను ఒకనెల కఠినశిక్ష విధించెను. (అ. ప్రె.)

బర్మా ప్రతినిధుల రాక

అలహాబాదు, మార్చి 26:—

బర్మా సెనెటు ఉపాధ్యక్షులైన యు. బాల్విసుగారు మొదలైన బర్మా ప్రతినిధులు యిక్కడికివచ్చారు. సంయుక్తరాష్ట్రాల గ్రామాభివృద్ధి సంఘం అధ్యక్షులు ఆర్. ఎస్. పండితుగారితో కూడా వీరు అలహాబాదుకు 45 మైళ్లదూరంలో వున్న రూపజాబాయణపురం గ్రామానికి వెళ్లారు. అక్కడ పంచాయతీ ఘనతకు ల్విసుగారు శంకుస్థాపనం చేశారు. ఆ సభలో ల్విసుగారు హిందూస్తానీ భాషలో మాట్లాడారు.

"మేము ఇండియాలో కాశ్మీరు తిరువాన్కూరు మొదలైన సంస్థానాలలోను, పరిజాబులోను, సంయుక్త రాష్ట్రాలలోను గ్రామ పునర్నిర్మాణ కేంద్రాలను చూశాము. సంయుక్త రాష్ట్రాలలో పని చాలా బాగా జరుగుతూవుంది. మహాత్మ గాంధి, జవహర్‌లాలుగార్లవంటి నాయకులు బర్మాలో లేరు. ఇండియాలో ఇటువంటి గొప్ప నాయకులు చాలా మంది వుండడంవల్ల వీరి ప్రోత్సాహం వల్ల చాలామంది ప్రజలు అధికోత్సాహముతో గ్రామ పునర్నిర్మాణ కార్యములను నేరవేరుస్తున్నారు. బర్మాదొరతనంవారు కూడా బర్మాలో గ్రామ పునర్నిర్మాణవిషయంలో చాలా శ్రద్ధగా పని చేయవలెను. చీనాలో ప్రజలలో విద్యాభివృద్ధి చాలా అధికంగా వుంది. అందువల్ల బర్మాలో కూడా విద్యాభివృద్ధి చాలా అధికమవుతోంది. బర్మాలో ముదుసలులైన స్త్రీ పురుషులుకూడా తమ మనుమలతోను మని మనుమలతోను కలసి యిప్పుడు పాఠశాలలలో చదువుకున్నారు" అని ల్విసుగారు చెప్పారు. ఆగ్రామంలో గృహపరిశ్రమల ప్రదర్శనమున్నూ పంటతక్తులప్రదర్శనమున్నూ కూడా జరిగాయి. ఆర్. ఎస్. పండితుగారు జనసమూహములను పంచిపెట్టారు. (అ. ప్రె.)

సింహళ కాంగ్రెసుప్రతినిధులు అలహాబాదువచ్చుట

అలహాబాదు, మార్చి 26:—

సింహళం శాసనసభ కాంగ్రెసు ప్రతినిధులైన జె. ఆర్. జయవార్దనె, జె. ఇ. అమరసింగగార్లు కాశీనుంచి యీవాళ అలహాబాదువచ్చారు. వీరు యిక్కడ ఆనందభవనంలో జవహర్‌లాలుగారికి అతిథులుగావున్నారు

ఆంధ్రపత్రిక
1940-వ సం॥ మార్చి నెల 27-వ తేది
బుధవారము

నవ్యసాహిత్య పరిషత్తు

కాలానుగుణముగా పరిణమించక, నూతనాశయములకు విరుద్ధములుగాను, బహుజన విజ్ఞానాభివృద్ధికి ప్రతికూలములుగాను ఉండెడు సంస్థలు ఎంత రాజపోషణము గలిగి వర్ధిల్లుటకు ప్రయత్నించినను, కొలది కాలములోనే క్షీణింపక తప్పదనుటకును, దేశకాల పాత్రల ననుసరించి నవీనాశయములకు ఆదర్శప్రాయములై, ప్రజాసామాన్య విజ్ఞానాభివృద్ధికి తోడుపడు సంస్థలు ప్రారంభమున పట్టుకొమ్మలేక పేదవడి ప్రాకులాడుచుండినను సహజయోగ్యత చేత సంఘబలమును సమకూర్చుకొని, దినదినాభివృద్ధిగాంచి విజృంభించగల పనుటకును ఆంధ్రసాహిత్య పరిషత్తును నవ్యసాహిత్య పరిషత్తును ప్రబలమైన నిదర్శనములు. రెండును మహత్తరమైన ఆంధ్రసారస్వతసేవ చేయుటకే వెలసినవి. ఎన్నిలోపములున్నను సూర్యరాయాంధ్ర నిఘంటువు ఆంధ్ర సారస్వతమున కొక అలంకారము కాకపోదు. ఐనను పైన చెప్పిన కారణముల చేత ఆంధ్రసాహిత్యపరిషత్తు నానాటికి క్షీణించుచున్నది; నవ్యసాహిత్య పరిషత్తు శృంఖలములను తెంచుకొని స్వతంత్రతబొంది విజృంభించుచున్నది. గాని, ఇది అమితమైన ఉచ్ఛృంఖల విహారముచేయుచు ఆంధ్ర సారస్వత విశిష్టతకు ముప్పు తెచ్చిపెట్టునేమో యనుభయము కలుగుచున్నది.

గ్రాంథిక వ్యావహారిక భాషావాదములు పుట్టిన తర్వాత వ్యావహారిక భాషావాదమునకు తోడుగా వెలసిన సంస్థలలో నవ్యసాహిత్యపరిషత్తుమూడవది. మొదటిది వర్తమాన వ్యావహారిక భాషా ప్రవర్తక సమాజము ఇది రాజమహేంద్రవరములో కీ. శే. కందుకూరి వీరేశలింగం పంతులుగారి అధ్యక్షతను 1919 వ సంవత్సరమున ఏర్పడినది. దానికి ఉపాంగముగా కీ॥ శే॥ గిడుగు రామమూర్తి పంతులుగారి సంపాదకత్వమున వెలసిన "తెలుగు" పత్రిక వ్యావహారిక భాషాప్రయోజనమును బోధించి యువకులతో నవీనాశయములను ఉదయింపజేసి బాలకవి శరణమును చూపించినది. వాదము తలపెట్టక నవీనమార్గమున రచనసాగించుటకే పూనుకొని శివశంకరశాస్త్రి మొదలైన యువకులు సాహితీ సమితి స్థాపించి సాహితీపత్రికను నడుపుచు నవ్యసాహిత్య రచయితలకు ప్రోత్సాహము కలిగించినారు. ఈ రెండింటి ప్రాభవము వల్లనే నవ్యసాహిత్యపరిషత్తుదయించినది. దీనికి ఉపాంగముగా తెలికిచర్ల వేంకట రత్నంగారి సంపాదకత్వమున "ప్రతిభ" వెల్వడుచున్నది.

ఈ నవ్యసాహిత్య పరిషత్తు సప్తమ సమావేశము ఈనెల 23 వ తేదీని బెజవాడలో జరిగినప్పుడు ఆహ్వాన సంఘాధ్యక్షులయిన ఉయ్యూరు కుమారరాజా శ్రీ రాజా రంగయ్యప్పారావు బహద్దరువారు ఆంధ్రదేశము ఇప్పుడు కష్టదశలో ఉన్నదని సూచించుచు "చివుళ్లకొనలు మాత్రమే కొరుకుచు ఆకలి ఏడ్పు పంచదుస్వరముగా పలికించుచున్న కోయిలలవలె తెలుగునాడు వసంతముగా చేయుచున్న కవికుమారులకు స్వాగత"మనిరి. వారిని హెచ్చరించుచు "మీరు పట్టినది ములగకొమ్మకాదు. కంచెర్ల గోపన్నగారి వలెనే మీరును ములగకొమ్మగాని రామమూర్తిని పట్టిరి. ఆ మహాపండితుడు నేడు మీ నడుమలేడు; గాని, మీలో ఎవ్వరి హృదయక్షేత్రములందు ఆయన మూర్తి కట్టలేదు." అని కీ॥ శే॥ గిడుగు రామమూర్తిగారిని సంస్మరించిరి.

ఈ పరిషత్తుకు అధ్యక్షులయిన శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు సంస్కృతాంధ్రముల రెంటను మంచి పాండిత్యముగల కవులు; ప్రాచీన కావ్యభాషలోను, ఆధునిక వ్యావహారిక భాషలోను ప్రౌఢముగా కవిత్వము చెప్పగలవారు. గనుకనే, సారస్వత మందలి సౌందర్యోపాసనకు పూర్వకావ్యాలను పూర్వకవులను మిక్కిలిగా చదివి మననము చేయుటయే మార్గమనిరి. కావ్యమునకు రసము ప్రధానమని చెప్పుచు, రసమునకు దేశభాష మూలము, గనుక, ఆచార్యుడు "స్వస్థాన వేషభాషాభిమతాస్సంతో రసప్రలుబ్ధాః" అని పలికెననియు, హృదయావధిగమైన రసము పుట్టవలెనంటే దేశభాషలోని అచ్చమైన నుడికారంతోగాని పుట్టదని దేశభాషాప్రశస్తి సూచించినారు. రసము, ధ్వని మొదలయిన ప్రధాన విషయములను మరచి ఒక్కశబ్దసాధుత్వమును పట్టుకొని వ్రేలాడు పండితులు నీరసగ్రాంథికములో రచించిన గ్రంథములు కుప్పతెప్పలుగా బయలు దేరినవని చెప్పిన సత్యనారాయణగారు కొన్నిటిని ఉదాహరించిన బాగుండును. రసములేని వ్రాత వ్రాసినప్పుడు వాడుకభాషలో వ్రాసినప్పుడు బయలుపడునంత సులభముగా ప్రాచీన కావ్యభాషలో బయలుపడదనుటకు సైతము ఉదాహరణము లిచ్చియుండిన బాగుండును. అట్టివి నవ్యసాహిత్యకవుల కావ్యములందలి సంస్కృత సమాసములతో నిండిన పద్యభాగములందును కనబడుచున్నవి. అట్టివి ఎత్తి చూపించవచ్చును.

సత్యనారాయణగారి అధ్యక్షోపన్యాసము కొంతవరకు కార్యదర్శిగారి నివేదికవలెనే సాగినది. నవ్యసాహిత్య చరిత్ర కీ॥ శే॥ కొమ్మరాజు లక్ష్మణరావు పంతులుగారితో ప్రారంభించి నాలుగుదశలుదాటి అయిదవదశలో ఉన్నదని వర్ణించి చెప్పినారు. ఈ దశల విభాగము కాలక్రమాను సారముగా ఉన్నదని చెప్పుటకు వీలులేదు. సెట్టి లక్ష్మీనరసింహముగారు మొదటి దశవారే కాని రెండవ దశవారు కారు. వారి కథలు, ఖండకావ్యములు గ్రాంథిక వ్యావహారిక భాషావాదములతో పుట్టినవే. వారి తాతలనాటి పాత కథలతోనే దేశమందు అలజడి పుట్టినది.

సత్యనారాయణగారు వర్ణించి చెప్పిన చరిత్ర ఒక నవ్యసాహిత్య పరిషత్తు చరిత్ర మాత్రమేకాదు; నవ్యసాహిత్య మంతకును సంబంధించిన చరిత్ర. అట్టి చరిత్ర చెప్పదలచినవారు కీ. శే. కందుకూరి వీరేశలింగము పంతులుగారితో ప్రారంభించవలసియుండెను. వారిగ్రంథములలో ప్రాచీన నవీన మార్గముల సంధికనపడుచున్నది. చిన్నయసూరి పెట్టిన వరుసడిని విగ్రహము రచించి నవీనశైలిని సంధితంత్రమును రచించినవారు. వ్యావహారిక భాషాప్రయోజనమును కొంతవరకైనను గ్రహించి ప్రహసనములు సైతము రచించిరి. గ్రాంథికభావలోనే రచించినను రసధ్వనులు ప్రధానముగానుంచుకొని రచించిన వారని రాయప్రోలు సుబ్బారావుగారి ఖండకావ్యములను నవ్యసాహిత్యములో చేర్చినవారు వారికి పూర్వమే అట్టి ఖండకావ్యములకు మార్గముచూపిన కీ. శే. ఆచంట వేంకటరాయసాంఖ్యాయన శర్మగారి ఖండకావ్యములను, కథలను, వారి కల్పలతను పేర్కొని యుండవలెను.

నవ్యసాహిత్య పరిషత్తువారి ఆశయములను, విశిష్టతనుగూర్చి సత్యనారాయణగారు విస్తరించి చెప్పదురేమో అనుకొంటిమి. స్వచ్ఛంద విహారము చేయు నవ్యసాహిత్యకవులకు ఆదర్శప్రాయమైన ఉపదేశముగాని సందేశముగాని చెప్పరురేమో అనుకొంటిని. నవ్యసాహిత్య పరిషత్తువారు ప్రాచీన కావ్యభాషకును ఆధునిక వ్యావహారిక భాషకును గల స్థానము గాని, సామరస్యముగాని నిరూపింతురేమో అనుకొంటిమి. కేవలము కవిత్వము, చిత్రలేఖనము మొదలయిన కళల ప్రసంగమే కాక వ్యాకరణము, నిఘంటువు మొదలయిన విషయముల గురించి ఆంధ్రులేమి చేయవలసియున్నదో వివరింతురనుకొంటిమి. ఈ విషయములపట్ల వీరి అధ్యక్షోపన్యాసము ఆశాభంగము కలిగించినదని చెప్పకతప్పదు.

కీ॥ శే॥ గిడుగు రామమూర్తిగారిని రెండవ వాగనుశాసనులని చెప్పినంత మాత్రాన ప్రయోజనములేదు. వారు వ్యాకరణమునుగూర్చియు, నిఘంటువునుగూర్చియు చేసిన పరిశ్రమ గ్రంథస్థమగుటకు నవ్యసాహిత్య పరిషత్తువారు ఏమిచేసినదియు ఏమి చేయవలసినదియు చెప్పిన బాగుండెడిది.

పట్టు పరిశ్రమ రక్షణ

భారత దేశములో పట్టు పరిశ్రమ అనాదినుంచి ఉన్నది. ఇక్కడ ముడిపట్టే కాకుండా, పట్టుబట్టలు తయారై విదేశముల కెగుమతి యగుచుండెడివి. 1864 నుంచి యిప్పటివరకు యేవిధంగా యీ వ్యాపారం సాగిందో భారత ప్రభుత్వమువారు ప్రచురించిన భారత వ్యాపార విశేషముల గ్రంథమునందున్నది. ఆ సంఖ్యలను చూస్తే యీ వ్యాపారము పరిశ్రమ సగానికి సగం తగ్గిపోవటమే కాకుండా యీ పరిశ్రమ కెంతో స్తోమతుచేస్తేగాని నిలవదాయని తోచును. అట్లాగే భారత ప్రభుత్వంవారు యీ పరిశ్రమకు రక్షణ పేరుతో సుంకములను విధించుచు కొంత స్తోమతు జేయుచుండిరి. అయినప్పటికి పూర్వపు టున్నతి యెప్పటికైనా వస్తుందనుకొనుటకు అవకాశం కనిపించుటలేదు.

1864-65నుంచి 1873-74 సంవత్సరాల మధ్య యీ దేశంనుంచి ముడిపట్టు 2,065,272 పౌనులు యెగుమతి అయితే 1924-25నుంచి 1933-34 సంవత్సరాల మధ్య 1,006,366 పౌనులు మాత్రమే యెగుమతి అయినది. ఈ దేశంలో తయారైన పట్టుబట్టలు మొదలైనవి 1913-14 లో 566,367 గజాలు, 37,740 పౌనులు విలువచేసేవి యెగుమతి అయితే 1935-36 లో 393,885 గజాలు 14,172 పౌనుల విలువచేసేవిమాత్రము యెగుమతి అయినవి. ఈ పరిస్థితుల మార్పుతో యీదేశమే యితర దేశములనుంచి దిగుమతి చేసుకొనుట సహజముగ యెక్కువైనది. దానితో యీ దేశములో ముడిపట్టుగాని, పట్టుబట్టలుగాని తయారగుటయు, అమ్మకమును తగ్గిపోయినవి. ఆ పరిశ్రమయందు పనిచేయువారి కాధారములును పోయినవి.

భారత ప్రభుత్వమువారీ విషయములను గూర్చి పరిశోధించుటకు టారిఫు బోర్డును మూడు సంవత్సరములక్రింద నియమించిరి. వారు 1938 లో నివేదికను సమర్పించిరి. దానిని నిన్ననే భారత ప్రభుత్వమువారు ప్రకటించిరి. ఇంత ఆలస్యము చేయుట యెందుకో తెలియదు. ఈ దేశపు పట్టుపరిశ్రమను రక్షించుటకు 1939 ఫిబ్రవరి 1 నుండియు రేవు సుంకముల విధించిరి గదాయని తలంచియుండవచ్చును. ఇప్పుడు దానినే మరి రెండు సంవత్సరములవరకు అమలులో నుంచవలెనని మార్చి 21 వ తేదీని బిల్లు నొకదానిని భారత ప్రభుత్వమువారు ప్రవేశపెట్టుచు దీనినిగూడ బైట పెట్టవలసిన అవసరమువచ్చెను. ఆ నివేదిక యందధికసంఖ్యాక సూచనలలో యింకను అయిదేండ్లు రక్షణ ముండవలెనని కలదు. ఇప్పుడు పట్టుధరలు యుద్ధముతో యెక్కువగుట వలన అంత దీర్ఘకాలపు రక్షణ అవసరము లేదని వారి అభిప్రాయమై యున్నది. కాని రేవు సుంకముల రేట్లను యీ నివేదిక యందు సూచించిన ప్రకారమెక్కువ చేయక పోయినయెడల యీ దేశమున నీ పరిశ్రమకు రక్షణము తగినంత ఉండదు.

ముడిపట్టు ఈ దేశములో మైసూరు సంస్థానంలోను, కోయంబుత్తూరుజిల్లా కొల్లిగలు తాలూకాలోను, కాష్మీరు జమ్ము సంస్థానములలోను, బెంగాలు, ఆసాం, పంజాబు, బీహారు, ఒరిస్సా, మధ్యరాష్ట్రములలోను అనేక రకములది తయారగుచున్నది. ఇకను పట్టు నరుకులు నేతవస్త్రాపనులు యితర రాష్ట్రములలో మాట అటుండగా మన రాష్ట్రములో ధర్మవరం, బరంపురం, పెద్దాపురం, కుంభకోణం, కంచి, తిరుచినాపల్లి, సేలం, తంజావూరులలో సాగుచున్నవి. ఏమైనను జపాను, చైనా పట్టు, మంచిది, బాంకదిగూడా విపరీతముగా దిగుమతి కావటమువల్ల ఖరీదులు స్వల్పంగా ఉండుటవల్ల యీ దేశం పరిశ్రమకు నష్టము కల్గినది. 1938-39 లో విదేశములనుంచి పట్టు దిగుమతి తగ్గినటుల సంఖ్యలు తెలుపుచున్నవి. జపానులో పట్టుపరిశ్రమ తగ్గినందువలన ఇటలీ నుంచి దిగుమతి యెక్కువైనది. చైనా నుంచి యెక్కువైనది. ఎటులైనను యీ దేశపు పరిశ్రమాభివృద్ధికి దగినంత అవకాశము గాన్పించుటలేదు. ఇతర దేశములనుంచి దిగుమతులు తక్కువగుచున్నయెడల యీ దేశమున నుత్పత్తి యెక్కువ కావలెను. అందుకు దగిన ఖర్చు ఉన్నగాని యెక్కువఉత్పత్తి జరుగదు. ఏ భాగ్యవంతులో తప్ప సామాన్యులు పట్టుబట్టలను కొనరు. వాని ఖరీదు తగ్గినయెడల కొనవచ్చును. ఈ ఆలోచనతోనే టారిఫుకమిటీసభ్యులగు అంక్లసరయ్యగారు యెన్నిరక్షణల నొసంగినను యీ దేశమున పన్నులను తగ్గించి చౌకగా పట్టుబట్టలనమ్ముటకు వీలుచేయవలెనని సూచించుచున్నారు. వీరు చేసిన సూచన అనవసరమనితోచును. ముఖ్యముగ విదేశపుపోటీనెదుర్కొని యీ దేశపు పరిశ్రమ నభివృద్ధి చేయుట అవసరము. అందుకు రేవు సుంకముల నెక్కువ చేయవలెను. ఆ సరుకు లిచట చౌకగా అమ్ముట కవకాశము లేకుండ చేయవలెను. పట్టుకొనే వారికీ దేశములో దానియొక్క ప్రాశస్త్యము తెలియునటుల ప్రచారము కావలెను. అప్పుడు యీ దేశమున పట్టు పరిశ్రమకు దగినంత ప్రోత్సాహ ముండగలదు.

రాంగర్ కాంగ్రెస్ - అనంతరము

(*)

మహాత్మునిలో మార్పు

రాజీకి ఇష్టపడకుండుటకు కారణము

(డా॥ పట్టాభిసీతారామయ్య పంతులుగారు)

II

భారత రాజకీయ పరిస్థితులు అసలే చాలక్లిష్టమయినవి. ఇటీవల సంభవించిన కొన్ని సంఘటనల వలన అవి మరింత విషమమయ్యెను. ఈ సందర్భమున మహాత్మునపు- యువజనులకు మానసిక తత్వ్రేషువంటుగల వ్యత్యాసమును ఇరువరికీ ఉదహరించియుంటిని. దానికితోడు ఇంతవరకును సంపూర్ణ స్వాతంత్ర్యమును గాకపోయినను నందలి ప్రధానమగు అధికారముల నిచ్చినను అసంతృప్తిపడెదనని చెప్పుచున్న గాంధిమహాత్ముడు ఇటీవల కొంతవరకు కరకుబారెను. సంపూర్ణ స్వాతంత్ర్యము నొసగినసేగాని తానంగీకరింపనని ఇపుడు ప్రకటించుచున్నాడు. ఫిబ్రవరి 6 వ తేదీన తుదిసారి రాజ ప్రతినిధితో మాటలాడినపుడు మహాత్ముని యుందీమార్పు గలిగినటులగన్పించుచున్నది. సంపూర్ణ స్వాతంత్ర్యమునుగురించి తన యుద్దేశముల చెలుపుచు ఇటీవల గావించుచున్న వివరణలయందు కొంచెము తస్గదల గన్పించుచున్నదని భావించినసే దప్ప, సంపూర్ణ స్వాతంత్ర్యముకంటె మహాత్ముడు ఏమాత్రమునతక్కువ అంగీకరించునటుల గన్పించదు. మహాత్ముని యుద్దేశములో సంపూర్ణస్వాతంత్ర్యమనగా ఆంగ్లేయులీ దేశమునుండి నీడే మూటముల్లె కట్టుకొని వెడలిపోవలెననిగాదు. తనకు కావలసిన రాజ్యాంగమును తన యిష్టమువచ్చినరీతిని తానే నిర్ణయించుకొను అధికారమే సంపూర్ణ స్వాతంత్ర్యమని మహాత్ముని యుద్దేశము. ఈ అధికారమును ఇపుడు అంగీకరింపవలసినదని బ్రిటిషు ప్రభుత్వమువారిని కోరుచున్నాడు.

భారతదేశపు భవిష్యత్తును నిర్ణయించుటకు ప్రస్తుతము మూడు పద్ధతులుమాత్రమే కనుపించుచున్నవి. (1) భారతదేశము తనకు తానే నిర్ణయించుకొనుట (2) ఆంగ్లేయులు భారతీయులు కలసి జాయింటుగ నిర్ణయించుట (3) ఆంగ్లేయులే నిర్ణయించుట. భారతదేశమునం దింతవరకు అమలు జరుపబడిన రాజ్యాంగ సంస్కరణలలో మింటో మార్లీప్రణాళిక, మాంటేగూచెమ్స్‌ఫర్డ్‌ప్రణాళిక, ఒకమాదిరిగ 1935 సంవత్సరపు భారతరాజ్యాంగ చట్టము గూడ పైవానిలో మూడుపద్ధతుల్లోనికే వచ్చును. గాంధి-ఇర్విను ఒడంబడికయందును, రెండవ రౌండుటేబిలు సమావేశమునందును, పైవానిలో రెండవపద్ధతి నవలంబించుటకు కొంత ప్రయత్నము జరిగెనుగాని అది పూర్తిగా సాగకముందే విఫలమైనది. అందుచే గాంధిమహాత్ముడిపుడు తానుగాని, తన అనుచరులుగాని, స్వయం నిర్ణయపద్ధతికి తప్ప మరేపద్ధతికిని సమ్మతింపమని దృఢముగ చెలుపుచున్నాడు. స్వయం నిర్ణయ సిద్ధాంతముయొక్క ప్రత్యక్షరూపమే ప్రజాప్రతినిధి పరిషత్తు. బ్రిటిషు ప్రభుత్వమువారీ ప్రజాప్రతినిధి పరిషత్తును నిరాకరించుచో ప్రజాప్రాతినిధ్య పరిపాలనా సిద్ధాంతములనే భగ్నమొనర్చిన వారగుదురు. భారతదేశమును తమ సామ్రాజ్యాధికార పాశములనుండి వదలిపెట్టు నుద్దేశ మేమాత్రమును లేదని స్పష్టముగ అంగీకరించిన వారగుదురు.

కాని, భారతరాజ్యాంగమును నిర్ణయించుకొను అధికారమును ప్రజాపరిషత్తున కొసగవలెనని చెలుపుచున్నంత మాత్రమున బ్రిటిషువారి పాక్కులను ప్రయోజనములను ఏ మాత్రము నిరాకరింపబడెననితలవరాదు బ్రిటిషుప్రతినిధులు, ప్రజా పరిషత్తు యెదుటకువచ్చి, తమ యోగక్షేమములనుప్రయోజనములనుతమఆస్తులనుకాపాడుకొనుటకు కావలసిన రక్షణలను వివరించి, వానిని సంపాదించుకొనుటకు ప్రయత్నింపవచ్చును. అల్పసంఖ్యాక వర్గములు గూడ ప్రజాప్రతినిధి పరిషత్తునందు తమపాక్కుల కాపాడుకొనుట కవసరమగు ఏర్పాటులు గావించుకొనవచ్చును. దానికి మహాత్ము డేమాత్రమును కాదనుటలేదు. బ్రిటిషు దేశమునుండి విడిపోయి ఆంగ్లదేశముతో తనకుగల సంబంధముల నిర్వచించుకొనుటకు ప్రత్యేక ఒడంబడికగా వించుకొనుటకుగాని, అట్టి యొడంబడికను గావించుకొని ఆంగ్లదేశముతో కలసియుండుటకుగాని తనంతటదాను స్వచ్ఛందముగ నిర్ణయించుకొను అధికారము భారతదేశమునకేయుండవలెను. ఆ విధముగ నేర్పరుచుకొనబడు సంబంధము పరస్పర సమాన హోదాతో గావించుకొనబడు మైత్రిగ నుండునుగాని, హోరు ప్రభువువంటివారుగ, జట్లండు ప్రభువువంటివారును కోరుచున్న భాగస్వామ్యముగ మాత్రముండదు. మహాత్ముడు ప్రపంచమున సాధ్యమైనన్ని రాజ్యములు అన్యోన్యసంబంధముల నేర్పరచుకొని కలసియుండవలెనని కోరుచుండును. అందువలన ప్రపంచమున అంతర్జాతీయ వివాదములు తగ్గి అన్యోన్యభావము పెంపొందునని ఆతని నమ్మకము. ఈవిషయము, మహాత్ముడెరిగిన ప్రతివారికిని బాగుగా తెలియును. అయినను, బ్రిటను నుండి విడిపోవుటకు భారతదేశమునకు గల పాక్కును వదలుకొనుటకు మాత్రము మహాత్ము డేమాత్రమును అంగీకరింపడు.

ఈసందర్భమున నొక్కవిషయమును గురించి ప్రస్తావించవలసి యున్నది. జాతీయ పోరాటమును ప్రారంభించుటకు దేశము సిద్ధముగ లేదని మహాత్ముడు నిజముగ అనుమానించుచున్నయెడల కాంగ్రెసువందలి అన్నిపక్షములలోను వారి అనుచరులలోనుగల పోరాటోత్సాహమునుగురించియు సత్యఅహింసలయందువారికిగల విశ్వాసమునుగురించియు సంశయించుచున్నయెడల, మహాత్ముడు తన మరతుల తగ్గించి బ్రిటిషు ప్రభుత్వమువారితో ఇపుడే ఏదోవిధముగ నెందుకు రాజీకిదిగి సంపూర్ణ స్వాతంత్ర్యమునకు, ప్రస్తుతస్థితికి మధ్యమార్గముగ నేదోయొక విధముగ నెందుచేపరిష్కార మొనర్చుకొనరాదని కొందరు ప్రశ్నింప వచ్చును. నిజమే. కాని మహాత్ముడు ఇటీవల సంపూర్ణ స్వాతంత్ర్యమునుతప్ప, అంతకుతక్కువ నేమాత్రమును అంగీకరింపనని కరకుపాటుకుగల కారణముల జస్టిఫయిచుచుకొనినయెడల ఇట్టి ప్రశ్నకు అవకాశముండదు. భారతదేశము విషయమున బ్రిటిషువారి సద్దుద్దేశము లనుపరించి నమ్ముటకు మనకు తగిన ఆధారమేమైన గన్పించినయెడల వారితో రాజీపడుటకు ప్రయత్నింపవచ్చును. ఒకదాని తరువాత నొకటిగ మెల్లగ మెట్లనెక్కి తుదకు సంపూర్ణ స్వాతంత్ర్యమును చేరవచ్చును. కాని ఎంతమో ప్రయాసపడి రాతిబండను పైకెదార్లించుకొనినపొయిదర్వతశిఖరమునుచేర్చిన పిదప దానిని వదలినంతనే తిరిగి అరాయి క్రిందికి దొర్లుకొని వచ్చుచుండుచో- ఇంకను మనము ఆ పద్ధతినే అవలంబించు చుండుట వివేకముగాదు. ఆరడుగుచూపి మోచేతిని నాకింతు రన్నట్లుబ్రిటిషు వారు ఒకటిచూపి మరియొకటి నొసగుట యందు చాల చాక చక్యము గలవారు. మింగ నిచ్చినా గుటక పడనీయరు. గుటకపడ నిచ్చినా అరగింపుకొననీయరు. కనుక ఈమారు ప్రారంభింపబడు పోరాటము, తుది పోరాటముగ నుండవలెనని, ఆదర్శమును సాధించువరకు పోరాటమును నిలుపరాదని మహాత్ముని సంకల్పము. అందుకనే, సంపూర్ణముగ సన్నద్ధమైనదే గా సి- అంత తేలికగా పోరాటమును ప్రారంభింప రావనే మహాత్ముడు హెచ్చరించుచున్నాడు. పరిపూర్ణత్వము ఆచరణయందు అసాధ్యమనియు, పోరాటమును ప్రారంభింపకుండ నుండుటకు గాను మహాత్ము డీలోపముల జెలుపుచున్నాడనియు భావించుట పొరబాటు. మహాత్ముడు ఎపుడు, ఏసంస్థయందు ఏలోపమును సూచించినను ఏపార బాటును నిరూపించినను-అది అసంస్థను సంస్కరించి బలవత్తర మొనర్చి, అధిక తిమను ఆదర్శముల సాధించ గల్గునటు లొనర్చుటకే గాని దానిని శిథిలపరచు నుద్దేశముతో గాదు.

భారత స్వరాజ్యము

లండనుటైమ్సుపత్రిక ప్రధాన వ్యాసము

అధినివేశన స్వపరిపాలనమును కాంగ్రెసువారు ఆమోదించవలెను

లండను, మార్చి 27:—

"ఇండియాలో 8 కోట్ల మంది ముస్లిములున్నారు. బ్రిటిషు దొరతనంవారు ఇండియాను పరిపాలిస్తూవుండడంవల్లనే యిండియాలో భారతజాతి అనేది యేర్పడ్డది. ఇండియాలో బ్రిటిషుప్రభుత్వం లేకుండాపోతే భారత జాతి అనేది వుండనేవుండదు. యూరపులో యూరోపియను జాతి అనేది లేనేలేదు. యూరపులో వున్న అన్నిదేశాలలోకంటె ఫ్రాన్సులోనే జనసంఖ్య చాలాతక్కువగావుంది. యూరపులో ఫ్రెంచివారిజనసంఖ్య చాలాతక్కువగావుందన్న కారణంవల్ల ఫ్రెంచివారు యెక్కువజనసంఖ్యగల జర్మనీదేశంవారికి లోబడివుండాలని యెవరైనా చెబుతారా? యూరపులో ఫ్రెంచివారి స్థితి యెలాగుందో ఇండియాలో ముస్లిములస్థితి అలాగేవుంది. ఇండియాలోని ప్రజలు ప్రయత్నంగా జాతీయతను బడయడానికి ఇండియాలో వివిధ మతాలవారి అభిప్రాయాలు అడ్డుపడుతున్నాయి. వీటికన్నిటికి సామరస్యమును కలిగించవలెనే సదుద్దేశంతోనే బ్రిటను దొరతనంవారు ఇండియాలో ఫెడరేషనును యేర్పరచడానికి నిశ్చయించారు.

అధినివేశన స్వపరిపాలనం

ఇండియాలో అధినివేశన స్వపరిపాలనం ఏర్పడితే ఇండియాలో బ్రిటిషువారి ప్రభుత్వాధికారము పూర్తిగా తొలగిపోతుంది. దానితోపాటు గవర్నరులకు గవర్నర్ జనరలుకు యిచ్చు డబ్బు ప్రత్యేక బాధ్యతలు కూడా తొలగిపోతాయి. అందువల్ల ముస్లిములున్నూ సంస్థానాధిపతులున్నూ అధినివేశన స్వపరిపాలనానికి యెంతమాత్రం అంగీకరించరు. ఫెడరేషను పట్లకంటెను దీనిపట్ల వారికి ప్రాతికూల్యం చాలా అధికంగా వుంటుంది. ఇండియాను వేరువేరు దేశాలుగా విభజించవలసిందని ముస్లిములు లక్ష్యపెట్టి సూచిస్తున్నారు. బ్రిటనులో యీ సూచన నెవరూ ఆమోదించడంలేదు.

భారతీయులలో సమాధానం కలగాలి

ఇండియాలో వున్న వివిధమతాలవారికిన్నీ, పార్టీలవారికిన్నీ సమాధానం కలిగితేగాని యిండియాలో రాజ్యాంగవిధానం యేర్పడదు. భారత నాయకులందరూ యీసంగతిని బాగా తెలుసుకోవాలి. భారతీయులలో యేకాభిప్రాయం కలగడానికి గట్టి ప్రయత్నం చెయ్యాలి. స్వరాజ్యం రావాలని కాంగ్రెసువారితోపాటు ముస్లిములున్నూ సంస్థానాధిపతులున్నూ కూడా కోరుతూనే వున్నారు. కానీవీరు పూర్ణస్వరాజ్యమునకు అంగీకరించడంలేదు; గనుక వీరికి కలిగిన సంశయాల నన్నిటినీ ముందుగా కాంగ్రెసువారు తొలగించవలెను" అని లండను టైమ్సుపత్రిక ప్రధాన వ్యాసంలో వ్రాసింది.

(రూటరు)

నిర్మాణ కార్యక్రమము

అహ్మదాబాదు నాయకుల యోచనలు

అహ్మదాబాదు, మార్చి 27:—

మహాత్ముడు తెలిపిన నిర్మాణ కార్యక్రమము కొనసాగించుటకు ఇక్కడి నాయకులు ఆలోచనలు సలుపుచున్నారు. ఇందుకుగాను జిల్లా నగర కాంగ్రెసు కమిటీలు సమావేశపరుపబడును. చర్కా ప్రచారము తీవ్రముగా కొనసాగగలదు స్వాతంత్ర్య ప్రమాణము పూర్తిగా ఆమోదించినవారి సభినూడ జరుగనున్నది. పూర్తిగా ఆమోదించినవారి సంఖ్య 400. పూర్తిగా ఆమోదించనివారి సంఖ్య 1000. (ఆ. ప్రె.)

బీడీనిప్పువల్ల బాణసంచా ప్రేలుడు

ఒకబాలుడు కాలిపోవుట

అహ్మదాబాదు, మార్చి 27:—

జామ్నగరు సమీపమున జంకాంబాలియాలో నొక బాణసంచా ఫ్యాక్టరీయందు బీడీ నిప్పువల్ల ప్రేలుడు సంభవించి శిక్షణములో ఆధవనమంతయు తగలబడెను. అమంటలో ఒకబాలుడు కాలిచనిపోయెను. (ఆ. ప్రె.)

యుద్ధలాభాల బిల్లు

స్టేటు కౌన్సిలు అంగీకారము

న్యూఢిల్లీ, మార్చి 27:—

యుద్ధలాభాల బిల్లును (ఎక్సెసు ప్రాఫిట్సు టాక్సు బిల్లు) ఆరు స్వల్పసవరణలజేసి స్టేటు కౌన్సిలు నేడు అంగీకరించెను. (ఆ. ప్రె.)

శత్రుపరాజయం

ఫ్రాన్సుప్రభుత్వ దృఢసంకల్పము

ప్రధాని రేనాడు బ్రాడ్‌కాస్టు ప్రకటన

ఫ్రాన్సు బ్రిటను సైనికుల విడదీయ జర్మనుల ప్రచారము

పారిసు, మార్చి 26:—

నూతనముగ ఏర్పడిన మంత్రివర్గపు యుద్ధాశయములను వివరించుచు ప్రధానమంత్రి రేనాడుగారు బ్రాడ్‌కాస్టు ద్వారా ఈ క్రింది ప్రకటన గావించిరి:—

శత్రువును పూర్తిగ ఓడగొట్టుటయే ఈ యుద్ధమున ఫ్రాన్సు ప్రజల ప్రధానోద్దేశమైయున్నది. ప్రభుత్వవర్గము మారినను ఈ ఉద్దేశము మారలేదు. నూతన మంత్రివర్గము అన్ని సమస్యలనుగురించి శ్రద్ధగ ఆలోచించి ఎట్టి కాలహరణము లేని విధమున చర్య తీసికొనెదరు. ఈ ఉద్దేశముతోనే 5 మందితో యుద్ధమంత్రివర్గ మేర్పరుపబడినది.

స్థిరమగు మంత్రివర్గము

ప్రభుత్వవర్గమునకు కేబినెటు సహకారము పూర్తిగ నుండరలయునను ఉద్దేశముతో నూతన మంత్రివర్గము ఏర్పరుపబడినది. ఈ సమయమున ఫ్రాన్సులో స్థిరమగు మంత్రివర్గము లేకనిదినము మంత్రివర్గము మారుచుండిన ప్రజాయత్త ప్రభుత్వవిధానము నిరుపయోగమైనట్లు ఫ్రాన్సులో ఋజువైనట్లు మన శత్రువులు ప్రచారము సలిపెదరు. మన ఐకమత్యము ఏనాడు క్షీణించిన ఆనాడే మన శత్రువులు యుద్ధకార్యమును తీవ్రముగ సాగించి విజయముగాంచ ప్రయత్నించెదరు.

బాల్కను రాజ్యములలో జర్మనిఎత్తులు

బాల్కనురాజ్యములలో తమ పలుకుబడిని వృద్ధిచేసికొని ఆర్థికవాణిజ్య విషయములందు తమ ఆధిక్యమును స్థిరపరచుకొనవాంఛలు ప్రయత్నించుచున్నారు. జర్మని అధిపత్యమును ఐరోపాఖండములో స్థాపించుటకై హిట్లరు తదేకదీక్షతో పని చేయుచున్నాడు. ఈ సమయమున శత్రువులను అన్నివిధముల నెదిరించి ఓడగొట్టుటయే ప్రభుత్వము యొక్కయు ప్రజలయొక్కయు ధర్మమైయున్నది. శాంతిసమయములందువలె ప్రజలు తమ తమ కార్యములందు నిమగ్నులైయుండుట దేశద్రోహ కార్యమగును. యుద్ధమున విజయము గాంచవలయునను దృఢసంకల్పముతో ఒక్కొక్క పౌరుడును తనధర్మమును నిర్వర్తింపవలసియున్నది. ప్రజా సంకల్పమును చీకాకుపరుప ప్రయత్నించు ద్రోహులు కఠిన శిక్షలకు గురియయ్యెదరు. మనమందరము అన్నిబాధలనోర్చి తదేక దీక్షతో ఈ సంగ్రామము సలిపిన తప్పక విజయము గాంచగలము.

నాడు-నేడు

న్యూయార్కు, మార్చి 26:—

అమెరికాలో బ్రిటిష్ కౌన్సులు జెనరలుగనున్న గాడ్రి హోగర్డుగారు శేటిదినము న్యూయార్కులో మాట్లాడుచు ఇట్లు చెప్పిరి:—

1915 సంవత్సరమున జరిగిన యుద్ధమునకును శేటిదినము జరుగుచున్న యుద్ధమునకును ఎట్టి సామ్యము లేదనియే చెప్పవచ్చును. 1915 సంవత్సరమున యుద్ధము సలుపుచున్న ఉభయపక్షములకు పరస్పరము ద్వేషము క్రోధము అధికముగ నుండెను. యుద్ధరంగములందు క్రూరమగు విధమున 1915 వ సంవత్సరమున యుద్ధము జరిగెను. ఇప్పుడు యుద్ధము ప్రారంభమై 6 నెలలైనను రక్తపాతమునకు ఉభయపక్షములు వెనుదీయుచున్నట్లు తోచుచున్నది. ద్వేషము క్రోధము కూడ అధికముగ కనుపడుటలేదు. మనమొక చైతన్య యుద్ధము సాగించుచున్నను స్థిరమగు శాంతిని స్థాపించు విషయమైకూడ ఆలోచనలు సలుపుచున్నాము. ఈ పరివర్తనము సంతోషము కలుగజేయుచున్నది.

యుద్ధ వార్తలు

పారిస్, మార్చి 26:—

పశ్చిమ యుద్ధరంగమున గస్తీ తిరుగుచున్న మిత్రమండలి సైనికులకు జర్మని సైనికులకు అచ్చటచ్చట సంఘర్షణములు జరిగినవని అధికార ప్రకటన గావింపబడినది. పశ్చిమ యుద్ధరంగమున కొన్ని ప్రదేశములందు ఫ్రాన్సు సైనికుల స్థానములను బ్రిటిషు సైనికులు తీసికొనిరని వార్తలు వచ్చినవి. వార్తలబట్టి దక్షిణమున శత్రుసైనికులు మిత్రమండలి కేంద్రమును ఎదరించిరనియు శత్రుసైనికులు ఓడగొట్టబడిరనియు ఒక అధికార ప్రకటన గావింపబడినది. శని ఆదివారముల రాత్రులలో మిత్రమండలి విమానములు జర్మని రాజ్యభాగములపై తిరిగినవని జర్మని అధికారులు అంగీకరించుచున్నారు.

జర్మనుల ప్రచారము

పారిస్, మార్చి 26:—

బ్రిటను, ఫ్రాన్సు సైనికులకు విభేదములను కలుగజేయవలయునను ఉద్దేశముతో బ్రిటనుపట్ల ద్వేషభావమును వ్యాపింపజేయుటకు జర్మనుల ప్రచారము సలుపుచున్నారు. నిన్నటిదినము హాయలస్ ప్రాంతమున ఒక నావను నాలుగు వైపుల బ్రిటను దూషణతోకూడిన వాక్యములు వ్రాయబడిన అట్టలుకట్టబడెను. ఫ్రాన్సు సైనికుల ఎదుట ముప్పువురు జర్మని నావికులు ఈ నావను నడిపిరి. ఈ నావ నడిమధ్యభాగమునకు రాగానే ఫ్రాన్సు సైనికులు తుపాకులను ప్రేల్చినావను ముంచివైచిరి.

నౌకా విఘాతములు

ఒక్క బ్రిటనునావకూడ మునిగిపోలేదు

కడచిన వారపు లాభనష్టములు-నావికాశాఖ ప్రకటన

బ్రిటనుకు నార్వే ఆక్షేపణ

లండను, మార్చి 26:—

బ్రిటను నావికాశాఖవారు ఈక్రింది ప్రకటన గావించుచున్నారు:—

కడచినవారములో ఒక్క బ్రిటిష్ నావగాని, ఫ్రాన్సునావగాని ముంచివేయబడలేదు. యుద్ధము ప్రారంభమైన పిమ్మట మిత్రమండలి నావలకు ఎట్టినష్టము కలుగనివారము ఇదియే. కడచిన వారమున శత్రువుల దృష్టి యంతయు తటస్థ రాజ్యముల నావలపై పడెనని తోచుచున్నది. 8 తటస్థ రాజ్యములనావలు ముంచివేయబడెను. వీటిలో 6 హాలండు నావలు. మిత్రమండలియుద్ధనావల సంరక్షణతో ప్రయాణమొనర్చిన తటస్థ రాజ్యముల నావలనుకూడ ఈ వారమున ఎట్టి అపాయము కలుగలేదు.

శత్రునావలకు కలిగిన నష్టము

ఈ వారమున రెండు జర్మని నావలను హాలండు సముద్రప్రాంత్యమున బ్రిటిషు సబ్ మరైనులు ముంచివేసినవి. ఈ 2 నావల నావికులలో ఎవ్వరు మరణించలేదని తెలియుచున్నది. యుద్ధము ప్రారంభమైన పిమ్మట మొత్తము 3 లక్షలటన్నుల ప్రమాణముగల జర్మనినావలు మునిగిపోయినవి. జర్మని వర్తకనావల నష్టపు దామాషా నూటికి 7½ గ నున్నది. మిత్రమండలి రాజ్యములనావలకు కలిగిన నష్టపు దామాషా నూటికి 2 చొప్పున యున్నది.

నార్వే ఆక్షేపణ

ఆస్లో, మార్చి 26:—

22 వ తేదిన నార్వేప్రాంత్యమున ప్రయాణమొనర్చుచున్న జర్మని నావను నిలుపుటకై బ్రిటిష్ యుద్ధనావ అధికారులు ఫిరంగి సుండ్లు ప్రేల్చినవియను, ఒక గుండు నార్వే రాజ్యభాగముపై పడెననియు, ఈవిధమున నార్వేతాటస్థ్యమును భంగపరచినందులకు నార్వేప్రభుత్వము వారు బ్రిటనుకు ఆక్షేపణ తెలిపిరనియు ఒక అధికార ప్రకటన గావింపబడినది.

అమెరికానావ వదలివేయబడుట

ఇస్తాంబులు, మార్చి 26:—

కొన్నివారముల క్రిందట అమెరికానుండి టర్కీకి ఇనుమును తీసికొనిపోవుచున్న ఎజ్జిబిటరు అను అమెరికానావను జిబ్రాల్టరుదగ్గ బ్రిటిషు అధికారులు అడ్డగించి నిర్బంధమునందుంచియుండిరి. నేడు ఈ నావవదలివేయబడెననియు, అమెరికానుండి టర్కీకి ఇనుమును తీసికొని పోవు నావలను ఇకమీద అడ్డగింపనట్లు బ్రిటిషు ప్రభుత్వమువారు టర్కీప్రభుత్వము వారికి మాటఇచ్చి నిరయు అంకారనుండి వార్త వచ్చినది.

టార్పెడోపై ఛేంబర్లేను చిత్రము

లండను, మార్చి 26:—

జర్మని నావికులు క్రొత్తరకపు టార్పెడోలను పయోగించుచున్నారు. ఈ టార్పెడోలలో ఎట్టి విశేషము లేదనియు, దానిపై గొడుగుతో సహా ఛేంబర్లేను చిత్రముమాత్రము వ్రాయబడినదనియు నావికాధికారులు చెప్పుచున్నారు.

రాయల్ ఓక్ బ్రిటనుచేరుట

లండను, మార్చి 26:—

రాయలుఓకు అను బ్రిటనుయుద్ధనావ 5 నెలల కాలము సముద్రమార్గముల సంరక్షణ కార్యమును జరిపి శేటిదినము బ్రిటనుకు తిరిగివచ్చినది. ఈ 5 నెలలలో పెక్కు జర్మని నావలను ఈ యుద్ధనావముందివైచెననియు, జర్మని నావలు విమానాలు ఎదిరించినను ఈ యుద్ధనావకు ఎట్టి కష్టము కలుగలేదనియు నావికాధికారులు ప్రకటించుచున్నారు. కొన్నిదినములు నావికులు విశ్రాంతి తీసికొనిన పిమ్మట పస్లయి తీసికొని ఆక్కరాయలు మరల ప్రయాణమగును.

డేనిషు నావ మునుగుట

13 గురు నావికులు మరణించిరి

కోపెనుహాగెను, మార్చి 26:—

డేనిషు నావ "బ్రిట్టా", (1146 టన్నులు) స్కాట్లందు ఉత్తర కోస్తా ప్రాంతమున మునిగినది. కెప్తానును, నలుగురు నావికులను మరొక డేనిషు నావ రక్షించినది. తక్కిన 13 మంది నావికులు చనిపోయిరి.

నేలనుతాకిన జర్మనునావ

సహాయము కోరుట

కోపెనుహాగెను, మార్చి 26:—

నేలనుతాకిన జర్మను నావ "ఆస్ ప్రూసను" కెప్తాను సాల్వేజినావ సహాయమును కోరనిశ్చయించినాడు. నిన్న పెక్కుమంది సామాను సముద్రములో త్రోసివేయబడినది. కాని, స్వశక్తితో స్టీమరును తిరిగి తేల్చుట అసాధ్యమైనది. నాలుగు వేలటన్నుల బొగ్గును తీసుకొనిపోవుచున్న "ఆస్ ప్రూసను" ప్రక్కన ఒక డేనిషు టార్పెడో బోటు నిలిచియున్నది. (రూటరు)

బ్రిటిష్ మంత్రివర్గమున మార్పులు

ఆపోజిషనునాయకులకు మంత్రివర్గమున స్థానము లివ్వబడునా?

లండను, మార్చి 26:—

బ్రిటిష్ మంత్రివర్గమున మార్పులు జరుగునని వదంతులు వ్యాపించియున్నవి, గాని గొప్ప మార్పులు జరుగుట అసంభవమని రూటరు రాజకీయవిలేఖరి తెలుపుచున్నాడు. మంత్రివర్గమున చేరవలయునని ఆపోజిషనునాయకులను ఛేంబర్లినుగారు ఆహ్వానించెదరని మరియొక వదంతి వ్యాపించినది. మంత్రిపదవులను అంగీకరింపకార్మిక నాయకులలో కొందరుండి సిద్ధముగనున్నను మంత్రిపదవుల నంగీకరింపకూడదని కడచిన కార్మిక పక్షపు మహాసభలో ఒక తీర్మానము గావింపబడినందున మరియొక మహాసభలో నిర్ణయము మారునంతవరకు కార్మిక పక్షమువారు మంత్రిపదవులను అంగీకరించుటకు వీలులేదు. అంతేకాక ప్రభుత్వమునందు చేరక ఆపోజిషను వర్గమునందే యుండిన యుద్ధకార్యనిర్వహణమునకు ఎక్కువ పక్షపాతి పలుపలవీలనని కార్మిక పక్షపు ప్రముఖులు అభిప్రాయపడుచున్నారు. మంత్రివర్గమున కార్మిక పక్షపునాయకులకు స్థానమివ్వబడిన లిబరలు పక్షమువారికికూడ కొన్నిస్థానములివ్వబడును. కాని యుద్ధపరిస్థితులు మారనంతకాలముమంత్రివర్గమున ఎట్టి గొప్పమార్పులకుగదలియే తోచుచున్నది. స్వల్పమగు మార్పులు జరిగిన జరగవచ్చును.

ఉత్తరదేశముల మైత్రి

స్వీడెను ప్రధాని రేడియో ఉపన్యాసము

సమష్టిరక్షణ యత్నములు చేయవచ్చును

స్టాకుహోం, మార్చి 26:—

"ఉత్తరదేశముల మైత్రి ఒడంబడికను కుదుర్చు విషయమై పరిశీలించుటలో సహకార మొనర్చుటకు" స్వీడెను సిద్ధముగా నున్నదని ఇనాళరాత్రి రేడియో ఉపన్యాసములో స్వీడిషు ప్రధాని హాన్సనుగారు తిరిగి ధ్రువపరచిరి. అయినా యథార్థస్థితికి తగిన విధాన ప్రజాప్రియభావములను పుట్టించుట ప్రమాదకరమని దృష్టికి తేవలసియున్నదని వారు చెప్పిరి. యుద్ధము జరిగినట్లయిన స్వీడెను ప్రత్యక్షముగా సైనికముగా తోడ్పడుట తీసుకొనునన్న ఆశపెట్టుకోకూడదని ఫిన్లాండుకు ఆక్టోబరు మధ్యలోనే స్వీడెను చెప్పియుండెనని ఆయన తెలిపెను. ఉత్తరదేశముల శాంతి స్వాతంత్ర్యములపై దాడి జరిగిన వాటిని రక్షించుకొనుటకు తప్ప, ఉత్తరదేశముల సంపత్తి మరియే యితర కార్యములకు వినియోగింపగలదన్న ఊహలను ఒక్కటే పారి పరిసమాప్తి నొందించుట అవసరమని ఆయనచెప్పెను. దేశంలో శాంతిదేశం కొరకు" అనే శీర్షికయే నార్డిక్ ప్రజలను సమకూర్చగలదు. జాతీయసమన్యాయముగనే సమష్టి రక్షణ నెట్లు ఏర్పాటు చేసుకొనవచ్చునని తాను చర్చింపవచ్చును. తన అభిప్రాయమును తెలుపు సంపూర్ణహక్కుతో, సమష్టినార్డిక్ కార్యమందు స్వీడెను సహకార మొనర్పగలదు. యుద్ధమున చొరకుండు స్వీడెను విధానమును స్వీడిషుప్రజలందరు ఆమోదించినది. పైగా హార్డికరాజ్యములు పరస్పరసైనిక ఒప్పందములను చేసికొని యుండలేదని జ్ఞాపకముంచుకొనవలెననిరి.

అరోరా బారియాలిసు

రేడియోలకు ప్రతిబంధకం

లండను, మార్చి 26:—

అరోరాబారియాలిసు (ఉత్తర ధృవం వైపు విపరీత కాంతిగల నక్షత్ర దర్శనము) కొంత ఆకర్షణ శక్తితో గూడ అనుపడుటచే కొద్ది దినముల నుండి ప్రపంచమంతట వాతావరణము తారుమారగుచుండెను. వైరులెసు, రేడియో యేర్పాటులు చెడినవి. దక్షిణమున బల్గేరియా ఇటలీలో బాలోనా వరకు యిట్టి చిహ్నము లనుపడెను. దక్షిణ ధ్రువప్రాంతమునగూడ యిట్లే జరిగి రేడియో యేర్పాటులు చెడినవి. సూర్య బింబమున మచ్చ లేదీనికి కారణమగుచున్నారు. (రూటరు)

జర్మనీలో ఏదీ భద్రముగాలేదు

మునిసిపలు స్టీముబోలరు దొంగిలింపబడుట

లండను, మార్చి 26:—

జర్మనీలో దీపాలు ఆర్పివేయుటవల్ల జరిగిన నేరములలో ఇటీవల ఒక మునిసిపలు స్టీము బోలరును దొంగిలించుట ఈ నేరవార్తను తెలుపుచూ, "ఈదినములలో జర్మనీలో ఏదీ భద్రముగాలేదు"అని గోరింపనేవానిగారి పత్రిక వ్రాయుచున్నది.

శ్రీ శ్రీ ట్వీడ్సుమూరు ప్రభువుగారు వీలు నామాలో ఒకే ప్రజాహితకార్యము పేర్కొనిరి తన గ్రంథాలయమునందు మంటుబోజు ప్రభువుని గూర్చి దెలుపు గ్రంథములన్ని స్కాటులండులో నున్న నేమనల లైబ్రరీకు పుస్తకాలనెని కోరినచో యిచ్చుచున్నారు. (రూటరు)

మిత్రమండలికి అమెరికా విమానముల సప్లయి

జర్మని వైమానికపు టుత్పత్తియే అమెరికా నిర్ణయమునకు కారణం

అమెరికాప్రభుత్వమునకు న్యూయార్కు హెరాల్డు హితము

వాషింగుటను, మార్చి 26:—

అమెరికా వైమానికశాఖవారు ఉపయోగించుచున్న విమానములకంటే విమానములనే మిత్రమండలి రాజ్యములకు సప్లయి చేసిన అమెరికా సైనిక రహస్యములను ఇతరులకు వెల్లడిచేసినట్లగునను అక్షేపణ ననుసరించి ఇటీవల కొన్నిదినముల కాలము విమానములసప్లయి ఏర్పాటులను అమెరికా ప్రభుత్వమువారు ఆపివేయుండిరి. పై అక్షేపణ పాటింపతగినది కానని నిర్ణయించి విమానముల సప్లయి యథాప్రకారము సాగవచ్చునని అమెరికా ప్రభుత్వమువారు నిన్నటిదినము ఉత్తరువులు ప్రకటించిరి. జర్మనిలో విమానముల ఉత్పత్తి విషయమై వచ్చినవార్తలవల్లనే అమెరికా ప్రభుత్వమువారి నిర్ణయము గావించుకొనిరని ఊహింపబడుచున్నది. జర్మనిలో ప్రస్తుతము నెలకు మూడువేల చొప్పున విమానములు నిర్మింపబడుచున్నవనియు, త్వరలోనే నెలకు 6 వేల విమానములను నిర్మించుటకు ఏర్పాటులు జరుగుచున్నవనియు బర్లిను నుండి వచ్చిన రహస్యవార్తలవల్ల తెలియుచున్నది. జర్మనుల వైమానికబలము ఈవిధమున అధికమగుచుండుటచే మిత్రమండలి వైమానికబలమును వృద్ధి చేయుటకు అన్ని విధముల సహాయపడుట అవసరమను ఉద్దేశముతో అమెరికా ప్రభుత్వమువా రిట్టి నిర్ణయము గావించుకొనిరని తెలియుచున్నది

న్యూయార్కు హెరాల్డు పత్రిక హితము

న్యూయార్కు, మార్చి 26:—

మిత్రమండలి రాజ్యములకు విమానములను సప్లయి చేయుటను గురించి న్యూయార్కు హెరాల్డు పత్రిక ఇట్లు వ్రాసినది:—

అమెరికావారు ఫిన్లండుకు ధనసహాయము పంపగిరి. ఆహారపదార్థములను విరివిగ సప్లయి చేసిరి. కాని వారికి అవసరమగు యుద్ధసామగ్రిని మాత్రము పంపలేదు. ఈ విధానమువల్ల కలిగిన ఫలితము అందరికి తెలిసియే యున్నది. ఈ అనుభవము జరిగినపిమ్మటకూడ మిత్రమండలి రాజ్యములకు అవసరమగు యుద్ధసామగ్రిని సప్లయిచేయుచు విషయమై మీన మేషములను లెక్కపెట్టుట విపరీతముగనుండును. అమెరికా సైనిక రహస్యములను ఒహీరంగపరుపకూడదనుకారణముపై మిత్రమండలిరాజ్యములకు విమానములను సప్లయిచేయకూడదనుట వింతవాదమని చెప్పవలెను. ఈ తరములో బ్రిటను ఫ్రాన్సులతో మనము యుద్ధము చేయవలసినట్టిపరిస్థితు లేర్పడుట అసంభవము. కావున ఇట్టి కుశంకలతో కాలముగడుపక బ్రిటను ఫ్రాన్సులకు సహకారమున సహాయపడుట అవసరమని సూచించుచున్నాము.

15 కోట్ల పౌనులకు ఆర్డర్లు

న్యూయార్కు, మార్చి 26:—

అమెరికాలో యుద్ధ సామగ్రి కొనుటకై పంపబడిన బ్రిటను ఫ్రాన్సు ప్రతినిధులలో కొకరను సర్ లూయీచీల్ గారు శేటిదినమున్యూయార్కులో ఎక్సుపోర్టు కంపెనీ లొనగిన విందునందు మాట్లాడుచు మిత్రమండలి రాజ్యములు ఇంతవరకు 15 కోట్ల పౌనుల విలువగల సరకుల సప్లయి అమెరికా పారిశ్రామికులకు ఆర్డర్లు ఇచ్చియున్నారనియు, సప్లయిల విషయమై అమెరికా పారిశ్రామికులు ప్రకటించుచున్న సహకారభావమును ప్రశంసింపవలసి యున్నదనియు, మిత్రమండలి రాజ్యముల అవసరమునుబట్టి ఎక్కువలాభములను పొంది అమెరికావారు వీమాత్రము ప్రయత్నించుటలేదనియు చెప్పిరి.

జర్మను టార్పెడో-మందుగని

క్రొత్త రకముదానిని బ్రిటిషువారు పరీక్షించుట

దీపపు నావల రక్షణకు క్రొత్తపద్ధతి

లండను, మార్చి 26:—

బ్రిస్టింగ్టను వద్ద కొట్టుకొని వచ్చిన ఒక క్రొత్త రకము జర్మను టార్పెడోను ఆక్మిరాల్టీ ఉద్యోగులు పరీక్షించుచున్నారు. అది పన్నెండు అడుగులు పొడుగు ఉన్నది. కొంత నీలిరంగు కలది. ఒకవారముక్రింద హాంకిలు బాంబరు ఒకటి దానిని వేసినదనుకొనుచున్నారు.

ఈ టార్పెడోకు రెండు ప్రాణాలున్నవని అనుకొనుచున్నారు. అది టార్పెడోగా పని చేయకపోయినచో, మునుగనియనుచున్నది

దీపపు నావల రక్షణ

దీపపు నావలపై ఇటీవల జర్మనులుతీసినబాడిక పరిణామైన జవాబును ఇప్పుడు బ్రిటిషువారా నిపుణులు తయారుచేసినారు ఇకముందు జర్మను బాంబర్లు వాటిపై దెబ్బతీయకుచ్చుగాని ఆపని మహాకష్టముగానుండగలదు. నావికుల ప్రాణములకు ఉపద్రవము తక్కువగా నుండగలదు. ఈ క్రొత్త దీపపు నావ ఒకటి ప్రదర్శింపబడుచున్నది.

న్యూజీలాండు ప్రధాని మరణము

వెల్లింగ్టన్, మార్చి 26:—

కొన్నిదినములనుండి అస్వస్థతగనున్న న్యూజీలాండు ప్రధానమంత్రి సాలేజీగారు శేటిదినము మరణించిరి. వీరు ఒక చిన్నకర్షకుని కుటుంబమున జనించి, 14 వ సంవత్సరమువందే నడువుమాని ఒకపుస్తకములో పనిచేయ ప్రారంభించిరి. ఈవిధమున జీవితమును ప్రారంభించిన వీరు తుదకు న్యూజీలాండు ప్రధానమంత్రియైరి. బ్రిటను న్యూజీలాండు స్నేహసంబంధమును వృద్ధిచేయు విషయమై గొప్ప ఉత్సాహముగలవారు. కడచిన యుద్ధమునగూడా బ్రిటనుకు సహాయము పంపుటకయి న్యూజీలాండులో ఏర్పడిన సంస్థలో ముఖ్యులుగ నుండిరి ఈయుద్ధమున వీరపుట్టుదలఫలితముగ న్యూజీలాండు సైనికులు ఐరోపాయుద్ధరంగములకు పంపబడిరి.

పోలాండు అనాథలకు భారతీయుల సహాయము

బొంబాయి, మార్చి 26:—

పోలాండు అనాథలకు సహాయము పంపుటకై బొంబాయిలో స్థాపింపబడినవారు పోలాండు సహాయనిధి అధికారులు ఉడుపులు కంబళ్లు, పడకగుడ్డలు సిగరెట్లు మున్నగువాటిని ప్రోగుచేసి పోలాండు అనాథలకు పంపుచున్నారు. కడచిన వారము 1700 ఉడుపులు 2 చేళ్ల దుప్పట్లు, 7 చేళ్ల కంబళ్లు 25 వేల సిగరెట్లు బొంబాయి నుండి మార్సెల్సుకు పంపబడినవి. స్టీమరుకంపెనీలు ఈ సరకులను ఉచితముగ తీసికొని పోయినవియు, పోలాండు అనాథలకు సహాయము అందజేయుచున్న కేంద్రసంస్థలకు ఈ సరకులన్నియు పంపబడునని బొంబాయియందలి పోలాండు సహాయనిధి అధికారులు ప్రకటించుచున్నారు.

రోములో హంగేరి ప్రధాని

ముసోలినితో సంభాషించుట

రోము, మార్చి 23:—

హంగేరి ప్రధాని కౌంటు పెలికిగారు శేటిదినము ముసోలినితో సంభాషించిరి. ఇతర మిత్రరాజ్యములతో బాల్కను రాజ్యములందు శాంతిని సంరక్షించు విషయమై ఉభయులకు ఏకాభిప్రాయము కుదిరినదనియు, ఈవిషయమై వివరములు నిర్ణయించుటకు ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుకొన ఉభయులు అంగీకరించిరని ఒక అధికార ప్రకటన గావింపబడినది.

ట్రిబ్యూను పత్రికా ప్రతినిధితో కౌంటు పెలికిగారు మాట్లాడుచు ఈ సంభాషణలవల్ల మధ్య ఐరోపా రాజకీయములందు గొప్ప మార్పులు జరుగునని తలచుట పొరపాటనిరి.

చైనాయుద్ధము

జపానుసేనలకు అపజయము

చుంకింగు, మార్చి 26:—

పశ్చిమదిశలలో పన్నెండవ ఉత్తరమున నున్న పూయాను నగరమును జపానుసైనికులు స్వాధీనపరచుకొనిరి. చైనాసైనికులు ఈనగరమును మరల స్వాధీనపరచుకొనిరనియు, ఈనగరమునందలి జపానుసైనికులు 40 మైళ్ల దూరమునకు తరిమివేయబడిరనియు చైనా సైనికాధికారులు ప్రకటించుచున్నారు.

సమ్మరువెల్సు ఉదంతం

అమెరికా అధ్యక్షుడు త్వరలో ప్రకటించును

న్యూయార్కు, మార్చి 26:—

అధ్యక్షుడు రూజ్వెల్టుగారుత్వరలో సమ్మరువెల్సుగారి యూరపు సంచారముకూర్చి ప్రకటన గావించునని న్యూయార్కుటైమ్సు వాషింగుటను విలేఖరి దెలుపుచున్నాడు. వెల్సు సంధికుదుర్చుటకు పోయెనన్న ఆనుమానం పీరిప్రకటన తొలగించునియు, యిందువలన యుద్ధంముగియునని గాని, అమెరికా జోక్యంకలిగించుకొని రాజీకి కృషిచేసెందనిగాని అనుకోడం పొరబాటని తెలియగలదనియు అనుకొనుచున్నారు.

గ్రీసు స్వాతంత్ర్య దినోత్సవం

ఏథెన్సు, మార్చి 25:—

గ్రీసు దేశమందంతటను నేడు స్వాతంత్ర్య దినోత్సవం జరుపబడెను. ప్రస్తుత పరిస్థితులలో యీ వుత్సవం జరుపుట ప్రత్యేక ప్రాముఖ్యత కలిగియున్నదని పత్రికలు వ్రాయుచున్నవి. గ్రీసు తన దేశ స్వాతంత్ర్యమును కాపాడుకొనుటకు శక్తి కలిగియున్నదనియు, బాల్కను ఒడంబడికనను సరించుచు శాంతంగా నుండగలదనియు వ్రాసినవి. జనరలు మెటక్సాసుగారు తెలిపినట్లు, గౌరవప్రదమును దేశ సాంప్రదాయాలు కనుగుణ్యమయినటువంటి శాంతి కోరుచున్నారు.

రాజుగారును, జనరలు మెటక్సాసుగారును ఏథెన్సు నగరమునందు సైన్యమును పరిశీలించిరి.

ఐరోపా సంగ్రామములతో ఆస్ట్రేలియాకుజోక్యము లేదు

న్యూసౌతువెల్సు కార్మిక మహాసభ తీర్మానము

మెల్బోర్నను, మార్చి 26:—

ఆస్ట్రేలియాలోని న్యూసౌతువేల్సు రాష్ట్రపు కార్మికపక్షపు మహాసభ ఈస్టరు సెలవులలో జరిగినది. ఐరోపాఖండమున జరుగు యుద్ధములతో ఆస్ట్రేలియాప్రజలకెట్టి సంబంధములేదనియు, ఇతరరాజ్యములపై యుద్ధమునకు గడంగుట ఇతర యుద్ధములందు ఆస్ట్రేలియా పాల్గొనుట కార్మిక పక్షమువారికి అసమ్మతమను కార్యమనియు ఈ మహాసభలో ఒకతీర్మానము గావింపబడెను.

ఆస్ట్రేలియా ప్రధానమంత్రి మెంజిస్ గారు ఈ తీర్మానమును ఖండించుచు ఆస్ట్రేలియా కార్మికపక్షమువారి విపరీత ధోరణిగురించి మంత్రివర్గమువారు ఆలోచించెదరని ఒకప్రకటన గావించిరి.

బ్రిటనుతో కలసియుండుట ఆస్ట్రేలియా ధర్మమని ఆస్ట్రేలియా కార్మిక మహాసభవారు యుద్ధము ప్రారంభము కాగానే ఒక తీర్మానము గావించిరనియు, ఆస్ట్రేలియాలో కార్మిక పక్షమునకు చేరినవారందరు ఈ తీర్మానము ననుసరించి బద్ధులనియు ఆ నిర్ణయమును రాష్ట్రీయ కార్మికసంఘములు మార్చజాలవనియు ఆస్ట్రేలియా కార్మికపక్షపు నాయకుడు కర్టిను గారొక ప్రకటన గావించిరి.

సూర్యునిమచ్చలవలన కల్లోలము

రేడియో, కేబిలు సరిగా నడువకుండుట

(రూటరు)

లండను, మార్చి 26:—

సూర్యుని మచ్చలవలన కలిగినవని అనుకొనుచున్న ఆకర్షణ తుపానులు గత కొద్దిదినములలో రేడియో కేబిలుప్రసారములను గగ్గోలుపరచినవి. వచ్చినవార్తలబట్టి, యునైటెడ్ స్టేట్సు అతితీవ్రముగా బాధపడినది. ఆదివారమునాడు అయిదు ఘంటలసేపు యూరపుతో దక్షిణ అమెరికాతో సంబంధము తెగిపోయినది. దేశములోని దూరపు టెలిఫోన్, విమానరేవు, రైల్వే, టెలిప్రింటరు సర్కూట్లు చెడిపోయినవి.

సూర్యుని మచ్చలు ఇంతకంటె ఎక్కువ కల్లోలము కలిగించుట తమకు జ్ఞాపకము లేదనియునైటెడుస్టేట్సులోని హెయిడెను ప్లానియాటారియం జ్యోతిషియరు హ్యూబెరు విలియం, హెచ్. బార్డ్సుగారు, రన్నారు సూర్యునిమీదగాలి వానవంటి తుపానులనుండి ఈతుపానులు పుట్టినవని ఆయన వివరించెను. దూరదర్శినిద్వారా ఇవి పెద్ద మచ్చలుగా కనపడినవి. ఆదివారమునాడు సూర్యుని ముఖము మధ్యను ఆటువంటివి ఏడు మచ్చలు కనపడినవి.

రూటరువారి రేడియో ఏర్పాట్లతో సహా బ్రిటను యొక్క సముద్రాంతరరేడియో, కేబిలు ఏర్పాట్లు అదేవిధముగ బాధపడినవి. అది జరగడం ఆకస్మికముగానైనా, అది ఉన్నకాలము ఏమంత గొప్పదికాదని అంటారు. శనివారంనాటి రాత్రి బ్రిటన్సు రాయల్ అబ్జర్వేటరీలోని యంత్రములు ఆకస్మికముగా దెబ్బతిన్నవనిన్ని, ఇది ప్రపంచవ్యాప్తమయిన ఆకర్షణ తుపానుకు నాందిగా నుండెననిన్ని రాజసిద్ధాంతి స్పెన్సరు జోన్సుగారు తెలిపిరి.

ఆకర్షణ తుపానులతో మామూలుగా సూర్యుని మచ్చలు కలిపి చెప్పబడుచున్నా, అని ఒక్కటే ఇందుకు కారకములని చెప్పజాలరు. అని కూడ వారనిరి.

ఆకర్షణ కల్లోలము ఇప్పుడు ఉగ్రత తగ్గినదని నమ్మకము.

రుమేనియా రూటరు విలేఖరిని వెళ్లుమనుట

విచారణకు మరొక విలేఖరిని పంపుట

లండను, మార్చి 26:—

మార్చి 23 న బుకారెస్టులోనున్న రూటరు ప్రత్యేక విలేఖరిని రుమేనియానుండి వెళ్లుమనుట సరించి పూర్తిగా విచారణచేయుటకు రూటరువారు సోఫియాలో నున్న తమ విలేఖరిని బుకారెస్టుకు పంపినారు. ఈలోగా, అతనిని వెళ్లుమనట న్యాయమని రూటరువారు ఒప్పుకొనుటలేదు. దానిపై ఏవిధముగ వ్యాఖ్యలు చేయుటయు అనవసరము. (రూటరు)

టెలికీగారి రోము సంభాషణలు

మామూలు సంగతేయట

బుడాపెస్టు, మార్చి 27:—

టెలికీప్రభువుగారు రోముకువెళ్లి నాట్లాడుట ఉభయదేశములు అనుష్ఠించేసమస్త "నిర్మాణాత్మక శాంతి విధానము" సురించి బదులువెళ్లుటయేతప్ప మరేమీ లేదని హంగేరియను ప్రభుత్వపత్రిక "పెస్టరు లాయిడు" ఒక ప్రకటనను ప్రచురించుచున్నది. (రూటరు)

పట్టుపరిశ్రమ రక్షణ

మరి రెండు సంవత్సరముల వరకు సాగించునిర్ణయము

టారిఫ్‌బోర్డు సిఫారసుల ప్రకటన

(అ. ప్రె.)

న్యూఢిల్లీ, మార్చి 26:— భారతదేశ పట్టుపరిశ్రమకు రక్షణ మరి 5 సంవత్సరములు పొడిగించుట, ముడిపట్టు, పట్టు బట్టలకు, కాయలువైనీసుచేస్టుసిల్కు, కృత్రిమ పట్టు, సిల్కుకలపటములు అడిగాగల అన్నింటిపై దిగుమతి సుంకమును అన్నివంకలా హెచ్చించుట-ఇవి పట్టుపరిశ్రమనురించి విచారించుటకు నియమింపబడిన టారిఫ్‌బోర్డులో ఎక్కువమంది, అవగా, ఫజల్‌రహీంతుల్లా, యస్. జె. కాటన్‌గార్లు 1938 లో సంతకము చేసి యిచ్చిన నివేదికలో సిఫారసు చేయబడినవి. ఆ నివేదిక ఇవాళ ప్రకటింపబడినది.

రెండు సంవత్సరములకు రక్షణ అని ప్రభుత్వము నిర్ణయించుట

పట్టు, పట్టువస్తువుల మీద ఉన్న రక్షణ సుంకమును మరి రెండు సంవత్సరములకు పొడిగించు బిల్లును మార్చి 21 వ తేదీన అసెంబ్లీలో ప్రవేశపెట్టుచూ, టారిఫ్‌బోర్డు నివేదికను పరిశీలించుట గత సంవత్సరము ప్రారంభింపబడినది, గాని "యుద్ధస్థితులవల్ల, పట్టు, పట్టువస్తువుల ధరలు టారిఫ్‌బోర్డువారి సిఫారసులను తృప్తిపరచునంగా పెరిగినవి. ఇప్పుడు ండే అనియచ్చియ స్థితిలో దీర్ఘకాలవిధానమును నిర్ణయించుట ప్రభుత్వమునకు అసాధ్యముగా నున్నది" అని ఇండియా ప్రభుత్వమువారు వివరించియుండిరి.

టారిఫ్‌బోర్డు సిఫారసులు

టారిఫ్ బోర్డువారు ఈ క్రింది విధముగా సిఫారసు చేసిరి:—స్టేపిలు దారము నూలు పై సుంకమును ధరలో నూటికి 25 వంతు నుండి 100 కి 25 వంతులు లేక పౌనుకు 0.8-0 లకు (ఏది యెక్కువైతే అది) హెచ్చించుట దిగుమతి చేయబడిన ముడిపట్టు, దిగుమతి చేయబడిన కాయలు, వైనా హేస్టుసిల్కుపై సుంకమును ప్రతిపౌనుకు గా 2-4-0 లకు హెచ్చించుట, పట్టుబట్టలపై పౌనుకు 8 అణాలచొప్పున హెచ్చించుట, పట్టు వలపై సుంకము తక్కిన పట్టువస్తువులపై సుంకము ఎంతో అంతేవేయుట, కృత్రిమపట్టునూలు సుంకము హెచ్చుపడును. ప్రతిబట్టల పరిశ్రమయొక్క అవసరముల కనుగుణ్యముగా కృత్రిమ పట్టుబట్టలపై సుంకము సరిచేయుచుండవలెను. పట్టుకలపటము వస్తువులలో నూటికి 10 వంతులు పట్టును, నూటికి 50 వంతులకుపైగా కృత్రిమ పట్టుగలవాటిపై సుంకము పౌనుకు అయిఆణాలు హెచ్చించవలెను. నూటికి 10 వంతు పట్టు, నూటికి 50 వంతులు తక్కువ కృత్రిమపట్టు గల వాటిపై సుంకము ధరలో నూటికి 10 వంతు లేక, నాలుగణాలు (కృత్రిమ పట్టు నూటికి 10 వ వంతునుపైనన్నచో) హెచ్చించవలెను. నూటికి 10 వ వంతుకు తక్కువ కృత్రిమపట్టు ఉన్నచో సుంకము నూటికి 10 వ వంతు హెచ్చింపవలెను. పట్టునూలుపై పౌనుకు రూ 3-14-0 లు స్పెసిఫిక్ సుంకము విధించవలెను. వడికిన పట్టునూలు వైన, నాయిల్సునుండి తీయబడిన నూలుపై సుంకము మార్చకుండా ఉండవలెను.

సామ్రాజ్యపట్టు కృషిసంఘనిర్మాణము మార్చవలెను. ప్రభుత్వపుగ్రాంటు మూడులక్షలకు హెచ్చించవలెను. పట్టుచేనేతపరిశ్రమకు ప్రత్యేకముగ గ్రాంటు చేయవసరంలేదు. ఇప్పుడు భారతదేశపట్టుకున్న పాగ్రాజ్యగౌరవము ఉంచవలెను. పాధ్యమయిన విస్తరింపజేయవలెను.

వివిధసంగతులు

బర్మాకు ధూమిమీదు అక్కడినుండి సముద్రమునుమీదు వస్త్రేవారట్టుపై సుంకము విధించుట చేసేవిషయము ఆలోచించవలసినదనిమూడ బోర్డులోని అధికసంఖ్యాకులు తెలుపుచున్నారు. ఎర్రపట్టుపురుగునుపాకుటను ఇంకా ఎక్కువచేయుట నగురించి పరిశోధింపవలెను. పట్టు ఉత్పత్తి గురించి స్థానికప్రభుత్వములు, సంస్థానములు ఉంచే తోడ్పాటులవారి పరీక్షించి, సాధ్యమైనచోట్ల బాగుచేయవలెను. పడుపను ఎక్కువ సమర్థవంతము కలుండ జేయుటకు గాను దిగుమతి చేయబడు ముడిపట్టు ధరలను గమనిస్తూ ఉండవలెను. ప్రత్యేకముగాగాని, పరోక్షముగాగాని, దిగుమతి పన్నుపట్టుకల్ల ముడిపట్టును కొనవలసిన పరిస్థితి ఇప్పుడు కలుగలేదు.

ఆంకిల్సేరియాగారి విరుద్ధాభిప్రాయము

బోర్డులో సూడవసభ్యుడైన ఎస్. యస్. ఆంకిల్సేరియాగారు తమ అల్పసంఖ్యాక నివేదికలో, విదేశపట్టుపైరక్షణసుంకముల హెచ్చించుటలు హెచ్చించుట పట్టుపరిశ్రమను బాగు చేయుటకు ఉత్తమమార్గమున అధికసంఖ్యాకుల అభిప్రాయమును తాము అంగీకరించుటలేదని తెలిపిరి. "అంగుళవారుగా పోనేవారి కొనుగోలుశక్తి తగ్గుటకల్లన, పట్టు ప్రత్యామ్నాయములపోటీ తీవ్రముగా నుండుటవల్లను పోరిణఉద్యోగాన్ని పెంపొందుచున్నచోట ఉత్తమమార్గము ఇప్పుడున్న సుంకములను తగ్గించి ఇండియాలోని పట్టుధరను తగ్గించుటయని నేను అభిప్రాయపడుచున్నాను. మాకు గోడిన పత్రికలబట్టి పరిశీలనలోనున్న అయిదు సంవత్సరములలో పట్టుపరిశ్రమ క్షీణించినదని పాడిపరిశ్రమ యజమానులు అభిప్రాయపడుచున్నారు. కాని, ఈ అయిదేండ్లలో, ప్రపంచమాంద్యమువలన అన్ని పరిశ్రమలు ముఖ్యముగా లాభదాయకమైన పరిశ్రమను, ప్రపంచమం దంతటా దెబ్బతగిలినా, భారతదేశ పట్టుపరిశ్రమ ఒక్క జపాను పరిశ్రమతో తప్ప ఇతర ఏ దేశపుపట్టుపరిశ్రమతోగాని పోల్చదగినంత జీవమును ప్రదర్శించినది. ఉత్పత్తి ధరలు అమ్మకం ధరలవిషయమున మీ తీర్మానములు అఖిలభారతపద్ధతిగ నుండవలెనని నా సహోద్యోగులు అభిప్రాయపడుచున్నారు. వివిధచోట్ల వివిధవిధములుగ ఉత్పత్తి చేయబడుచున్నది గాబట్టి ఆవిధంగా లెక్కవేయుట పొగపాటని నేనంటాను. ఇంకా, ఈ పరిశ్రమకుగల చిక్కులు విదేశపట్టువస్తువుల పోటీవలనగాగా, జపానులో సహా పట్టుప్రత్యామ్నాయ వస్తువుల పోటీ, కొనుగోలు శక్తి తగ్గుటవలన కలిగినవి నేను భావిస్తూ, దిగుమతి సుంకముల హెచ్చించుట మేలుచేయదు, నేతగానికి ప్రత్యక్షంగా హాని చేస్తుందని నేను అభిప్రాయపడుచున్నాను. గాని నా సహోద్యోగులు మరొకవిధంగా భావించి, సుంకములు తగ్గించవలెనని గాక హెచ్చించవలెననుచున్నారు. మరిన్నీ, పరిశ్రమకు కావలసినది టారిఫ్ రక్షణకాదు, ఇంటాబయటా పెద్దమార్కెటు అని నా అభిప్రాయము. ఇది పరిశ్రమను బాగా నిర్మించి ఉత్పత్తి ధరలు తగ్గించి, వస్తువును మేలుచేయుటవల్ల నే సాధ్యమగును. ప్రస్తుత సందర్భములలో టారిఫ్ రక్షణ అవసరముకాదు, సాధ్యముకాదు, పరిశ్రమయొక్క నేతగాని క్షేమమును చూస్తే మంచిది, కోరదగినదిగాదు అని నా భావము".

ముడిపట్టుగురించి అధికసంఖ్యాకుల భావము

టారిఫ్‌బోర్డులోని అధికసంఖ్యాకులు ఇట్లు చెప్పుచున్నారు:—

"ముడిపట్టును తక్షణమే వినియోగించేదిచేనేతవారు, పట్టుమిల్లులును నేతముడివస్తువుపైసుంకములభారమును బట్టలు కొనేవారిపై ఆఖరుకు నెట్టవచ్చునని మాఅభిప్రాయము ఈవరకే తెలిపియున్నాము. వీరివారు అప్పుడప్పుడు పట్టు కొనవచ్చును. వారు అధికధరభారముగా నుండుగకములుకొంటారు. మాండ్యము ప్రారంభమైన 1929 లో ఇప్పుడు పట్టుబట్టలధర తక్కువగా నున్నది. రక్షణసుంకములుచేర్చినా, కొనేవారి స్థితి పూర్వముకన్న బాగుండును. పైగా వినిమయదారునిపై భారమును వేయుట, దాని ఉద్దేశము పూర్తిగాక ముందు తొలగించుటను మేము సమానదృష్టితో ఊహించుచున్నాము.

"1936 లో జపానునుండి దిగుమతి చేయబడిన పట్టువల్ల అన్యాయపోటీ జరిగినదనిన్నీ, ఇప్పటి తక్కువ ధరలు వైనాలోని అసాధారణ స్థితివల్ల కలిగినవనిన్నీ, జపానుప్రభుత్వముచేతిలో పట్టుసరుకు గడ్డకట్టి నిలిచియుండుటవల్ల ఎప్పుడైనా అన్యాయమైన పోటీ రాగలదనిన్నీ మేము చూపించియున్నాము. అన్యాయపోటీ ఫలితమును రక్షణసుంకములు పూర్తిగా తీసివేయజాలవు. కాని తగ్గించగలవనుట నిస్సంశయము. ఫిక్కలు కమిటీవారు రక్షణకు నియమించిన మూడు ముఖ్యపరతులను భారతదేశ ముడిపట్టుపరిశ్రమ తృప్తిపరుస్తున్నదని మనము చూచియున్నాము. ముడిపట్టు ముడిపట్టువస్తువుల ఆక్షేపణ అతిక్రమింపరానివిగాగాను. అందువల్ల 1938 లో ఈ పరిశ్రమకిచ్చిన రక్షణ మరికొంతకాలము ఇవ్వవలసినదని మేము సిఫారసు చేస్తున్నాము. పై అధ్యాయములో ఎంతవరకు రక్షణ, ఎంతకాలము రక్షణ అవసరమో పరిశీలిస్తాము. ఆనిర్ణయ మొనర్చుటలో పరిశ్రమాభివృద్ధితోపాటు వినిమయదారునిపై విధిలేనిభారము సాధ్యమైనంతతక్కువగానుండవలెనన్న మన ఫిక్కలు కమిషనువారి సిఫారసు మేము జ్ఞప్తియందుంచుకొన్నాము.

ఒక యేనుగ ముగ్గురిని చంపివేయుట

ఒక యువకునిమీద పగతీర్చుకొనుట

ఫోల్పూరు, మార్చి 26:— రాజపుత్రస్థానంలో అజ్జయిపురు అనే పట్టణంలో నిన్నటిదోజున పెళ్లి పూరేగింపు జరుగుచూ ఉంది. ఆపూరేగింపులోనున్న ఒక యేనుగకు ఆవాంతరంగా ఉద్రేకం కలిగి 14 యేళ్ల వయసుగల ఒక బాలుని మరియిద్దరిని తన కాళ్లతో తొక్కి సంహరించింది. నాలుగురోజుల క్రితం ఆయేనుగ అవిధి పుట్టనివెళుతూ వుంటే నిన్న చంపివేయబడిన పిల్లవాడు యేనుగను చాలా బాధపెట్టాడు ఏనుగులకు జ్ఞాపకశక్తి విస్తారంగా వుంటుంది. నిన్న ఆ పిల్లవాడు కనబడగానే యేనుగ వాడున్న వంకకు జయలుదేరింది. వానిని చంపివేసి పగతీర్చుకుంది. ఈ గడ్డలలో మరి యిద్దరుకూడా నలిగి చనిపోయారు. అని ఆయేనుగను వడిపే మావటివాడు నెప్పాడు. (అ. ప్రె)

నేటి ప్రత్తిధర

బొంబాయి, మార్చి 27:— బొంబాయి ప్రత్తి మార్కెటులలో నేటి మధ్యాహ్నము 2-30 గంటకు ప్రత్తిధర లీక్రింది విధముగా నున్నవి:—

బ్రోచ్	ఏప్రిల్-మే	1940	248-0 0
ఉప్రా	మే		249 0 0
	జూలై		227-8-0
బెంగాలు	మే		232 0 0
	జూలై		192-8-0
బ్రోచ్	(జూలై-ఆగస్టు)		194-0-0

వేసవి ముసుళ్లు

భీమవరం, మార్చి 26:— నేటికి మూడు దినములుగా ఆరంభించిన చినుకులు, చివరికి పెద్దవానగా మారి నిన్నటిదినం సుమారు 2 గంటకు వరకు కురిసినది. ఇంకా మేఘముల సంచారము మూమూలుగానే ఉన్నది. మధ్య మధ్య ఆకాశం అంతా మేఘమయం అయిపోయి, చీకటిగా గాఢాంధకారమైపోతూవుంది. ఈ వర్షధాటి పస్యాలకు చాల నష్టమని రైతులు చాల ఆందోళనపడుతున్నారు. అదీగాక, నూతన గృహనిర్మాతలకీ, ఇతర మరమ్మతులు చేసుకొనేవారికి, విపరీతనష్టాన్ని కలిగించింది. (స్వ. వి.)

నరసాపురం

మార్చి 26:— నిన్నను రోజు అంతయు మబ్బుక్రమ్మి సాయంత్రం వాన కొంచెము పడినది. ఇవాళ కూడా అప్పుడప్పుడు మబ్బుక్రమ్మి జల్లువాన పడుచున్నది. (స్వ. వి.)

అవనిగడ్డ

మార్చి 26:—పగలు 10 గంటలకు సాయంత్రం 4 గంటవరకు షుమారు 1 2దు క్కుల వర్షము కురిసినది. రాళ్లు పడినవి. పొగాకు కుకు తీవ్రనష్టము. మార్చి నెలలో యింతపెద్ద వర్షము 10 యేళ్లనుండి యెప్పుడు కురియలేదని తెలియుచున్నది. (స్వ. వి.)

కొవ్వూరు

మార్చి 26:—నేటికి వారము దినములనుండియు వర్షములు విధి విరామము లేకుండా కురియుచున్నవి. మొన్న, నిన్న, నేడు ఆకసమంతయు కారు మేఘములతో నిండి కుంభపోత పోయుచున్నది. మామిడితోటలకు అపారనష్టము కలిగినదని రైతులనుచున్నారు. (స్వ. వి.)

పెదకల్లేపల్లి

మార్చి 26:—రెండు దినములనుండి అధికవర్షము, పెద్దగాలితో పాటు కురియుచున్నది. పొలములన్నియు నీటితో నిండిపోయినవి. పిడుగులుకూడ నాలుగైదు యీ ప్రాంతములలో పడినవి. కాని ప్రాణహాని యెవ్వరికిన్నీ జరుగలేదు. (ఒ. వి.)

వాతావరణస్థితి

1940-వ సం॥ మార్చినెల 27-వ తేది బుధవారము ఉదయము 8 గంటలు

పట్టణములు	అత్యధికోష్ణము	అత్యల్పోష్ణము	గత 24 గంటలలో వర్షము	సమం. 1-వ తేదీనుండి వర్షము శాతము	మామూలు కన్న ఎక్కువ, తక్కువ
గోపాలపూరు	86	76	0	7.0	+0.8
విశాఖపట్టణము	87	79	0	5.7	—0.4
కాకినాడ	88	75	—	10.6	+8.4
మచిలీపట్టణము	87	78	0.1	8.9	+1.5
కర్నూలు	100	69	0	3.7	+1.7
బళ్లారి	98	75	0	1.6	—1 2
కడప	108	78	0	4.3	—1.0
నెల్లూరు	99	78	0	14.0	—2.4
కడలూరు	89	80	0	22 8	—2.7
వెల్లూరు	97	78	0	11.1	—0.5
సేలము	96	77	0.2	6.8	+1.1
కోయంబత్తూరు	93	71	0	4 3	—2.0
తిరుచినాపల్లి	98	79	0	19.3	+9.5
నాగపట్టణము	88	80	0	25.7	—6.0
మధురై	96	81	0	5.9	—2.2
పాంబన్	89	80	0	21.3	—1.6
పాలంకోట	0	0	0.1	8.3	—6.2
తిరువేంద్రము	88	78	0	18.6	+7.0
కొచ్చిన్	86	78	0	11.0	—0.5
మంగళూరు	86	73	0	3.9	+0.1
మెంగళూరు	84	57	0	5.6	+0.8
మద్రాసు	92	82	0	14.1	—7.9
బెంగళూరు	91	67	0	2.9	—1.4
కూనూరు	0	0	0	0	—
కొడైకెనాల్	63	54	0	26.1	+7.8
కాలికట్టు	88	74	0	6.2	—1.2
కొలంబో	89	81	0	26.3	—1.0
బొంబాయి	85	73	0	1.5	+0 8
కలకత్తా	80	65	1 4	6.8	+3.3
కాన్పూరు	92	60	0	2.9	+0 8
ఢిల్లీ	85	55	0	3.7	+0 9
కరాచీ	80	72	0	6 0	+4.5
లాహోరు	80	62	0	4.2	+1.0
లక్నో	87	58	0	3.1	+0.9
పైసూరు	94	65	0	2.7	—0.9
నాగపూర్	98	71	0	0 9	—1.9
పెషావర్	79	57	0.4	5.3	—0.4
రంగూన్	90	72	0	7.5	+3.7
సిమ్లా	66	43	0	5.3	—4.7
అనంతపూరు	0	0	0	1.2	+
ముర్రి	56	36	0.1	15.2	+0 9
ఊటకమండల్	69	48	0	18.3	+7.5
హైదరాబాదు	96	71	0	0.9	—1 5

పూనా, మార్చి 27:— మదరాసు ఆగ్నేయమున ఉత్తరమదరాసు కోస్తాలోను, ఇతరచోట్లలోను ఆకాశం కొంత నుబ్బువేసియున్నది. మదరాసు ఆగ్నేయమునుండి దక్షిణంలో ఆంధ్రతీరతక్కువ మదరాసు అగ్నేయమున ఎండ సామాన్యముకంటే ఎక్కువగానుండెను. మార్చి 28 వ తేదీ సాయంకాలములోగా ఉత్తర మదరాసుకోస్తా, మదరాసుకు అగ్నేయమున వానకురిసే సూచన కలదు. (అ. ప్రె.)

ఫ్రాన్సులో రష్యారాయబారి

పదవినుండి తొలగింపబడుట

మాస్కో, మార్చి 27:— ఫ్రాంసునందలి రష్యారాయబారియగు సూరిజ్జుగారిని ఆపదవినుండి తప్పించుటను గురించి టాస్ వార్తాసంఘమువారీ క్రింది వివరములు తెలుపుచున్నారు: సోవియటు-ఫిన్నిషు సంధి రాయబారుల రోజులలో సూరిజ్ గారు పారిసునుండి మాస్కోలో స్టాలినుకు ఒక తంతివార్తను పంపుటకు ప్రయత్నించెను. ఆతంతివార్తలో ఈక్రిందివాక్యములు పరాసు ప్రభుత్వమునకు అక్రమములుగ దోచెను. "సోవియటు ప్రభుత్వంవారి మూర్ఖదృష్టివలన, సోవియటు సేనల పరాక్రమమువలన - ఉత్తర ఐరోపాలో మరి యొక మహాసంగ్రామమును రగుల్కొలుపుచున్న ఆంగ్ల పరాసు సంగ్రామ వ్యాపకాభిలాషుల ప్రయత్నములకు క్రొత్తగ మరి యొక పరాజయము కలిగెను."

పై తంతివార్తను పంపలేదని పరాసు ప్రభుత్వమువారు నిషేధించిని, సూరిజ్ గారితో తమకు విశ్వాసము లేదనియు, ఆతని పదవినుండి తొలగింప గోరిరి. ఈ విషయమును మాస్కోలోని పరాసు రాయబారి సోవియటు ప్రభుత్వమువారికి తెలియజేసెను.

రష్యా ప్రభుత్వమువారు జవాబొసగుచు, సూరిజ్ గారి తంతివార్తలో పరాసు ప్రభుత్వపు పేరైన ఉదహరింపబడలేదనియు, అందుచే ఆ తంతివార్తలో తప్పేమియు తమకు కనిపించుట లేదనియు, అయినను ఆతనియందు తమకు నమ్మకము లేదని పరాసు ప్రభుత్వమువారనుచున్నారు కనుక, రాయబార పదవినుండి సూరిజ్ గారిని తొలగించుచున్నామనియు తెలిపిరి. (రూటరు.)

పానపాత్రలతాళమునకు దేశభక్తిగీతాలు పాడకూడదు

డా॥ గెబ్బెల్సుగారి నిషేధము

బెర్లిను, మార్చి 26:— బీర్ అనే మద్యమును తాగే పానపాత్రల శబ్దతాళముతో దేశభక్తిగీతాలను పాడుట జర్మనుదేశమందు నిషేధించబడినది. దానిని ఇప్పుడు డా॥ గెబ్బెల్సుగారు అమలుపరిచినారు. జాతీయచిహ్నములు, పాటలు రక్షించుటకుగాను ఇప్పుడే ప్రకటింపబడిన ఆజ్ఞాపత్రములో, ఫలాహారస్థలములలో, మద్యశాలలో దేశభక్తిగీతాలుగాని, నాజీపక్ష గీతాలుగాని, పాడగూడదు, వాయించగూడదు అని నిషేధింపబడినది. "ఒక ప్రత్యేక ఉద్దేశముతో ఈ పాటలు పాడవచ్చును, వాయించవచ్చును." ఈ ఉత్తరువు "మేము ఇంగ్లాండుపై నడుస్తాము." అనే ద్వేషగీతానికి కూడా వర్తించును. పాట ప్రత్యేకముగా పేర్కొనబడినది. (రూటరు)

అమెరికానుండి పెట్రోలియం

రష్యా వడివడిగా తెప్పించుకొనుట

టోకియో, మార్చి 26:— ఫ్లాడివాస్టాకు ద్వారా అమెరికానుండి పెట్రోలియంను జ్వరోద్ధతిగా, వడివడిగా రష్యా తెప్పించుకొనుచున్నదని ఫ్లాడివాస్టాకును జపానుతో కలుపు బల్లకట్టు ఆఖరు స్థలమైన చురుగానుండి జపాను ప్రెస్సు వార్తవచ్చినది. దూర ప్రాచ్యములోనున్న తమ నూనె బావులను మూడు ఎక్కువచేయడానికి సోవియటులు ప్రయత్నిస్తున్నారని కూడా ఆవార్త చెప్పుచున్నది. (రూటరు)

జర్మనీలో ఫుట్‌బాలు సరఫరా నియమము

లండను, మార్చి 26:— జర్మనీలో నియమిత సరఫరా చేయబడు ఆఖరువస్తువు ఫుట్‌బాలు. సర్దింపబడిన ఫుట్‌బాలు జట్టులకే అనుమతులు ఇవ్వబడును. (రూటరు)

హారిటేనియా నావ చేరుట

పెనాంగ్, మార్చి 26:— "హారిటేనియా" నావ గత రాత్రి క్రిస్టోబలు ఆభాతముతో లంగరువేసినది. ఇవాళ ఉదయం కాలవసుండ నెల్లి, బల్యోవాలో బొగ్గు తీసుకొని, ప్రయాణము సాగించును.

శ్రీ టి. ప్రకాశంగారి పర్యటనము

మదరాసు, మార్చి 27:— ఆంధ్రరాష్ట్రము కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ టి. ప్రకాశంపంతులుగారు నిన్న రాత్రి బొంబాయి మెయిలులో తాడిపత్రికి వెళ్లిరి. వారక్కడ గ్రామ పునర్నిర్మాణ కార్యక్రమమునకు గ్రామములను నిర్ణయించుటయు, మునిసిపలు వ్యవహారముల విచారణయు జరిపెదరు. మార్చి 28 వ తేదీ వంద్యాలకు వెళ్లెదరు.

మువ మదరాసు దక్షిణంలో ఆంధ్రతీరతక్కువ మదరాసు అగ్నేయమున ఎండ సామాన్యముకంటే ఎక్కువగానుండెను. మార్చి 28 వ తేదీ సాయంకాలములోగా ఉత్తర మదరాసుకోస్తా, మదరాసుకు అగ్నేయమున వానకురిసే సూచన కలదు. (అ. ప్రె.)

కెనడా పార్లమెంటు యెన్నికలు

లిబరలుపక్షమున కధికసంఖ్యాకవిజయము

మెకెంజీగారు కొద్దిలో గెలుచుట

లిబరలు పక్ష ప్రాబల్యము

అట్టావా, మార్చి 27:— నేడుదయము 3 గంటల వరకు ప్రకటింపబడిన ఫలితములబట్టి, కెనడా పార్లమెంటు సగలచేత్వేరు పక్షములవారీ క్రింది ప్రకారం మెన్నుకొనబడిరని తెలియుచున్నది. లిబరలు పక్షము 133, సేవలు ప్రభుత్వపక్షము 25, కో ఆపరేటివు కామన్ వెల్తు పక్షము 2, లిబరలు ప్రోగ్రెసీవులు 2, స్వతంత్రులు 1, యునైటెడు రిఫారం పక్షము 1, ఏ పక్షమువారో చెప్పుటకు వీలులేనివారు 78, ఇతరులు.

పార్లమెంటులో మొత్తం స్థానములు 24.5 అందుచే ఆ పక్షంవారి కన్నిపక్షముల కంటెను అధిక సంఖ్యాక ప్రాబల్యము గలదు.

లిబరలులకు అత్యధిక బలము

జి. యం. టి. 3 ఘంటలకు పార్టీల స్థితి ఇట్లుండినది. ఎన్నుకొనబడిన లిబరలు 158; జాతీయ ప్రభుత్వము 25, సహకారకామన్వెల్తు 2, లిబరలు ప్రోగెసివు 2; స్వతంత్ర 1; యునైటెడ్ రిఫారం 1; సందేహముగానున్నవి 78; ఆలసింపబడినది. 1.

సభలో 244 స్థానములున్నవి. అందువల్ల లిబరలులు తక్కిన అన్ని పార్టీలకన్న అధిక సంఖ్యాకులుగ నున్నారు.

తర్వాతస్థితి

బి. యస్. టి. 8 ఘంటలప్పుడు పార్టీలస్థితి యిట్లున్నది:—

లిబరలలు 166, జాతీయప్రభుత్వము 33, ఇతరులు 20, సందేహముగానున్నవి 26

ప్రధానిగారి రేడియో ఉపన్యాసము

రేడియో ఉపన్యాసము చేస్తూ ఐకమత్యము గల దేశములో ఐకమత్యముతో యుద్ధప్రయత్నమునకు భంగము లేకుండ యుద్ధకాలమున సర్వత్ర ఎన్నికలు జరిపించుట సాధ్యమని సామ్రాజ్యములోని ఇతరభాగములకు కెనడా ప్రజలు రుజువు పరిచినందుకు తాము సంతోషిస్తు, గర్విస్తు ఉన్నామని ప్రధాని మెకెంజీ కింగుగారు తెలిపిరి. వారు ఇంకా ఇట్లనిరి:—

"మీరు తెరిచినళ్లతో ఉన్న గొప్ప సమస్యలను చూచారు. యూరపులో స్వాతంత్ర్యము నిలుపు పోరాటములో బ్రిటనుకు, ఫ్రాన్సుకు సహాయ మొనర్చుటకేగాక, మన స్వంతదేశములో నిజమైన స్వాతంత్ర్యము నిలబెట్టుటకు ఐకమత్యముతోనున్న కెనడా ఐక్యముతో దృఢముగా యుద్ధప్రయత్నము జరుపవలెనని మీరు తలచుచున్నారనుటకు ఈ ఫలితము బుజువుగా నున్నది".

కన్సర్వేటివుపక్షనాయకుని అపజయము

హోర్టు విలియం, ఒంటారియో, నియోజకవర్గములో కెనడా కన్సర్వేటివు పక్ష నాయకుడు మానియనుగారు లిబరలు అభ్యర్థి లెవరెండుడాక్ మెకేవరుగారిచే ఓడింపబడిరి.

చేపలమంత్రి తిరిగి ఎన్నుకొనబడుననుట

రెట్టిగాంచి, మూడవసారి నియోజకవర్గములలో చేపలమంత్రి మిచౌడ్‌గారు తిరిగి ఎన్నుకొనబడుదురని సూచింపబడుచున్నది.

రోజర్సుగారి విజయము

కన్సర్వేటివు అభ్యర్థి హెచ్. ఏకిడ్‌గారిపై రోజర్సుగారు సులభమైన విజయము పొందిరి. రోజర్సుగారు యుద్ధసన్నాహమును సరిగా నడపలేదని డొమినియను అంతటా కన్సర్వేటివులు ప్రచారమొనరించుటవలన ఈ విజయము ప్రాముఖ్యము వహించుచున్నది.

ఇతర మంత్రుల విజయము

వ్యాపార వాణిజ్య మంత్రి యూలరుగారు ఒంటారియోలోని ఉత్తర వాటర్లూ నియోజకవర్గమునుండి తిరిగి ఎన్నుకొనబడుదురని ఇప్పటికి లెక్కించబడిన వోట్లబట్టి తెలుస్తున్నది.

కార్మికమంత్రి మెక్లాట్సీగారు తిరిగి ఎన్నుకొనబడిరి. యానకాభాంత్రి హాలీగారు ఒంటారియోలోని పోర్టు ఆర్థరు నియోజకవర్గమునుండియు, రిప్లా నియోజకవర్గమునుండి పబ్లిక్ వర్క్సు మంత్రి పి. జె. కార్డినుగారును తిరిగి ఎన్నుకొనబడిరి.

కెనడా పార్లమెంటు పార్టీలస్థితి

ఇప్పటికి పార్టీలస్థితి యీక్రింది విధంగా ఉన్నది.

లిబరల పక్షం	172 స్థానములు
సేవలు గవర్నమెంటు	37 స్థానములు
మిగిలినవాగు	22
అనుమానస్థులు	11

(రూటర్)

ఆగోవ, మార్చి 26:— యుద్ధకార్యమున బ్రిటనుకు తోడ్పడుటకు ప్రజామెజారిటీనుపొందుటకు కెనడాప్రధాని మెకెంజీకింగుగారు పార్లమెంటు ఎన్నికలుజరిపిరి. శీఘ్రదినము వోటింగు జరిగినది. అన్ని నియోజకవర్గములందు ఎక్కువమంది వోటర్లు ఎన్నికలయందు పాల్గొనిరి. 2. కనియోజకవర్గమున అభ్యర్థి మరణించుటచే ఎన్నికలు వాయిదావేయబడినవి. ఇప్పటికి వచ్చిన ఫలితములుమాత్రమెకెంజీకింగుగారి పక్షమునకే పూర్తి విజయము కలుగునని పత్రికలు అభిప్రాయములు ప్రకటించుచున్నవి. మెజారిటీమాత్ర అపోజిషనువర్గములకు 65 స్థానములుమాత్రమే లభింపగలవని తోచుచున్నది.

ప్రస్తుత ప్రభుత్వము ఓడిపోయినచో యుద్ధంకొరకు చేసిన యత్నములన్నియు విఫలమయి, శత్రువునకు బలమధికమగును. అని మెకెంజీకింగుగారు రేపటి ఎన్నికలకై ప్రచారోపన్యాసము నందు తెలిపిరి.

మానియనుగారును, కన్సర్వేటివు నాయకులును యుద్ధం జరుగక ముందు విషమ పరిస్థితులగూర్చిన రహస్య సమాచారము దెలిపినను గూడ యుద్ధం రాదనియే నమ్మియుండిరనియు, మనియను పార్టీవారు గెలిచినాను, మంత్రులను నియమినీనుటకు ఎనిమిది వారాలు పట్టునవియు, లిబరలు పార్టీవారే అధిక సంఖ్యా బలముతో గెలువవలెననిరి.

అట్టావా, మార్చి 25:— కనడాదేశంలో రేపు వోటరులందరు ఎన్నికలందు ఓట్లుసంగవలెను. ఇంతవరకు ఎన్నికల ప్రచారం చాలమందంగా జరిగింది. లిబరలు పార్టీవారికే 50 వోట్లు అధికం వస్తా యనుకొనుచున్నారు. (రూటరు)

పింఛనుల మంత్రి కష్టముతో గెలుచుట

మంత్రులందరు సులభముగా గెలుపొందిరిగాని, పింఛనుల మంత్రి మెకెంజీగారు చాలా తక్కువ మెజారిటీతో కష్టముతో గెలిచెను.

కన్సర్వేటివు పార్టీ నాయకత్వమునకు అభ్యర్థిగా నుండిన మర్డో మెక్ఫర్సనుగారును, నాయకుడుగా నున్న మానియనుగారును ఓడిపోయిరి. ఇద్దరు ప్రధాన నాయకులను ఈ విధముగ కన్సర్వేటివులు కోల్పోయినారు. లిబరలు అధికముగా సంపాదించిన స్థానములలో అల్బర్టా సోషల్ క్రెడిటు పార్టి నుండి పొందిన ఆరేక స్థానములున్నవి.

అమెరికా సైన్య పరిమితి

కాంగ్రెసుకు అమెరికా బాధ్యత తెలుపుట

న్యూయార్కు, మార్చి 26:— సైన్యమును ఆధునికతారీతిగా సిద్ధమొనరించుటకు వినియోగపడు సెంచదలచిన మొత్తములో కాంగ్రెసు "సుండెను కోసివేయుతి" అనుధయమును తెలుపుచూ హ్యూగుజాన్సను గారిట్లనుచున్నారు:—

"యుద్ధ ఫలితమును గురించి నియంతృ రాజ్యములు - జర్మనీ, ఇటలీ, రష్యా, జపాను అఖరుకు ఎలాగా కలియ గలసినుట గురించి అనిశ్చయ స్థితిలో, రెండు మహాసముద్రాల సమస్య తీరవచ్చును. కాని ఈ పరిమిత కాలములో రెండు మహాసముద్రాల నౌకాదళము అసాధ్యము. ఈ విధముగా మన రక్షణ ప్రథమశ్రేణిలో కొంత కొరవ ఉన్నది. గాని, ఇప్పుడు కెనరలు స్టాపు పృష్ఠింపమని త్రుంచుచున్న సర్వసంసిద్ధ అధునాతన సైన్యమున్నచో అదేమంత ప్రమాదకరమైన కొరవకాదు.

ఆదేవిషయము గురించివ్రాస్తూ వాల్టరువిల్ చెలుగారిట్లనుచున్నారు:—

ఈ క్లిష్టస్థితిలో యునైటెడుస్టేట్సుకు రెండు బాధ్యతలున్నవి. అందరికన్న చిన్నదైన సైన్యముతో మనలను రక్షించుకొనవలసి యుండుటేగాక, కెనడా, దక్షిణఅమెరికా రక్షణకై మన

పవెల్సువారి "గెనో" ఈ శెగజబ్బును సమూలంగా కుదురుస్తుంది

శెగ తగులుకుంది అని ఏమాత్రం అనుమానం నేరినా, వెంటనే పవెల్సువారి జగత్ప్రఖ్యాతి గాంచిన "గెనో" (నెం. 1) ను పుచ్చుకోండి. మొదటి అయిదారు మోతాదులకే, వెంటనే మూత్రద్వారంనుండి వచ్చేచీము, మంటను అపును.

ప్రశస్తమైన వనమూలికలచేత తయారుచేయబడిన ఈ "గెనో" శెగజబ్బుకు దివ్యౌషధము.

శెగ జబ్బుచేత చాలాకాలంనుండి బాధపడుతూఉంటే "గెనో" (నెం. 2) ను పుచ్చుకోండి. అది ఈ వ్యాధిని సంపూర్ణముగా నశింపజేయును.

పవెల్సువారి గెనో

POWELLS

GENO

పవెల్సు లిమిటెడ్ (మద్రాసు బ్రాంచి) నైనియప్పనాయక్ వీధి, పార్కుటౌను, మద్రాసు. హెడ్డాఫీసు:—లామింగ్టన్‌రోడ్డు, బొంబాయి.

భోజనానంతరం నిద్దరమత్తు

అంటే కడుపులో జబ్బుఅన్నమాట

మీ కెప్పుడైన భోజనముచేసినాక నిద్దరమత్తుగా వుంటె, అది బద్ధకమని గాని, లేక కొంచెము ఎక్కువగా తినడమువల్లనని గాని, నిర్లక్ష్యముగా ఊరుకున్నారా? అలా ఊరుకుంటే మీరు చాల పొరబడుతున్నారు. అది బహుశః మీ కడుపు సరిగా పనిచేయకపోవుటవల్ల నవచ్చును.

తిన్న అన్నము సరిగా అరగవలెనంటే కడుపు సవ్యముగా పని చెయ్యాలి. కడుపులోని కండరములు సరిగా పనిచెయ్యకపోతే తిన్న తిండి అరగదు. అందువల్ల మీరు నిద్దరమత్తుగా వుంటారు.

ఈ కడుపులోని బలహీనత యెందువల్ల నగ్గినవైనా దాన్ని మీరు సవ్యైన దోవలో పెట్టాలి. సాధారణ జీర్ణశక్తి అభివృద్ధియగునట్లు చెయ్యాలి. ఈ పని ప్రఖ్యాతమైన "మాక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడర్" నిర్వర్తిస్తుంది. కారణమేదో కనిపెట్టి దాన్ని నివారించగలదు. అందువల్ల జీర్ణము యథాప్రకారము జరిగిపోతుంది.

నేడే ఒక మాక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడర్ సీసా ఒకటి కొనండి. సీసామీద, కార్టన్‌మీద,

Alex. C. Maclean

కార్టన్‌పైని ఎర్ర ముద్రమీద 'ALEX C. MACLEAN' అను దస్కతు వుంటేనే అది స్వచ్ఛమైన మందు. ఎప్పుడూ విడిగా అమ్మబడదు. పొడిగా గాని, బిళ్లలుగా గాని సీసాలలో లభించును. అందరి కెమిస్టులవద్ద స్టోరులలోను లభించును.

No. 711.

ప్రమేహారి

జర్జింపినసేగ, సమాయివ్యాధులను మధుమేహమును, మూత్రము, మధుమేహమును త్వరలో నివారించగల శ్రీకృష్ణఆయుర్వేదఫార్మసీవారు

స్టేటు కౌన్సిలు

అదనపు లాభాల పన్ను చట్టం

సినిమా పరిశ్రమను మినహాయింప గోరుట

ప్రజాప్రభుత్వ రక్షణనీతు లేల ఇండియాకు వర్తింపరాదు?

డిల్లీ, మార్చి 26:—

స్టేటుకౌన్సిలునందు నేడు దినమంతయూ అసెంబ్లీలో అధికలాభాల పన్ను చట్టము చర్చింపబడెను.

జె. ఎన్. షీహాగారు, రెవెన్యూబోర్డు సభ్యులు చట్టమును ప్రతిపాదించుచు, 1940-41 సం॥ అంచనాలలో గాబడియందు సుమారు నూడుకోట్లు లోటు రాగలదనియు, యుద్ధము కొరకు అధిక వ్యయమగుటచేతనే యీలాభాలుపుచ్చినవని గావున, యుద్ధంవలన అధికలాభాలుపొందే వర్తకులవద్ద వారి లాభాలపై పన్నువిధించి, లోటు పూర్తి చేయుట భావ్యముగనుక, యీ పన్నువిధించుట న్యాయమనిరి.

ఈ పన్ను వసూలు చేయునపుడు, కేవలం యుద్ధంవలననవచ్చినలాభాలనే గమనించి దానిపైనే పన్ను వసూలుచేయవలెనని కొందరు సూచింతురు. అది కష్టము. పన్నులు విధించునపుడు సులభంగా వసూలయ్యేటట్లు, దానివలన తగవులురాకుండా విధించవలెను. యుద్ధంవలన లాభాలపై మాత్రమే యని నిర్ణయించుచో, ప్రతి వ్యాపారస్థుడును తనలాభము అన్నీ లేదా కొన్నియైన యుద్ధమునకు సంబంధించినవి కావని వాదించి, అనేక తగవులు, కేసులకు అవకాశమేర్పడును. చట్టం అమలుజరుపుటే కష్టమగును. అని చెప్పి షీహాగారు చట్టమునందు సెలక్టుకమిటీవారు చేసిన మార్పులు పేర్కొనిరి. మొదట 1939 ఏప్రిలు, నుండివచ్చిన లాభాలపై విధింపదలచి, సెప్టెంబరు 1 నుండి అని మార్చిరి. మొదట ఎంతకాలం వరకు విధించాలో నిర్ణయం లేకుండెను. ఇపుడు 1941 మార్చి 31 వరకు అని నిర్ణయించిరి. క్రొత్త వ్యాపారం వృద్ధిలో పన్నునుండి మినహాయించదగ్గవంతు పరిమితి హెచ్చింపబడెను.

ఫీనూకంపెనీలను మినహాయించి, బొంకుబుణములు, డిబెంచరులు వ్యాపారపెట్టుబడి జాబితాలో చేర్చుకొనబడును. లాభాలకనీసపరిమితి రూ 20,000 నుండి రూ 36,000 వరకు పెంచబడెను. సెంట్రలు రెవెన్యూబోర్డువారికి పన్నునుండి మినహాయించుటకుగల అధికారములు నిపులముచేయబడెను. ఇట్లే మరికొన్నివర్తకుల కనుకూలమగుమార్పులు చేయబడెననిరి.

రిచర్డుసనుగారు చట్టము యొక్క మూలసూత్రము సంగీకరించుచు, చట్టం అమలు జరుపుటగూర్చి శ్రద్ధవహించవలెననియు, రాబడి పన్ను కార్యాలయము సరిగ పనిచేయుటలేదనియు, యిదికూడ అట్లుచేయరాదనియు సూచించిరి.

పరిశ్రమలకు నష్టదాయకం

శాంతిదాసు అస్కరనుగారు, ఇండియాలో పరిశ్రమలు విదేశాలలోవలె ఎక్కువ అభివృద్ధి చెందలేదనియు, యుద్ధంవలన పరిశ్రమలకు విపరీతంగా లాభాలువచ్చియుంటే, యిట్టిపన్ను విధించినా న్యాయంగానుండేదిగాని, పరిశ్రమలు శైశవావస్థలోనుండి, యుద్ధానంతరం రానున్న మాంద్యమును ఎదుర్కొనుటకు తగిన మూలధనమైనా చేమూర్చలేకున్న పరిశ్రమలకు, యీచట్టం గొడ్డలిపేటువంటిదనిరి. దీపావళి హిందువుల ఆర్థికవత్సర ప్రారంభంగనుక, తదనంతరం లెక్కలపై పన్నునిర్ణయించిన బాగుండునని, సాహీగారనిరి.

గోవిందాచారిగారు బలపరచుట

రావు బహదూర్ కె. గోవిందాచారిగారు చట్టము బలపరచును, ఇంగ్లాండులో యుద్ధానికి ప్రభుత్వమువారు అనుదినము 6గం॥ లక్షలు ఖర్చుచేయుచున్నారనియు, క్రొత్తపన్నులు లేనిది ఇండియా ప్రభుత్వంవారు యుద్ధంలో పాల్గొనజాలరనియు, ఇట్టిపన్ను విధించుటే మేలనియు, అందరు ప్రజలకు వర్తించు పెద్దపన్ను విధించి, అందరిని కష్టపెట్టుటకన్న యిదియే మేలనియు తెలిపిరి.

దర్భంగ మహారాజాగారు చట్టములో మార్పులు చేసినందుకు పంతసించిరి. కాని యిరువరకు రాబడిపన్ను, సూపరుటాక్సులవలె అవసరంతీరిన మీదట యీపన్ను స్థిరముచేయరాదనియు, ప్రజలకు వర్తకులకు యుద్ధంకొరకు త్యాగంచేయుమని కోరుచు, సప్లయి డిపార్టుమెంటు మున్నగు డిపార్టుమెంటులలో ఉన్నతోద్యోగులకు పెద్ద జీతాలిచ్చుటలేగాక చాలమని యిపుడు అలవెన్సులిచ్చుట న్యాయంకాదనిరి.

సర్ రహీంతులాచినాయిగారు సినీమా పరిశ్రమను యీచట్టంనుండి మినహాయింప గోరిరి.

సర్ ప్రభాశంకరుగారు

సర్ ఎ. పి. పాత్రోగారు వ్యవసాయదారుల తరఫున మాట్లాడుచు, యీ పన్ను భారమంతా పరిశ్రమికులు వ్యవసాయదారులకు మార్చివేయగలరు పరిశ్రమలు వెనుకబడుచున్నవనియు, పక్కన ఇండోనేషియాలో అభివృద్ధి పరిశ్రమ నిత్య [illegible] లో [illegible] పనుకబడినవనియు, ఇపుడు యుద్ధం వచ్చినందున తటస్థరాజ్యాలకుగూడ అభివృద్ధి [illegible] యుద్ధం [illegible]

విడుదలైన ఖైదీల రక్షణకార్యము

తనిఖీజేయుటకు కమిటీ

హుండీగారి ఉపన్యాసము

మదరాసు, మార్చి 25:—

గవర్నరు సలహాదారుడు హెచ్. యం. హుండీగారు విడుదలైన ఖైదీల జిల్లా సహాయ సంఘముల గౌరవ కార్యదర్శుల సమావేశమునకు నేడుదయమున త్రేనాంపేట గోవర్నమెంటుహౌసులో అధ్యక్షత వహించిరి.

కార్యదర్శి శ్రీ జి. నారాయణస్వామి చెట్టిగారు మాట్లాడుచూ విడుదలైన ఖైదీల కాపాడు కార్యము కొంతకాలమునుండి సరిగా జరుగకున్నదని కేంద్రకమిటీ అభిప్రాయపడి యీపని బాగా సాగించి అభివృద్ధిపరుచుటకు మార్గములను ఆలోచించుచుండెననియు నుడివిరి.

ప్రతిజిల్లాలోను విడుదలైనఖైదీలను, సర్టిపైడు స్కూళ్లనుండి వియుక్తులయ్యే విద్యార్థులను రక్షించుటకు ప్రత్యేక ఉపసంఘము లేర్పరుపబడి అవుపడుపుడు వారి కాపుదల నిమిత్తమై గైకొన్న చర్యలను ఆ కమిటీలు రిజిస్టరులలో నివేదికలు పొందు పరుచు చుండవలెనని శ్రీ చెట్టిగారు సూచించిరి. విడుదలైన ఖైదీల విషయమై ప్రభుత్వము ఎక్కువ బాధ్యత జూపవలెననియు ఖైదీలను మంచి మార్గమున త్రిప్పుటకు పంజాబులో వలెనొక శాఖను ప్రభుత్వము నియమించ వలెననియు చిన్న వయస్సు నేరస్థులకు ప్రత్యేకముగా నిర్బంధ గృహము లుండవలెననియు సూచనలు గావించిరి.

బోగ్‌గారి సందేశం

చెన్నరాజధాని కారాగృహ విముక్త ఖైదీల సహాయ్య సంఘాధ్యక్షుడు బి. టి. బోగ్‌గారు సమావేశమునకు యీ క్రింది సందేశము పంపజేసిరి.

కారాగృహ విముక్త ఖైదీలను సన్మార్గ పరులు జేయుటకు అనేక కార్యములు నిర్వహింపవలసియున్నది. ఖైదీలను కాపాడవలసిన కార్యము ముఖ్యమైనది. ఈవిషయములన్నింటిని సమావేశము ఆలోచించి నిర్ణయించ గలదని నేనుఆశించు చున్నాను.

అధ్యక్షోపన్యాసము

సమావేశాధ్యక్షుడు హుండీగారు తమ ఉపన్యాసములో యిట్లు నుడివిరి. ఈ సంఘము చేయవలసిన పని ముఖ్యముగా రెండుభాగములక్రింద ప్రత్యేకించవచ్చును. దుర్మార్గులు గానుండి జైళ్లకు పోవట్టివారిని సన్మార్గపరులుగాజేయుటయు, కారాగృహవిముక్తులైనవారికి తగు జీవనాధారము కలిగించి, వారలు తిరిగి చెడుమార్గము త్రొక్కకుండా జేయుటయు ముఖ్యమైనపని. వారలకై వర్కుషాపుస్థాపించవలెనని సూచన గావింపబడెను. కాని అట్టిపనిజేయగలవారు చాలామంది విడుదలయిన ఖయిదీలలో నుండజాలరు. ఈ సంఘముయొక్క కార్యభారము గౌరవప్రచారకులు పూనుకోవలెను. కారాగృహ విముక్త ఖయిదీలకు జీవనాధారముగ వృత్తులు జూపుట కష్టమగు సమస్య. ఇట్టిపని సంఘము నిర్వహింపబూనవలెను. ప్రభుత్వము తమకు సాధ్యమైనంతవరకు సహాయపడును.

చెప్పిరి. యుద్ధానికి పూర్వం చేసిన మొత్తం లాభం ఎంతో తెలుసుకొని, దానిపై పన్నువిధించుట మంచిదనియు,

ఉద్యోగులుకూడా త్యాగం చేయవలె

లాలా రామ శరణదాసుగారుయుద్ధంప్రారంభమయేసరికి క్రొత్తపన్నులు ఎంతవరకు చెల్లింపవలసి యుంటుందో ప్రజలకు తెలియవని రి. ఈ చట్టంవలన ఒక్క మేలు కలిగెను. చట్టంప్రకటింపబడగానే అన్ని వస్తువుల ధరలు తగ్గించబడినవి. ప్రభుత్వంవారు యుద్ధం యొక్క భారమంతా వర్తకులపైనే పడవేయుచున్నారు. తమ ఉద్యోగుల జీతములనుగూడ తగ్గించి కొంత త్యాగం చేయించవలె ననిరి.

రా॥ బ॥ శ్రీ నారాయణ మొహతాగారు బ్రిటిషువారి యుద్ధాశయము ప్రజా రాజ్యములను రక్షించి, చిన్న దేశములకు స్వయంనిర్ణయాధికార మొసంగుట యని ప్రకటింపబడినది కావున, ఆ ప్రకారం ఇండియాలో గూడ అనుసరించవలెనే, ఇండియా యుద్ధంలో తోడ్పడగలదనియు ప్రభుత్వంవారి యుద్ధాశయములకు యీ సభవారి అమోదమును బడయవలెననిరి.

హుస్సేను ఇమాంగారు పరిశ్రమలయందు వచ్చు లాభములలో ప్రభుత్వంవారికి యింకా ఎక్కువ భాగముండవలెను. పూర్తిగా లాభాలన్ని ప్రభుత్వం తీసుకుంటే విచారింపవచ్చునుగాని, కొద్దిగ పన్ను విధించినందుకు విచారింపరాదనిరి.

పండిత కుంజ్రూగారు

పండిత హృ. నా. కుంజ్రూగారు, యీచట్టంలోని మూలసూత్రంకన్న ముఖ్యమైనవని రెండు విషయములు కలవనిరి. ఒకటి, యుద్ధము నమసరించి ఇండియా పరిపాలనావిధానమును బ్రిటిషువారు ఎట్లు మార్చుకొనదలచిరనియు, రెండవది భారతీయ పరిశ్రమల భావి అభివృద్ధి ఎట్లగునో యుద్ధంవలన లాభాలు పొందుచున్నవారిపైనే పన్ను విధించుటకు నిశ్చయించుట మెచ్చదగియున్నదనిరి. లేకున్న ప్రజలందరిపై లాభారం పడును.

యుద్ధవ్యయముకొరకు ఋణము చేయుట మంచిదని కొందరు. ధరలు పెరిగినచో, అని నేరినికి లాభదాయకమయినచో యుద్ధం పెరిగిన

కస్కరులు

(*)

లాహోరు కాల్పులగూర్చి నిరసన తీర్మానము

పంజాబు ప్రధాని సమాధానము

నిషేధాజ్ఞలు తొలగించబడుట

లాహోరు, మార్చి 2 :—

పంజాబు అసెంబ్లీయందు, 19వ తేదీ కాల్పులగూర్చిన అజ్ఞర్న మెంటు ప్రతిపాదన 93-43 వోట్లతో నిరాకరించబడెను. ఏ పార్టికి చెందని కె. యల్. గౌబాగారు తీర్మానమును ప్రతిపాదించిరి. ప్రధాని కాల్పులు జరుగుటకు కారణము లుళ్లీడలిపిరి. వీలయినంతత్వరలో కస్కరుసంఘం పైఅక్రమసంఘమను నిషేధాజ్ఞ తొలగించవలెనని ముస్లీములీగువారి తీర్మానమును మన్నింతుమని ప్రధాని చెప్పినపుడు హర్షము ప్రకటింపబడెను. ముస్లిము లీగు నాయకులు పలువురును, నవాబు బహదూరు, యూసుజంగు (హైదరాబాదు) గౌరవప్రేక్షక స్థానమునుండి చర్చ వినుచుండిరి.

ప్రధాని ప్రకటనలో సైనిక శిక్షణగల్గి వైన్యాలవలె తయారగుచున్న సంస్థలు పంజాబులో 18 గలవనియు, వాటిని నిషేధించు ఉత్తరువు అన్నిపార్టీలవారి అనుమతిబడసిన పిమ్మటనే జారీచేయబడెననియు, పైరివేటు సైన్యాలను ఏ ప్రభుత్వం గూడ కొనసాగనీయదనియు దెలిపిరి. ఆనాడు పోలీసు ఉద్యోగులు సీనియరు సూపర్నెంటు, డిప్యూటీ సూపర్నెంటు గూడ గాయపడినందున పోలీసుదళమునకు నాయకుడు లేకతుపాకులు ప్రేల్చరనియు, బాధ్యతగల ఉద్యోగి ఎవ్వడు ఉత్తరువు చేయలేదనియు, దానిని గూర్చి విచారణ జరిపించెదమనియు, మొత్తం 32 చనిపోయిరనియు దెలిపిరి.

కస్కరులను శాసనోల్లంఘనమునకు పురిగొల్పినవారిపై చర్య గైకొనబడుననియు, వారెంత పెద్దవారయినా జంకమనియు దెలిపిరి. ఒక శాసనసభ్యుని యింటనే కస్కరులసభలు జరిగి ప్రేరేపణ జరిగెననియు దెలిపిరి.

ఆ సభ్యుని పేరు చెప్పమని దివాను చమనులాలుగారు కోరగ, అధ్యక్షుడు వలదనెను.

ఈ యుదంతమును రాజకీయ ప్రయోజనముల కుపయోగించి, మంత్రివర్గమును అపఖ్యాతిపాలు జేయుటకు కొందరు ప్రయత్నించుచున్నారని ప్రధాని అనెను.

ముస్లిములీగు తీర్మానము గూర్చి దెల్పుచు, కస్కరులు దౌర్జన్యం విడచి సంఘసేవ కార్యములు మాత్రమే చేసుకొనుచుండినచో వారిపై నిషేధాజ్ఞ త్వరలో తొలగింపబడునని పేర్కొనిరి.

డాక్టరు గోపీచందు భార్గవగారు తీర్మానాన్ని బలపరచుచు కొల్పులు కస్కరులను చెదరకొట్టుటకు గాక కక్షతో కనిపెట్టుకొనుటకు చేసినట్లున్నదనిరి. తమకు యీ తీర్మానం బలపరచుటలో రాజకీయ ప్రయోజనమేమియులేదనిరి. ప్రధాని విచారణ న్యాయంగా జరిపింతుమని హామీయిచ్చిరి. తీర్మానం ఓడిపోయినది. (అ. ప్రె.)

నిషేధాజ్ఞలను తొలగించుట

లాహోరు, మార్చి 26:—

అక్రమసంఘమయిన కస్కరులగూర్చిన సమాచారము ఏది ప్రకటించిన పత్రికా సంపాదకులు, ముద్రణాలయం యజమానులు ప్రభుత్వమువారికి ముందుగ చూపవలెనను ఉత్తరువును పంజాబు ప్రభుత్వమువారు రద్దుచేసినట్లు ప్రకటించిరి.

రెండుకన్న ఎక్కువమంది వీధులలో తిరుగరాదని 19 వ తేదీన జారీచేసిన 144 సెక్షను ఉత్తరవు నేడు జిల్లామేజస్ట్రేటుగారు ఉపసంహరించుకొని, లాహోరులో కస్కరుల ఆందోళన తగ్గి, యిక ముందు అల్లరులు జరుగవను నమ్మకమే యిందుకు కారణమని తెలిపిరి.

కస్కరులనాయకుడు అల్లామానుషిరికి జైలులో నున్నందున వారిస్థానే వీరొకరిని ఎన్నుకొనుటకు మీరటులో 28 వ తేదీన వివిధ రాష్ట్రములకస్కరు నాయకుల సభ ఏర్పాటుచేయబడెను. ఈలోగా పంజాబు ప్రభుత్వంతో గాజీరాయబారములు జరుగుచున్నవి, గావున, లాహోరునకు వాలంటీరులను పంపరాదని ప్రస్తుత నాయకుడు హకీమి అల్లాగారు ప్రకటించిరి.

రావల్పిండియందు కస్కరు నాయకుల ఆస్థర యిండ్లు పోలీసువారు సోదాచేసి, దుస్తులు జాబితాలు కస్కరుల సామానులుకొన్ని తీసుకొని పోయిరి. ఇరువురు అరెస్టుచేయబడిరి. నగరమంతా పోలీసువారు శ్రద్ధగ కాపలా కాయుచున్నారు. (అ. ప్రె.)

పిమ్మట గూడ అట్లే యుండుట మంచిది. ఈ చట్టంవలన పరిశ్రమల మూలధనం పెంచుకొనుటకు వీలులేక, పరిశ్రమలు వెనుకబడునని విమర్శింతురు. గత యుద్ధంలో వచ్చిన లాభాలను భారతీయ పరిశ్రామికులు, పెట్టుబడి వృద్ధి చేసుకొనుటకు గాక, వృథాగా వెచ్చించిరి. కావున యుద్ధవ్యయమునకు, అదనపు లాభాలనుండియే గైకొనుట మంచిది. సినీమాపరిశ్రమను యీ పన్నునుండి మినహాయించవలెను. పరిశ్రమలను అతివడిగా అభివృద్ధిచెందే మార్గంగూడ సరింపవలెను. అని కుంజ్రూగారు దెలిపిరి.

అనుసర్చ తిరిగి రేపు జరుగును. (అ. ప్రె.)

కృష్ణా పశ్చిమ డెల్టా పసుపు పంట భూములు

ఆయకట్టు అనుమతి నిబంధనలం

మదరాసు ప్రభుత్వపు టుత్తరువు

చెన్నపురి, మార్చి 25:—

మదరాసు ప్రభుత్వము పబ్లికు వర్కు డిపార్టుమెంటు ఇచ్చిరేమను జి. ఓ. నెంబరు 2577, (30-10-39) నం దిటులనగలగ:—

1931 వ సంవత్సరములో కృష్ణా పశ్చిమ డెల్టాలో ఆయకట్టు నిరాకరింప బడి 20-30 సంవత్సరములుగ పసుపు పండించుకొనుచున్న భూములపై నీటి సరఫరా నిరాకరించి, అట్టి ఉత్తర్వును ఉల్లంఘించినవారికి హెచ్చు జరిమానాలు వసూలు చేయుటవలన గలుగు ఇబ్బందులను గూర్చి 1937 డిసెంబరుమాసములో పబ్లిక్ వర్కు శాఖా మంత్రికి రైతులు విన్నవించుకొని తన్నివారణను గోరిరి. 1931 ఉత్తర్వును రివైజ్ చేసి నీటిని సరఫరాచేయవలసినదిగ వారు కోరిరి. చీఫ్ ఇంజనీయర్ ఆ విషయము పరిశీలించి ఈ క్రింది విధములుగ భూముల విభజించెను.

షెడ్యూలు 1:—నీటి సరఫరాకు ముందు ఏర్పాటు గావింపబడుచో ముల్లీతరహాలోకివచ్చును 1931 లో ఆయకట్టు అనుమతింపబడిన భూమియు, అప్పుడు ఆయకట్టు నిరాకరింపబడిన 528 ఎకరములలో కొంతభాగమును ఇంగుగలదు. వెనుక నీటివసతి, ఆయకట్టుగల ప్రాంతము లవరికనే ఈ అదనపు అనుమతి ఇవ్వబడిం భూమి నేశమున్నది.

రెండవ షెడ్యూలు:— మొదటిషెడ్యూలులోని భూములకు నీరు సరిపడేగా పసుపువ్యవసాయమునకు నీరుపస్లయిచేయు బోరులనుట్టి ఇందు గలదు. వీటికి నీరుసరఫరాకావలుపు కెప్పరుండా అకస్మాత్తుగా నీరు ఆపివేయబడును. ఇవి ప్రమాదకరమయిన పసుపుసేలలుగ విభజింపవచ్చును. జరిమానా లేకయే కష్టనష్టములకు సిద్ధపడియే రైతు వ్యవసాయమునకు దిగవచ్చును.

షెడ్యూలు 3:—ఆరూ భూముల సర్వే నెంబర్లు వాటికి నీరుపోవు మార్గములు ఇందుగలవు. ఆయకట్టు అనుమతింప బడిన ప్రదేశమునకు దూరముగ ఈ భూమి 419 ఎకరములు వేరుగయున్నవి. రెండవ షెడ్యూలులో వలెనే ఇవి గూడ ప్రమాదకరమైన పసుపు సేలలుగ వ్రాయబడినవి. రెండు మూడు షెడ్యూలులకు రెండ ఏమన మొదటివి కొన్ని మరతులపై వ్యవసాయమున కనుకూలముగ నున్నవి. వెనుకటివి ఎప్పుడో ఒకప్పుడు సాలున పసుపుపంట కనుకూలమై యుండి యుండేవి. మూడవ షెడ్యూలులోని భూములకు నీటి సరఫరాకు ప్రత్యేకపు పేర్పాటులేమియు గావింపబడవు.

క్రొత్తభూములు పరిశీలనపై 1931 ఆయకట్టు భూములలో పేర్కొనుటకు వీలులేదని తోచినచో, ఇంజనీయర్ 2, 3 షెడ్యూలు క్రింద తేలవచ్చును ఈ మూడు షెడ్యూలులపు చెందనివాటికి ఉత్తరువులనుల్లంఘించి హెచ్చుగ జరిమానాలు వసూలుచేయబడును. కలెక్టరు, రెవెన్యూ బోర్డును, వారి సూచనలను బలపరచుచున్నారు.

గవర్నరుగారు దీనికి ఆమోదము తెలిపిరి.

సుఖముగా నిద్రపట్టుటకు రాత్రిళ్లు "ఓవల్టీను" త్రాగుడు

పరుండుటకు ముందు ఒక కప్పు "ఓవల్‌టిన్" త్రాగినచో సుఖముగ నిద్రపట్టును. తెల్లవారి నిద్రనుండి లేచునప్పుడు ఉత్సాహముగ నుండును.

అదియు గాక మంచి బార్లీ, మాల్టు, శ్రేష్ఠమైన ఆవుపాలు విటమినులు, పాస్ఫరైడ్స్ చేరిన "ఓవల్‌టిన్" ఆహారము నిద్రించునప్పుడు మీకు శక్తి, బలమును కలుగజేయును. పని బాగుగ చేసికొనుటకు మీకు తోడ్పడుచున్నది. నకలు పానీయములను తీసికొనవద్దు.



'ఓవల్‌టిన్'

'OVALTINE బలము నొసంగు ఆహార పానీయము'

కెమిస్టులందరి యొద్దను, స్టోరులలోను అమ్మబడును.

డిస్ట్రిబ్యూటర్సు:—

జేమ్స్ రైట్ లిమిటెడ్.

149 బ్రాడ్వే, మదరాసు.

మరియు కలకత్తా — బొంబాయి — కరాచీ.

"ఓవల్‌టిన్" బిస్కట్టులు. రుచికరమైనవి. తేలికగా జీర్ణమగును. పోషణ నొసగును. వాటిలో "ఓవల్‌టిన్" చేరియున్నది. 4 ఔన్సులు, 8 ఔన్సులు ప్యాకెట్లలోను, 1 పౌను డబ్బాలలోను అమ్మబడును.

లండను మార్కెట్టు

(రూ. స్టా. కేబుల్)

లండన్, మార్చి 23.—

స్టాక్ ఎక్స్ఛేంజి వ్యాపారము మందముగా నుండి ఏవాటాలకైనను ఎక్కువగిరాకి లేకుండెను. హోము రైల్వేధరమాత్రం పెరిగెను. వాల్ స్ట్రీటు వ్యాపారము నిలుకడతోనుండెను.

విదేశధరలు

(రూటరు ప్రత్యేకపర్విస్)

లండను వెండి బంగారు

	లండను, మార్చి 25 కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	20 11/16	20-1/16
వాయిదా	20-11/16	20-1 8
కొన్నుబార్ బంగారు పా.	8-8-0	8-8-0

లండను స్టాక్ మారకము

	లండను మార్చి 26 కడపటిధర	నేటిధర
రూపాయిపత్రములు 3½%	పా 69½	69½
కాన్సోల్సు 2½%	పా 72⅜	72⅜
గవర్నమెంటులోను 3½% 1961	67¼	67⅜
యుద్ధపత్రములు 3½ 1952	పా 98¾	98⅝
ఫండింగులోన్ 4% 1960/90	111½	109⅞
విక్టరీ బాండ్లు 4%	పా 1 8⅞	108¼
చార్టర్డుబ్యాంకి ఐ.ఆండ్ సి.	9-3/8	9-1/4
ఈస్టరన్ బ్యాంకు	పా 4⅞	5/-
హాంగ్ కాంగ్ స్యాంగేబ్యాంకు	పా 93/-	93½
నేషనల్ బ్యాంకుఆఫ్ ఇండియా	పా 30¼	30/-

Ex-Dividend

లండను మారకము

	లండను, మార్చి 25 కడపటిధర	నేటిధర
తంతెనూద		
లండను- న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
	టు -4.03½	టు -4.08½
లండను - ప్యారిసుకు	176-1 2	176-1/2
	టు 176¾	టు -176¾
,, బెర్లినుకు	—	—
,, మాడ్రిడ్	38,70	38 70
,, మాంట్రియల్	4.48/4.47	4.48/4.47
,, అమ్స్టర్డమ్	7.58/7.58	7.58/7.58
,, బ్రుస్సెల్సుకు	28.60/28.75	28 55/28.70
,, మిలాన్	73.00	72 50
,, బర్లిన్‌కు	17.95/17.95	17.95/17 95
,, బొంబాయి (కా)	1/5-31 32	1/5.31/32
,, బొంబాయికి (వి)	1/6 1/32	1/6 1/32

వేరుసెనగ

(రూటరు) లండను, మార్చి 26

కోరమాండల్ తీరపు వేరుసెనగ టన్ను 1-కి	కడపటిధర	నేటిధర
	15-2-6	15.7 6
	Quoted	Quoted
	15-2-6 ఏప్రిల్	15 7 6
	Quoted	Quoted

న్యూయార్కు దూది

	న్యూయార్కు, మార్చి 26 కడపటిధర	నేటిధర
మే	10.54	10 40
జూలై ,,	10.83	1 19
మధ్యరకము హాజరు	10.79	10 65

రామకము

అవిసెనూనె

	లండను, మార్చి 26 కడపటిధర	నేటిధర
పోర్టుతీసినది లండన్-హాంబ్రిడ్ వైటు		
అవిశనూనె	42/6	42/6

లండన్ ధాన్యాదులు

	(రూటరు) లండను, మార్చి 26 కడపటి	నేటిధర
టస్కా, టోరియా		
రేవు నీడు	15 15 0	మార్చి-ఏప్రిల్ 15.15 0
	Quoted	Quoted
ఆముదపుగింజలు బొంబాయి టన్ను		
పా॥	20-2-6	మార్చి-ఏప్రిల్ 20-0 0
	Quoted	Quoted
వత్తిగింజలు		
రంగూన్ పల్లనివి	8-8-9	మార్చి-ఏప్రిల్ 8 8 9
	Quoted	Quoted

లివర్పూలుదూది

లివర్పూలు, మార్చి 26:—

	లివర్పూలుదూది ప్రారంభధర	
మే	7.41	అక్టోబరు 7.29

(రూటరు)

కొలంబో రబ్బరు

కొలంబో, మార్చి 26:—

నేటి ముఖ్యా. 2-15 నం. రబ్బరువెల ఈవిధముగా నుండెను. చాప క్రేప్ 54 సెంట్లు (నామకము)

సింహళపు పంటలు

కొబ్బరి బూడిద 1-కి రూ. 39/50

కొబ్బెరనూనె. (యస్. ఓ. బి టన్ను 1-కి) రూ. 250/00 (రేటు జరిగెను) (అ. ప్రె)

బొంబాయి పంటలు

బొంబాయి, మార్చి 26:—

గోధుమలు	(మే)	రూ. 3.15 3
అవిశెగింజలు	(మే)	7-0 0
పత్తి	(మే)	38 6 6

(అ. ప్రె)

కలకత్తా షేర్ మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, మార్చి 26:—

నారమరలు యీస్టరు పెలవుల అనంతరం నిలుకడతో ప్రారంభమై దిన మంతయు అలాగే నుండెను. కాని వ్యాపారము కొద్దిగనే నుండెను. జాగ్లుందు విశేష మేమిలేదు. తేయాకులకు కొద్దిగిరాకి కలిగి కొంత పేరము జరిగెను. ఇండియన్ బరక్ అండ్ స్టీల్ నిలుకడతో నుండి వ్యాపారము కొంత బాగా జరిగెను. పారిశ్రామిక వాటాలవ్యాపారము తక్కువగనుండెను. గవర్నమెంటు సెక్యూరిటీలు నిలుకడతో నుండెను.

బొంబయిషేర్ మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, మార్చి 26 —

స్టాకు ఎక్స్ఛేంజి హెచ్చుధరలతో ప్రారంభమై తరువాతి నుండగించెను. క్రొత్తవ్యాపారము సామాన్యముగా జరిగెను. జి. పి. నిలుకడతో ముగిసెను.

మారకము

తంతిద్వారా (తయారు)	పి. 1/5.31/32
డిమాండు బ్యాంకిబిల్లు	పి. 1/5-31/32
న్యూయార్కు టి. టి.	1/6-7/32
నిలుకడ	333

ఎప్పటికప్పుడు హాజరు వడ్డీ 1¼%

బంగారు వెండి ధరలు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, మార్చి 26:—

వెండి 100 తులములకు తయారు	55 15.0
మొదటి వాయిదా (డ్యూటీతో)	56-15-0
రెండవ వాయిదా ,,	57-2-0
టంకాలవి బంగారు తయారు తు 1-కి	42 7-6
మొదటి వాయిదా (డ్యూటీతో)	42-8-0
రెండవ వాయిదా ,,	42-9-9
పసరము 1-కి	27-8-0

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, మార్చి 26:—

బొంబాయి ప్రత్తిమార్కెటు ధర నిలకడగా ఉండెను. ముగింపుధర లీక్రింది విధముగా ఉన్నవి:— రూ. అ. పై

బ్రోచ్ ఏప్రిల్-మే	(1940)	248 4 0
,, జూలై-ఆగస్టు		256 4 0
ఉగ్రా మే	,,	224-8-0
,, జూలై	,,	229-8-0
బెంగాల్ మే	,,	190-0-0
,, జూలై	,,	191-8-0
బ్రోచ్ (ఏప్రిల్-మే)	అత్యధికధర	260-0-0
,,	అత్యల్ప ధర	254-4-0

వేరుసెనగలు

చెన్నపురి, మార్చి 27 —

కోరమాండల్ మెషిన్ పప్పు ఫ్రెంచి ఆఫీసు లిమిటెడ్ క్రొత్తది మెషిన్	32-3-0
గ్రామకొనుగోలు	22-4-0 32-8-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి)	
పాండుచ్చేరి అండు కడలూరు కడప, పొద్దుటూరు	రేటి 65-8-0 66-0-0
ఎప్పటూరు	రేటి రు. 65-8-0 66-0-0
పెంకాయనూనె కాండి కొన్నిరకము 500 పౌనులు గలది నెల	
కొలంబో	77-0-0 77-8-0
పువ్వులనూనె (89½ పౌనులు తూకం గల డబ్బా పరంగల్ రకము)	7-8-0
ఆముదము (మిల్ డిలివరి) ఎప్పటెల్లరు	
ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది	101-0-0

చక్కెర ధరలు

చెన్నపురి, మార్చి 27.—

చక్కెర (2 హండ్రెడ్ వైట్ బస్తా 1-కి)	
ప్యారీస్ "యస్" షుగర్ బస్తా	34-4 9
జావా రేటి	35-14-9
స్వదేశీ కృష్ణా పంచదార	34-0-9 34-12-9
సౌండేయా ఇండియన్ షుగర్	
రిఫైండు బ్రిటిష్ చక్కెర	

మదరాసు వెండి బంగారు ధరలు

చెన్నపురి, మార్చి 27:—

పసరము 1-కి (టోకుధర)	27-9 0
పసరము 1-కి (చిల్లరధర)	27-9 6
పింటుబార్ గోల్డుతులము 1-కి (రేటి)	42-6-0
,, ,, (వా)	42-8 0
గోల్డుమోహరు తులము 1-కి	41-14-0
వీసువెండి తులము 100-కి (రేటి)	57-14-0
వెండి ,, (వాయి)	56 14-0
పెంకితులము 1-కి	0.9 6

తాళ్లపాక వారి కృతులు

తిరుపతి దేవస్థానమునలభించిన 3000 తామ్రశాసనములు

(ఒక విలేఖరి)

తాళ్లపాకవారి స్వగ్రామము కడపజిల్లా రాజంపేటతాలూకా తాళ్లపాకయనుగ్రామము. ఈ తాళ్లపాక రాజంపేటకు 3 పైళ్లదూరములో యున్నది. తాటిపెట్లను కొట్టి పాకలుగావేసినందున తాళ్లపాక యను పేరువచ్చెను. వీరు నందవరీకులు. భారద్వాజసగోత్రజులు నామము పెట్టుదురు. వీరివంశమువారు తాళ్లపాకలో లేరుగాని వారియింటిపట్టు తాళ్లపాకలో చేటికినియున్నది. ఈ వంశమువారు కడపజిల్లాలోని మడితేడు, ముడుంపాడు, మాచనూరు, రాజుపాళెం, యర్రావాటుపాళెం, పూటుకూరు ఈ గ్రామములలో యున్నారు. యర్రావారుపాళెం కడపజిల్లాలోని దిగాయండి తిరుమలకొండపట్టణాకు చేర్చబడినది ఊటుకూరునివాసికులు తిరుపతిలో నివాసస్థలమును ఏర్పరచుకొనియున్నారు. ఈ వంశమును ప్రఖ్యాతికి తెచ్చినది శ్రీ వేంకటేశ్వరుని ప్రియభక్తాగ్రేసరుడగు అన్నమాచార్యుడు లేక అన్నమాచార్యుడు. వీరు ఎనిమిది సంవత్సరముల వయస్సునందు శ్రీ తిరుమలకొండమీదికి చంద్రగిరి త్రోవన ఎక్కుచుండగా పడిత్రోవలో చాల అలసిపడియుండుటయు, శ్రీ అలమేలుమంగమ్మవారికి ప్రత్యక్షమైనట్లున్న, ప్రసాదమును పెట్టి ఆదరించినట్లున్న, ఆ అమ్మవారి ప్రసాదమును తినిన తరువాతి వీరికి అఖండమైన కవితాశక్తి, దైవశక్తి హెచ్చి తిరుమలకొండకు బోయి శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శింపబోగా, తలుపులు వేయబడియుండినట్లున్న, ఈ అన్నమాచార్యుని ప్రార్థనతో తలుపులు, దీగములు వీడి వాటికవే తెరువబడినట్లున్న మొదలగు వారిమహాత్మ్యములు పెక్కులు గలవు అమ్మవారు ప్రసాదమును పెట్టిన స్థలము యిప్పటికిని అన్నమయ్య పూటలు, లేక పెద్ద పూటలు అని పిలువబడును. వీరు పురందరదాసు, రామదాసు, వేమన్న మొదలగు మహాపురుషులలో చేరినవారు. సాలువ నరసింహరాజు, పురందరదాసు కాలములోనివారు. తిరుపతి కొండమీద తాళ్లపాక వారికి కైంకర్యమును సంపాదించినది ఈ మహనీయుడే. కొండమీద స్వామికి పేలుకొలుపులు, రాత్రి జాలిపాట పాడుట, కళ్యాణోత్సవము జరిగిన యెడల శ్రీ పద్మశాలివారికి వలెనే ఈతాళ్లపాకవారియింటి ఆడబిడ్డగా లక్ష్మీదేవి ఎంచుకోబడినది. గనుక ఈ యుత్సవములో ఈ తాళ్లపాకవారు కన్యాదానమును చేయుట మొదలగు విషయములు యిప్పటికిని జరుగుచున్నవి.

ఈ తాళ్లపాకవారు కీ. శ. 1500 మొదలు 1600 వరకు వేదాంతములోగాని, సంగీతములోగాని, కవిత్వములోగాని మార్గదర్శకులుగా నుండిరి. వీరు చేసిన గ్రంథములు తామ్రశాసనములలో వ్రాసి, తిరుపతికొండమీద శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయములోని తాళ్లపాకవారి కొట్టులో సుమారు 3000 అమర్చియుండిరి. వానిని దేవస్థానంవారు కొండమీదనుండి దిగువ తిరుపతిలో యుండు దేవస్థానము ఆఫీసుకు తెచ్చి, పరిశీలించి ఆ గ్రంథములను అచ్చు వేయించి ప్రచురపరచియున్నారు. వారు వ్రాసిన కీర్తనలు త్యాగరాజ కృతులకు మించి యున్నదిగాని, తీసిపోవని సాంబమూర్తిగారు సంగీత పరిషత్తులో సెలవిచ్చియున్నారు. దేవస్థానమువారు పై 3000 శాసనములలో కొన్నింటిని తిరుపతిలో జరిగిన అఖిలభారత ఓరియంటలో కాంఫరెన్సు ఎక్సిబిషన్ లో యుంచిరి. ఈ శాసనములేగాక ఇంకను కొన్ని తామ్రశాసనములు అహోబిళ్ళములో కొండపైన యున్నట్లు తిరుపతి దేవస్థానం ఎస్టిగ్రాఫికల్ రిపోర్టువల్ల తెలియుచున్నది.

ఈ వంశమువారు చేసిన గ్రంథములు క్రింద తెలుపబడినవి:—

(1) అన్నమాచార్యుడు:— 1 అధ్యాత్మ సంకీర్తనలు 2 శృంగార సంకీర్తనలు 3 శృంగార మంజరి 4 శృంగార లక్షణము. (సంస్కృతము.)

(2) పెద్ద తిరుమలాచార్యుడు:— 1 శృంగార సంకీర్తనలు 2 వైరాగ్య వచనగీతలు 3 శృంగార దండకము 4 చక్రవాళమంజరి 5 శృంగార వృత్తశతకము 6 ఉదాహరణములు 7 నీతిసేవశతకము 8 సుదర్శనర గల 9 రేఫకారములు 10 ఆంధ్ర వేదాంత లేక భగవద్గీత.

(3) చిన్న తిరుమలాచార్యుడు:— 1 అధ్యాత్మ సంకీర్తనలు 2 శృంగారసంకీర్తనలు 3 అష్టభాషాదండకము 4 సంకీర్తన లక్షణము.

4. చిన్నన్న లేక తిరువెంగళనాథుడు:— (1) పరమయోగి విలాసము (2) అష్టమహిషీ కళ్యాణము (3) ఉషాపరిణయము.

5. తిరువెంగళప్ప:— (1) గురుబాలప్రబోధిక (2) సుధానిధి.

మరా:— అన్నమాచార్యుని జీవితమును చిన్నన్న ద్విపదకావ్యముగా వ్రాసెను. ఆగ్రంథము ఈలోపల కనుగొనబడినది.

అన్నమాచార్యుని మనుమడగు తిరువెంగళనాథుడు లేక చిన్నన్న యను మహనీయుడు చాల ప్రఖ్యాతివహించెను. శ్రీపద్మశాలివారికిని, జాండ్రవారికిని లక్ష్మీదేవి పుట్టింటి విషయమై తగాదాలు పడినట్లున్న, అప్పుడు జాండ్రవారి బలము హెచ్చి అన్నిది వ్యవస్థలయందును మర్యాదలు వారికే జరుగవలయుననియు, పద్మశాలివారికి లేదనియు, నుడివిరి. అప్పుడు పద్మశాలివారితరపున పై తిరువెంగళనాథుడు తిరుచానూరులో రాయలు మొదలైన ప్రభువులు విసిటట్టు అమ్మవారిని పలికించి పద్మశాలీయకులమును ఉద్ధరించెను. అందులకు పద్మశాలి మహాజనులందరును పై తిరువెంగళనాథునికి శాలివాహనశక 1463 లో యొక దానపత్రమును వ్రాసియిస్తూ, పదివేల వరహాలు పాడకానుకగానిచ్చిరి. ఈ తిరువెంగళనాథుని స్వంత ఖజానాలోనుండి పదివేల వరహాలుకలిసి మొత్తం యిరవై వేల వరహాలతో చంద్రగిరి తూర్పునయందు మంగాపురమందు యొక గొప్పదేవాలయమును ఉద్ధరించిరి. ఆ దేవాలయము ఇప్పుడు శిథిలదశలోయున్నది. శ్రీ వేంకటేశ్వరస్వామి పద్మావతీదేవిని నారాయణవనములో పెండ్లిచేసుకొని ఈ మంగాపురంలో మర్లుపెండ్లిజరిపి అచ్చట ఆరుమాసములుండి తరువాతి కొంతపైకి వేంచేసినట్లు తేలుచున్నది. ఈ దేవాలయములోని స్వామికి కళ్యాణ వెంకటేశ్వరుని పేరు. ఇటువంటి దేవాలయము శిథిలదశలో నుండుట చాల సంతాపకరము. గర్భగుడి ప్రవేశములో త్రిద్వారమునకు యిరుప్రక్కల శిలాశాసనములున్నవి. అందులోని విషయములు పై పద్మశాలి శాసనమును దృఢపరుచుచున్నవి. ఈ దేవాలయమును ఉన్నతదశకు తెచ్చి కీర్తినివహించుట అఖిలభారత పద్మశాలివారికిని, వీరి కులగురువగు తిరువెంగళనాథుని వంశీయులకును భాగ్యతమైయున్నది.

పై తిరువెంగళనాథుని వంశీయులు కడపజిల్లా రాయచోటి తాలూకా నడితేడు గ్రామమునందున్నారు. వారి పేరు సూర్యనారాయణయ్యగారు. వీరికి ఈ శాసనములు సుమారు పదిసెలల క్రిందట వారి స్వగృహమందు దొరికినవి. వీరు తిరుపతిలో 1940 వ సంవత్సరం మార్చి నెల 21, 22, 23 తేదీలలో జరిగిన పదియవ అఖిలభారత ఓరియంటల్ కాంఫరెన్సుకు పై శాసనములను హాజరుపరచిరి. ఈ కాంఫరెన్సులో పై శాసనములు నిజమైనవనిన్నీ, మెకెన్జీ దొరగారు క్రీ. శ. 1800 మొదలు 1820 వరకు చేసిన రికార్డులలో వాల్యూమ్ నె 15-4-18 పేజీ 57 లోకల్ రికార్డులు వాల్యూమ్ 48 పేజీ 443 లో కనుపరచియున్నారనియు, పై శాసనములకును, మెకెన్జీ దొరగారి రికార్డులకును ఖేదములేదనిన్నీ తిరుపతి వేంకటేశ్వర ఓరియంటల్ ఇన్‌స్టిట్యూట్ ప్రచురణనుబట్టియు, కాంఫరెన్సులో ఈ పద్మశాలిశాసనములు నిజమైనవని దృఢపరుపబడినవి.

చెన్నరాజధానిలో ఆరోగ్యము

మదరాసు, మార్చి 21:—

గత 16 వ తేదీతో అంతమైనవారములో చెన్నరాజధానియందు అంటువ్యాధుల ప్రాబల్యము యీవిధముగా నుండెను.

కలరా కేసు 55 చావులు 15 స్ఫోటకము కేసులు 509 చావులు 101 ప్లేగుకేసులు 26, చావులు 16. కలరావ్యాధి విశాఖపట్నం, నెల్లూరు దక్షిణ ఆర్కాడు, మధురై, కర్నూలు, బళ్లారిజిల్లాలందు కొద్దికేసులు సంభవించెను. ఈక్రింది జిల్లాలందు స్ఫోటకము ప్రాబల్యము యీరీతిని నుండెను. చెంగల్పట్టుజిల్లా 29 కేసులు 14 చావులు. తంజావూరు 38 కేసులు 14 చావులు. చిత్తూరు 49 కేసులు 2 చావులు. కోయంబుత్తూరు 175 కేసులు 42 చావులు. మలబారు 97 కేసులు 16 చావులు. గుంటూరు, విశాఖపట్నం, తూర్పు గోదావరి, కృష్ణా, నెల్లూరు, దక్షిణ ఆర్కాడు, మధుర, రామ్నాడు, తిరునల్వేలి, బళ్లారి, అనంతపూరు, ఉత్తరఆర్కాడు, సేలం, నీలగిరి, దక్షిణ కనరా, మదరాసు నగరములందు చక్కడక్కడ కొన్ని కేసులు సంభవించెను.

ప్లేగువ్యాధి సేలం, కోయంబుత్తూరు, మలబారు జిల్లాలందు కొద్దికేసులు సంభవించెను.

12వ ఆర్యవైశ్య మహిళాసమావేశం

చెన్నపట్నములో రాబోవు ఏప్రిలు 12, 13, 14 తేదీలందు జరుపబడు 12వ ఆర్యవైశ్యమహిళా సమావేశమునకు బెజవాడవాస్తవ్యులు శ్రీమతి పి. సుందరమ్మగారు అధ్యక్షత వహింతురు. శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మగారు సమావేశ ప్రారంభోత్సవము జరిపెదరు. ఆహ్వాన సంఘాధ్యక్షురాలు శ్రీమతి కనపర్తి చంద్రమ్మగారు.

స్వర్గీయ శ్రీమతి గంటి సుందరమ్మగారు

మదరాసు, మార్చి 27.—

సుప్రసిద్ధ న్యాయవాది శ్రీ గంటి లక్ష్మన్నపంతులుగారి ధర్మపత్ని శ్రీమతి సుందరమ్మగారు గత ఆదివారము స్వగృహమున మైలాపూరులో దివంగతులగా లాయెనని తెలుపుట కెంతయు విచారించుచున్నారము. సుందరమ్మగారు సంపదకు విశ్లేషిక నిరాడంబరముగ వారిలోకమునకు ఆదర్శప్రాయురాలుగ జీవితయాత్రను సాగించెను. ఈమె అన్నపూర్ణవలె అతిథులకు, అభ్యాగతులకు ఆగంతులకు నిండుహృదయముతో ఎంతమాత్రము విసుగుచెందక నిరతాన్న ప్రదాన మొనర్చి భర్తగారి దాతృత్వమునకు వన్నెపెట్టుచుండెను. సుమంగళిఅయి దుర్యోధన సంపదలె కూతుళ్లు కొడుకులు మనుమలు మునిమనుమల మధ్యప్రాణములను బాసెను ఒక సంవత్సరముండి పాడ్వమణి పక్షవాతముచే బాధపడుచుండెను. భాగ్యవియోగము గాంచిన శ్రీలక్ష్మన్నపంతులుగారికిని వారికొడుకులకు వారి కుటుంబమువారికిని మాసానుభూతి నందజేయుచున్నారము.

ఉగాది కానుక

పాలుకూరికి సోమనాథుని

2 గ్రంథములు

పండితారాధ్యచరిత్ర

వెల 5-0-0

బసవపురాణము

వెల 2-8-0

రెండూ కలిపి 6-0-0

ఆంధ్రగ్రంథమాల,

పోస్టుబాక్సు 212, మదరాసు.

అపూర్వావకాశము

చేబ్రోలు శిథిలములు

బౌద్ధచిహ్నములు గాన్పించుట

డాక్టరు యం. రామారావుగారి పరిశోధనలు

చేబ్రోలుగ్రామము గుంటూరుకు 8 పైళ్లలో నున్నది. ఇక్కడ పెక్కు దేవాలయములును, శిథిలములును గలవు. ఇవి ఆంధ్రదేశమునందలి వాస్తుపరిణామమునకు తెలిసికొనుటను పుపకరింపగలవు. గ్రామమునకు ఈశాన్యముగా ఒక ఎత్తయినప్రదేశము కలదు. ఇందు ఒక చెఱువును దానిమధ్య బ్రహ్మగుడి యొకటిన్ని గలవు. దీనికి దక్షిణముగా సుమారు 15 అడుగుల ఎత్తుగల ఎత్తయిన దిబ్బగలదు. దీనిమీద 3 ఆలయము లున్నవి. అందు మొదటిది నాగేశ్వరాలయము. రెండవది భీమేశ్వరాలయం. అమరావతి ద్రాక్షారామాలలో వలె యీ ఆలయమునందు గూడ రెండంతస్థులు గలవు. అడుగు భాగము పూర్తిగా మూసివేయబడినది. ఈ ఆలయపు గోడలలోగల గూళ్లమీద తామరతీగలవంటి నగిషీపని పల్లవపద్ధతిలో నున్నది. ఈ ఆలయమున కెదురుగా శివ పార్వతీ ప్రతిమలుగల ఒక చాళుక్యశిల్పము గలదు. మూడవది కేశవాలయము. దీని ముఖమంటపముయొక్క స్తంభములు సింహములమీద ఆనుకొనియున్నవి. ఇదికూడ పల్లవపద్ధతియే. ఈ ఆలయములోనికప్పు లోభాగమున చక్కని తామరపువ్వులు చెక్కబడియున్నది.

చేబ్రోలులో దొరికిన 18 శాసనములలో చాలభాగము యిచ్చటి కుమారస్వామిఆలయమునకు చేయబడిన ధర్మములను తెలుపుచున్నవి. కాని ఆఆలయమిప్పుడు కన్పించుటలేదు. అయినను అది వుండినస్థలమును నిర్ణయింపవచ్చును. భీమేశ్వరాలయమునకు దక్షిణముగా నొకమండపమును అందు ఒక పెద్దనందియుగలవు. ఈ నంది కెదురుగనున్న భూస్థలమునసే కుమారస్వామి ఆలయముండెనని నాయభిప్రాయము. ఈ దేవుని భిన్నవిగ్రహ మొకటికూడ నాకు దొరికినది.

పై ఆలయమునకన్నను ఇచ్చట బయలునెడలిన బౌద్ధచిహ్నములు ముఖ్యమైనవి. నాగేశ్వరాలయముముందు భూమిలో కప్పబడియున్న బౌద్ధధర్మచిత్రములు గల మూడు చలువ రాతిపలకలు నాకు దొరికినవి. భీమేశ్వరాలయములో ధ్వజస్తంభమును అని 2 స్తంభశకలములున్నవి. వీటి అగ్రమున కలశము గలదు. ఒక ప్రక్క అడ్డమూలయను అమర్చుటకు తగిన పల్లములును గలవు. ఇది ఒక వైశ్య ప్రాకారములోని భాగములని స్పష్టముగా చెప్పవచ్చును. ఈ ధ్వజస్తంభవేదికపైన ఆమలకమువంటి ఆకారము గలిగి పద్మచిత్రములుగల మరియొక శిలగలదు. ఇది ఒక చిన్న వైశ్యమురియొక్క అగ్రభాగమని తెలియుచున్నది.

ఈ దిబ్బకు తూర్పుగా 10, 12 అడుగులలోతుగల పల్లపు ప్రదేశమున్నది. ఇచ్చట 21 × 11 × 3½ అంగుళముల ఇటుకలును ప్రాచీనములైన కుండపెంకులును ఒక ధర్మచక్ర భాగము గల తాయిరు నాకు దొరికినవి. నా మిత్రులొకరు ఇచ్చట నీ ఒక శాతవాహనాణెమును సంపాదించిరి. ఈ కారణములను బట్టి, ఈ పల్లపు ప్రదేశమే పూర్వపు చేబ్రోలు ఉండిన స్థలమనియు, యిది శాతవాహనుల కాలము నుండియు, నుండె ననియు యిచ్చటి దిబ్బ నుత్రవ్విన యెడల ఒక బౌద్ధస్తూపము బయల్పడ గలదనియు నా నమ్మకము.

కేరళ రోజ్ సోప్

అందమును చేకూర్చును



ప్రతిదీటనూ దొరుకులుండి.

మూడు సైజులలో దొరకును.

మౌలానా అజదుగారు

అలహాబాదు వెళ్లనుండుట

కలకత్తా, మార్చి 26:—

భారతి కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా అబుల్ కలాం అజదుగారు తన కార్యదర్శులైన డా॥ కే. ఎన్. అమరఫు, అజ్మలుఖాన్‌గారలతో ఎల్లుండి కలకత్తానుండి బయలుదేరి అలహాబాదుకు వెళతారు. అక్కడ జవహర్‌లాలుగారి అతిథిగా వారి అనంద భవనంలో వుంటారు. మౌలానా గారు అక్కడ భారతి కాంగ్రెసు కార్యాలయమును పరీక్షచేస్తారు.

(అ. ప్రె)

సన్ లైఫ్ అష్యూరెన్సు కంపెనీ, కెనడా

పై అష్యూరెన్సు కంపెనీ డైరెక్టరుల నివేదికలో 1939 సం॥ రూ 248594056 మొత్తము పాలిసీదార్లకు చెల్లించబడినట్లు తెలుపబడెను. కంపెనీకి పెట్టుబడిముత్తము 914000000 డాలర్లు క్రొత్త వ్యాపారము 91 కోట్ల 40 లక్షల డాలర్లు మొత్తమునకు జరిగెను. దానివల్ల ప్రీమియము మూలమున 11 కోట్లు 40 లక్షల పౌనులవచ్చెను. ఈ కంపెనీకి 10 లక్షల పాలిసీదార్లకంటె ఎక్కువమంది కలరు. జీవిత భీమానిధి [illegible] డాలర్లు.

కీ॥ శే॥ యాకూబుహానేను నేటుగారు

డా॥ పట్టాభిగారు విచారము వెలుపుట

మచిలీపట్నం, మార్చి 26:—

కీ॥ శే॥ యాకూబుహానేను నేటుగారి మరణము గూర్చి డా॥ పట్టాభి సీతారామయ్యగారు యీ క్రింది ప్రకటన గావించిరి.

జాతీయ సేవయే పరమార్థముగా నెంచి దానియందే తుదివరకు నిమగ్నుడైయుండిన యాకూబుహానేను నేటుగారి మరణము చాలా విచారకరము. రాంఘుర కాంగ్రెసులో వీరు విషయ నిర్ణయసభ పండితులతో కాంగ్రెసువాదులగు ముస్లిం లను సమావేశపరచి హిందూ ముస్లిము సమస్యను పరిష్కరించే విషయము ఆలోచించుటకు కాంగ్రెసువాదులను ముస్లిములను సమావేశపరచినది వారి తుదినేవ కొని పోవుట వల్ల వారి ప్రయత్నము సఫలము కాలేదు. రాంఘుర్‌లో వారికి అన్ని సౌకర్యములు చూడబడెను. అందరిలో వారి కొక్కరికి కుర్చీ యివ్వబడెను. వాన కురియుటకు మొదలు పెట్టగనే శ్రీ రాజగోపాలాచారి గారి కోరిక ననుసరించి శ్రీ వల్లభాయిపటేలు కుమారెయా కూబుహానేను నేటుబసకు వెళ్లి వారు సౌఖ్యముగా నుండునట్లు చూచిరి. రాంఘుర్ నుండి మదరాసుకు యాకూబుహానేను గారు సుఖముగనే ప్రయాణము జేసిరి. అయినను రాంఘుర్ ప్రయాణము ఆయన హృదయమును బలహీనపరచి యుండవచ్చును. వారి కృషివల్లనే లక్నో పాక్టు అమలులో వచ్చిన విషయము చాలామందికి తెలియకపోవచ్చును. 1916 సంవత్సరమున కూడా వారు కాంగ్రెసుకు ముస్లిము లీగుకు సమాధానము కలిగించుటకు సూచనలు గావించిరి. వారు కాంగ్రెసును రాజకీయ ముస్లిములకును గొప్పబలముగా నుండిరి.

షేక్ గాలిబ్ గారి సానుభూతి

యాకూబుహానేను నేటు మరణమువల్ల జాతీయ భారతదేశమునకు తీరని లోటుకలిగెననియు వారు గొప్ప దేశభక్తులు నేతాపరులు, గొప్ప విద్వాంసులనియు, కాంగ్రెసు మంత్రిగానుండి ముస్లిముల అభివృద్ధికై వారు చాలా ప్రయత్నించి పాటుపడిరనియు, దెలుపుచూ, వారు చనిపోయినందుకు అత్యంత విచారమును గుంటూరు పురపాలకసంఘ సభ్యుడు షేక్ గాలిబ్ గారు దెలుపుచున్నారు.

* * *

ముత్తురంగ మొదల్యారుగారి సంతాపము

మద్రాసు, మార్చి 26:—

కీ॥ శే॥ యాకూబుహాన్సేన్ గారి భార్యకు శ్రీ. సి. ఎన్. ముత్తురంగ మొదల్యారుగారు ఎం. ఏ. ఈక్రింది సందేశమందిరి:

మీభర్త అకస్మాత్తుగా, అకాలమరణము నొందెననువార్త నాకు అపరిమితమైన దుఃఖము కలుగజేసెను. రామఘురునుండి వచ్చిన ప్పటి నుండియు నాకు జ్వరముపట్టుచుండుటచే నేను స్వయముగావచ్చి మిమ్ము చూడజాలకున్నాను. మీభర్తమరణమునకు మీరును మీ కుమారుడును యెంత దుఃఖించుచున్నారో దేశప్రజలుగూడ అంతగా దుఃఖించుచున్నారు. మీకష్టకాలమున మీకు నాహృదయపూర్వకమగు సానుభూతి దెలుపుచున్నాను.

* * *

చిత్తూరు, మార్చి 26:—

జనాబ్ మౌలానా యాకూబ్‌హుసేన్ మంత్రిగారు హఠాత్తుగ హృదయచలనమాగి స్వర్గస్థులైనందున కడు విషాదకరము. వీరి అకస్మాత్తు మరణమువలన మహమ్మదీయులలోకమునకే కాక, ఇతర భారతదేశమునకు తీరని నష్టము సంభవించెననుటకు సందేహము లేదు. వీరు గొప్ప సాంఘిక రాజకీయవేత్త. దూరదృష్టి సహనభావముగల ప్రశాంత హృదయుడు. నిష్పక్షపాతి. తీవ్రజాతీయవాది. ఇతరులకు ఆకర్షింపగల గంభీరాకృతి గలవాడు. కడుదయామయుడు. పేదలకు పెన్నిధి వర్తించి వాడు. దీనరక్షకుడు. గొప్ప పలుకుబడి గలవాడు. జీవితాంతకుడు, ఖిలాఫతు ఉద్యమమునకు కారాగారశిక్షనవభవించిన వాడు. నిజభాషాపారీణులు, నెజాము నవాబుగారు వీరి ఖురాను వ్యాఖ్యానమునకు మెచ్చి రూ 1000 పదివేలరూపాయలు బహుమానముగ నొసంగియున్నారు.

వీరు చిత్తూరుజిల్లాకు త్రొత్తవారైనను చిత్తూరుజిల్లా స్థానమునకు కాంగ్రెసు అభ్యర్థిగ పోటి చేసి మద్రాసు శాసనసభకు సభ్యుడుగ యెన్నుకొనబడి పబ్లిక్ పర్యవేక్షణాశాఖామంత్రిగ నియమితులైరి. వీరి విజయమునకు చిత్తూరుజిల్లా చాల గర్వపడుచుండెను. ఇట్టి జాతీయనాయకుని అస్తమయమునకు విచారము నొందని భారతీయుడుండడు. ప్రస్తుత భారత జాతీయ క్లిష్టపరిస్థితులలో భారతమాత దుఃఖింపక మానదు. వీరి కుటుంబమునకు బంధుమిత్రులకు చిత్తూరుజిల్లా వారపున సానుభూతిని తెలుపుచున్నాను. వీరి ఆత్మకు నిరంతరశాంతి కలుగుగాక!

సి. రాంజానాపాషా.

ఆంధ్రూసుగారికి మళ్లీ శస్త్రచికిత్సజరుగదు

కలకత్తా, మార్చి 26:—

సి. ఎఫ్. ఆంధ్రూసుగారికి కలకత్తా జనరలు హాస్పిటలులో క్రమక్రమంగా ఆరోగ్యం కలుగుతోందికనుక మళ్లీ శస్త్రచికిత్స జరుగవలసిన అవసరము వుండదని తెలిసింది. (అ. ప్రె.)

మద్రాసు రేడియో

(28-3-1940)

మదరాసు 1. (వి. యు. యం. 211 మీ. మరియు 31.35 మీటర్లు) ఉదయం: 7-30 గం. శ్రీమతి కోలార్ రాజమ్మ (గాత్రం) 8-0 గం. తెలుగులో వార్తలు. 8-5 గం. తమిళవార్తలు. 8-10 గం. గ్రామఫోను రికార్డులు. 8-50 గం. ఆంగ్లమున వార్తలు. 9 గం. ముగింపు.

మధ్యాహ్నం: 1-0 గం. శ్రీ పి. నారాయణ పిళ్లై (గాత్రం) 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. స్త్రీలకై కార్యక్రమము (తమిళం) 2-0 గం. శ్రీ యస్. యం. రామస్వామయ్యంగారు (వీణ) 2-30 గం. ముగింపు.

సాయం: 4-0 గం. శ్రీమతి సి.యస్. రాజం (గాత్రం), 4-30 గం. యూరోపియను సంగీతపు రికార్డులు. 5-0 గం. సారథిఫిలిమ్సు ఆర్కెస్ట్రా, 5 10 గం. తెలుగువార్తలు. 5-15 గం. తమిళమున వార్తలు. 5-20 గం. శ్రీ పి. నారాయణస్వామిపిళ్లై (గాత్రం), 6-0 గం. ఆంగ్లవార్తలు, 6-5 గం. శ్రీమతి కోలార్ రాజమ్మ (గాత్రం). 6-30 గం. సారథిఫిలిమ్సు ఆర్కెస్ట్రా; 7-0 గం. ప్రపంచవార్తల విమర్శ (తెలుగు) శ్రీ నార్ల వెంకటేశ్వరరావు 7-15 గం. ఏ. ఐ. ఆర్. ఆర్టిస్టు (ఫిడేలు) 7-20 గం. తెలుగులోవార్తలు. 7-35 గం. తమిళమున వార్తలు, 7-50 గం. మదరాసు సాహిత్య అండ్ మైనర్సుచరిత్రనాటిక 9-15 గం. సంగీతం. 9-20 గం. ఆంగ్లవార్తలు, 9-30 గం. బి. బి. సి. వార్తలు. తదనంతరము మదరాసు 2 లో కార్యక్రమము వలె. 10-30 గం. ఆంగ్లమున వార్తలు, ముగింపు.

మదరాసు 2. (31-35 మీటర్లు) సాయం: 4-0 గం. నుండి 6-5 గం. వరకు మదరాసు 1 లో వలె. 6-5 గ్రామీణుల కార్యక్రమము. 6-30 గం. నుండి 9-30 గం. వరకు మదరాసు 1 లో వలె. 9-30 గం. శ్రీ యస్. యం. రంగస్వామి అయ్యంగారు (వీణ) 10-30 ఆంగ్లమునవార్తలు. ముగింపు.

(29-3-1940)

మదరాసు 1. (వి. యు. యం. 211 మీ: మరియు 31.35 మీటర్లు) ఉదయం. 7-30 గం. శ్రీ బి. శంకరలింగపిళ్లై (గాత్రం) 8-0 గం. తెలుగులో వార్తలు. 8-5 గం. తమిళమున వార్తలు; 8-10 గం. గ్రామఫోను రికార్డులు. 8-50 గం. తెలుగులో వార్తలు, 9-0 గం. ముగింపు.

మధ్యాహ్నం: 1-0 గం. శ్రీ టి. ఆర్. జ్ఞానసాగరరావు (మురళి) 1-30 గం. ఆంగ్లమునవార్తలు. 1-35 గం. శ్రీ పి. యస్. నటరాజన్ (గాత్రం) 2-0 గం. శ్రీమతి యస్. లక్ష్మీకాంతమ్మాళ్ (గాత్రం) 2-30 గం. ముగింపు.

సాయం: 4-0 గం. శ్రీమతి యస్. లక్ష్మీకాంతమ్మాళ్ (గాత్రము) 4-30 గం. యూరోపియను సంగీతపు రికార్డులు. 5-0 గం. వాద్య సంగీతం. 5-10 గం. తెలుగువార్తలు, 5-15గం. తమిళమున వార్తలు. 5-20 గం. శ్రీ ఏ పి. యస్. నటరాజన్ (గాత్రం) 6-0 గం. ఆంగ్లమునవార్తలు. 6-5 గం. శ్రీ టి. ఆర్. జ్ఞానసాగరరావు (మురళి) 6-30 గం. శ్రీ బి. శంకరలింగంపిళ్లై (గాత్రము) 7-0 గం. ప్రపంచవార్తల విమర్శ (తమిళము) శ్రీ సి. ఆర్. శ్రీనివాసన్ 7-15 గం. సంగీతం. 7-20 గం. తెలుగువార్తలు 7-35 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీ బి. కే. విశ్వనాథశర్మ (ఫిడేలు) 8 30 గం. శ్రీమతి సి. కృష్ణవేణి (గాత్రం) 9-0 గం. ప్రపంచవార్తల విమర్శ (ప్రసంగం) 9-15 గం. వాద్య సంగీతం. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి.బి. సి. వార్తలు. 9.45 గం. శ్రీ బి. కే. విశ్వనాథశర్మ (ఫిడేలు) 10-30 గం. ఆంగ్లమున వార్తలు, ముగింపు.

మదరాసు 2. (60.98 మీటర్లు) సాయం: 4 గం. నుండి 6-5 గం. వరకు మదరాసు 1 లో వలె. 6-5 గం. గ్రామీణుల కార్యక్రమం. 6 30 గం. నుండి 9-30 గం. వరకు మదరాసు 1 లో వలె. 9-30 గం. యూరోపియనుసంగీతం. 10-30 గం. ఆంగ్లమున వార్తలు, ముగింపు.

విక్రమసంవత్సర చూడామణి సర్వముహూర్త రత్నావళి పంచాంగం

దీనిని బ్రహ్మశ్రీ రాఘవ వేంకట సుబ్బయ్య సిద్ధాంతిగారు గుణించారు. మదరాసులో సాహుకారుపేటలో జనరలు ముత్తయ్య మొదలి వీధి 3 నంబరు గృహంలోవున్న ఎస్. వి. స్వామి అండు సన్సువారు దీనిని ప్రకటించారు. దిని ఖరీదు అయిదణాలు. జీవ, క్షేత్ర, యోగసిద్ధాంత ముహూర్తములు, దశాభుక్తుల సంవత్సరముల వివరములు, సకలదేవాలయ వుత్సవాదులు, పండుగలైన అనేక ముఖ్యవిషయములు దీనిలోవున్నాయి. ఇది పండితులకు మాత్రమే గాక సామాన్యప్రజలకు కూడా చాలా వుపయోగకరంగా వుంది. వర 5 అణాలు, పైన తెలిపిన అడ్రెసులో ఎస్.పి. స్వామి అండు సన్సువారివద్ద యీ పంచాంగాలు ఖరీదుకు దొరుకుతాయి.

సప్తమ నవ్యసాహిత్య పరిషత్తు

రాయప్రోలు సుబ్బారావుగారి సన్మానము

గిడుగు రామమూర్తిపంతులుగారి స్మారకము

బెజవాడ, మార్చి 24:—

నిన్న సాయంత్రం 5-30 గంటలకు రామమోహనధర్మ పుస్తక భాండాగారమునందు కోలవెన్ను రామకోటీశ్వరరావుగారి అధ్యక్షతను అచార్య రాయప్రోలు సుబ్బారావుగారికి సన్మానము చేయు సభ జరిగెను. నవ్యసాహిత్య పరిషత్ వారు సన్మానపత్రమును సుబ్బారావుగారికి సమర్పించిరి. అధ్యక్షులను కోలవెన్ను రామకోటీశ్వరరావుగారు ఉపన్యసించుచూ కవులు చాలామంది చాలా విషయములు వ్రాసిరి. చెన్నాప్రగడ భానుమూర్తిగారు బసవరాజు అప్పారావుగారు తిరుపతి వెంకటకవులు చాలామంది చాలా గ్రంథములు వ్రాసినారు. ఒక్కొక్కరు ఒక్కొక్క శైలియందు అభిరుచిగలవారుగా వ్రాసినారు. రాయప్రోలు వ్రాసినదానిలో ఆంధ్రులను గురించి ఎక్కువగానూ, ఆంధ్రపౌరుషమంకన్న ఆంధ్రప్రతిష్ఠ ఎక్కువగా నిరూపించినారు. వీరితర్వాత తల్లావఝ్ఝల శివశంకరశాస్త్రి వేదుల సత్యనారాయణగారు మొదలగువారు వుపన్యసించిన తరువాత రాయప్రోలు సుబ్బారావుగారు తమను గౌరవించి సన్మానముచేసినందులకు వందనము లర్పించిరి. వారు చేసిన గ్రంథములనుండి కొన్ని పద్యములు చదివి వినిపించిరి. అంతటిలో సభ ముగించబడెను.

గిడుగు రామమూర్తి పంతులుగారి స్మారకసభ

తిరిగి ఈ వుదయం మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారి అధ్యక్షతను గిడుగు రామమూర్తి పంతులుగారి స్మారకసభ జరిగెను. అందు చిలుకూరి నారాయణరావుగారు సీతాపతిగారు వెంకటశర్మగార్లు గిడుగు రామమూర్తి పంతులుగారి సుగుణములను గురించిన్ని వారిభాషాసేవనుగురించిన్ని విపులముగా ముచ్చటించిరి. సాయంత్రము సి. రాజగోపాలాచారిగారి అధ్యక్షతను సభ జరిగి మూరేపల్లి రామచంద్రశాస్త్రిగారు తల్లావఝ్ఝల శివశంకరశాస్త్రిగార్లు వుపన్యసించిరి. చాలామంది కవులు పద్యములు చదివిరి. సభ ముగించబడెను.

(స్వ. వి.)

శ్రీ ప్రభల కృష్ణమూర్తిగారు

బళ్లారిజయిలుకు మార్చుట

రాజమహేంద్రవరము, మార్చి 26:—

గుంటూరు జిల్లా వాస్తవ్యులగు శ్రీప్రభల కృష్ణమూర్తిగారికి, గుంటూరు సబుడివిజనల మేజస్ట్రేటుగారు, ఇండియా రక్షణ చట్టముక్రింద గత జనవరి 15 వ తేదిని, 18 మాసములు కఠిన శిక్షను విధించిరి. అంతట శ్రీకృష్ణమూర్తిగారిని రాజమండ్రి సెంట్రలు జయిలుకు మార్చిరి. నేటి మధ్యాహ్నము ప్యాసింజరులో శ్రీకృష్ణమూర్తిగారిని బళ్లారి సెంట్రలు జయిలుకు మార్చిరి. శ్రీకృష్ణమూర్తిగారు అతినీరసముగా నున్నారు. చేతులమీద వీరిని రైలుబండిలోనికి తీసికొని వెళ్లిరి. సుమారు 45 దినములనుండి వీరికి జ్వరము వచ్చుచున్నదనియు, క్షయవ్యాధి కొద్దిగా అంకురించినదనియు, చికిత్స నిమిత్తము వీరిని బళ్లారి జయిలుకు మార్చిరనియు తెలియుచున్నది.

శ్రీకృష్ణమూర్తిగారు చెన్నపురిలో బారిష్టరుగా పనిచేయుచున్న శ్రీ యస్. వేపాగారి మేనల్లుడు. కృష్ణమూర్తిగారు యువకులు; విద్యావంతులు. (స్వ. వి.)

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం

రాష్ట్ర కాంగ్రెసు కార్యసంఘ సమావేశము

ఈదినమున చేర్కొనిన విషయములను గూర్చి ఆలోచించుటకు రాష్ట్ర కార్యసంఘ అత్యవసర సమావేశము 1-4-40 న బెజవాడలో (యూనియన్ రోడ్డు పోలీసులైను సమీపమున వచ్చిన కృష్ణాజిల్లా కాంగ్రెసుసంఘ కార్యాలయమునందు జరుగును; గానసభ్యులెల్లరును తప్పక దయచేయ గోరుచున్నాను.

విషయములు

1. రాష్ట్ర కాంగ్రెసు ఎలక్షను ట్రిబ్యునలు నియామకము.
2. నిర్మాణ కార్యక్రమము వాలంటీరు శిబిరము.
3. కాంగ్రెసు కర్తవ్యమును గూర్చిన ఏ. ఐ. సి. సర్కులరు నెం 1 రు.
4. కార్యదర్శి, తెచ్చుయితర విషయములు.

టం. ప్రకాశరావు,
అధ్యక్షులు.

శ్రీ సమర సంప్రదాయభజనసభ:—పైనభగ్యాజమాన్యమున, మదరాసు గోవిందప్పనాయుని వీధిలోనుండు శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయపు సత్రములో 1940 సం॥ రం. మార్చి నెల 28 తేది గురువారం సాయంత్రం 6 గంటలకు శ్రీ శిరకపుత్తూరు ఎస్. వి. వేంకటేశయ్యర్ "విచిత్రము" జరుపుదురు.

ముస్లిం రాజ్యస్థాపన అసంభవము

జిన్నాగారికి సావర్కార్ గారి సమాధానము

ఛత్రపతి శివాజీ జన్మదినోత్సవం

మద్రాసు, మార్చి 27:—

శ్రీ వినాయక్ దామోదర సావర్కార్ గారు డా॥ వరదరాజులునాయుడుగారి అధ్యక్షతను తిలక్ ఘాటున జరుపబడిన శివాజీ జన్మదినోత్సవమునందు ప్రసంగించుచు ఇటుల నుడివిరి.

వీరసావర్కార్ ఉపన్యాసము

నే నీనగరమునకు విచ్చేసిన సందర్భమునే శివాజీ జన్మదినోత్సవ మిచ్చుట మద్రాసు పౌరులచే జరుపబడి నాకు పాల్గొనుట కవకాశము కలుగుట నాభాగ్యమని తలంతును. శివాజీ మహారాజ్ రామాయణ, మహాభారత, విజయనగర సామ్రాజ్య వీరగాథలను జూచి అందలి వీరపురుషుల ఆదర్శవ్యక్తులుగ నెంచుకొని విజయము పొందెను. మహమ్మద్ బిన్ ఖాసిం భారతదేశముపై దాడితీసిన నాటినుండి శివాజీ జన్మించునంతవరకు హిందువుల స్థితి చెప్పదగినంత యుచ్చ స్థితియందు లేకుండెను. శివాజీ జన్మమెత్తిన నాటనుండి హిందువుల చరిత్రలో అపజయ మనుమాటయే వినబడలేదు. హిందువులు ముస్లిముల ఓడించిన యుద్ధమే లేకుండెను. బ్రిటిషువారు ముస్లిముల జయించి సామ్రాజ్యమును స్థాపించితి మని వీరాలాపములు గావించుచుందురు. అంతవరకు హిందూరాజులే పరిపాలించినటులనూ, ముస్లిములకు హిందువుల భుజశౌర్య మెంత మాత్రము తెలియనటులను, హిందువులు శత్రువుల పరాజయులజేయనట్లును దర్పములు పల్కుచుందురు. శివాజీ మహామేధావి. యోధుడు. హిందూ ముస్లిములకు ఏకమత్యమునకే మైన ఆధారమున్నదనిన అది శివాజీ మహారాజు చేసిన ప్రాతిదికయే. ఆ మహావీరుడు శత్రువుల సవాలు నెదుర్కొని హిందూజాత్యైకతకుపోరి, శత్రువుల పరాజ్ముఖులగావించి సమానపరశభావమును స్థాపింపగలిగెను. హిందువుల సెయ్యమును గోరువో దానికభ్యంతరము లేదనియు, లేక కయ్యమునే గోరువో హిందువులచేతులలో వారి కపజయము తప్పదనియు శివాజీ నిరూపించెను.

భాషా సాంకర్యము

హిందూముస్లిం ఐక్యత యను పేరిట చెప్పరాని భాషాసాంకర్యమునకు కాంగ్రెసువారు యొడబడు చున్నారు. ఈ సందర్భమున వార్ధా విద్యావిధానము నొకపరి పరికింతుమా? ప్రాథమికతరగతులకు ఏర్పరచిన పాఠ్యపుస్తకములందు "ఔరంగజేబ్" "అక్బర్" అను నామములు గందుముగాని, రాణాప్రతాప్, శివాజీ, యను నామము లెచ్చటను అందు గనము (సిగ్గు సిగ్గు) అంటలితో కాలేదు. 'బేగంసీ' అని వ్రాయబడియున్నది. సీతాదేవి యనుటకు బదులు ఈ బేగం పదము నుపయోగించుట మూలమున హిందూ-ముస్లిం సఖ్యతను వారు సాధింపదలంచితేమో (నవ్వు) ఇక చరిత్రలో హిందూ ముస్లిములకు జరిగిన మహాపోరాటము దేనినిగూడా వీరు పేర్కొనియుండలేదు. సత్యమునకై ఇంత తపించువారు సత్యమును మరుగుపరచుటవలన నష్టమేగాని, వారనుకొనినట్లుగ ఎంతమాత్రము లాభములేదని తెలుసుకొనవలసును.

శివాజీ వీరతేజము

శివాజీ విజయముల నటించి ఆతని తేజము, కీర్తి, ఉత్సాహము ఆదర్శతరమై చెలియునటుల చేసిన ఆతని ప్రతిభా సమన్వితి శౌర్య ధైర్య సాహసోత్తేజములే మాకుపరానివై ప్రశంసనీయములగుచున్నవి. సామ్రాజ్యము లక్షమించినను, సాహసోత్తేజము లక్షమింపవు. శివాజీ, శంభాజీ, రాజారాంలు ముస్లిములకు తమ భుజబలమును చూపినట్లు గనుచుకొట్టిరి. నేటివలెనే అప్పుడును ముస్లిములు ఆశారహితులై అల్లాడునపుడు నా దిక్కామ ఢిల్లీకి ఆహ్వానించిరి. నాథర్లా తిరిగిపోగానే మహారాష్ట్రులు తిరిగి ఇంద్రప్రస్థమునందు తమ విజయపతాకమును నెగురవైచిరి.

మూడవపానిపట్టు యుద్ధములో మహారాష్ట్రుల అపజయము చివరకు విజయమునకే మార్గసూచకమనుచున్నది. ఆ పోరాటము రెండుసంవత్సరములు. ఒకసంవత్సరము మరణించెను. రెండవది పూర్తిగ నీరసించిపోయెను. అది ఎప్పుడో దారి సహాలోనికి పోకతప్పదు. జాతీయగౌరవమును నిల్పుటకై వేలకొలది సైనికులు తత్రణరంగమున ప్రాణములు నర్పించిరి. 1782 మొదలు 1802 సం॥ వరకును, బ్రిటిషువారు వచ్చిన తరువాత ఢిల్లీ మహారాష్ట్రుల పరిపాలనయం దన్నదని తెలుపుటకే ఈ సంగతులన్నియు తెలుపవలసివచ్చినది. ఆంగ్లేయులు వచ్చినపుడు హిందువులే భారతదేశమును పరిపాలించుచున్నారని వ్యక్తమయినది. ముస్లిం రాజ్య చిహ్నములే అప్పుడుకాన రావు. అప్పుడు సిక్కులపరిపాలన కొంత సాగుచున్నది. వంగదేశము మొదలు ద్వారకవరకును మహారాష్ట్రులే అవిచ్ఛిన్నముగ పాలించుచుండిరి. మహమ్మదీయులు పైలపరచిన పవిత్ర దేవాలయములన్నియు పునః ప్రతిష్ఠ గావింపబడెను.

గుణపాఠము

శివాజీ జీవితమునుండి మనము నేర్చుకొనవలసిన గుణపాఠ మెంతయో గలదు. హిందువులకు పత్తాలేకపోలేదు. సరియైన నాయకత్వమే లేకున్నది. జిన్నాగారు భారతదేశమును విభజింపవలెనని చేసిన సూచనకు మహాత్ముడు బ్రిటిషు సామ్రాజ్యమునందుండుటకన్న ముస్లిం రాజ్యమయినను భారతీయమేగాన దానిచే వాంఛితమనెను. జాతీయతకన్న అంతర్జాతీయతపెచ్చుగాన, స్వార్థమునుపోక, మానవతత్వదృష్టితో బ్రిటిష్‌వారి పాలనక్రిందినేయుండుటకు మహాత్ముడేల అంగీకరింపరాదు? బ్రిటిష్‌వారిచ్చిన సాంఘిక పరిష్కారమును 'హార్షింపు' తిరస్కరింపు అను అసందర్భవిధానమును కాంగ్రెసు వీడవలెను. హిందూముస్లింఐక్యతకు స్వరాజ్యము రావలెనని కాంగ్రెసుఅనినటులు అది సిద్ధించినచే స్వరాజ్యమిత్తుమని బ్రిటిష్‌వారనుచున్నారు. ఇంతవరకు బ్రిటిష్‌వారితో హిందువులే పోరాడుచున్నారు. ముస్లింలకన్న ఇతరమైనారటీలే హెచ్చుజాతీయ సమరసహాయులుగ నున్నారు. ముస్లింలు జాతీయపోరాటమునకు సహాయపడుటకు బదులు అడ్డుపుల్లలుగానున్నారు. భారతదేశమందు ముస్లిం సామ్రాజ్యము స్థాపింప ప్రయత్నపడిన అతిరథమహారథులైన హైదరాబాదు అహమద్ షాబేతంగపడిన ఈముస్లిం లీగుక లెక్కయూ, భాంతి తీరక తిరుగుచుండుట గమనింపుడు. ఆ

ఆంధ్రపత్రిక

1940 సం॥ మార్చి 27 తేది బుధవారము

కెనడా పార్లమెంటు ఎన్నికలు

పట్టువరిశ్రమరక్షణ

అధ్యక్షత వహించుటకు:— శ్రీమతి విజయలక్ష్మి పండిటుగారు రాంఘరులో బొంబాయి స్త్రీల సభాధ్యక్షత వహించుటకు భర్త ఆర్. ఎస్. పండిటుగారితో కూడ వెడలుట.

తీర్మానానుకూలురు:— ప్రతినిధి చిహ్నములతో గూడ కాంగ్రెసుప్రధాన తీర్మానానికి లోటు చేయుట.



రాంఘరులో జరిగిన బొంబాయి స్త్రీల సభ



గుంటూరులో నూతనముగా కట్టబడిన హిందూకాలేజి యసెంబ్లీ భవనము. శ్రీ డాక్టరు కట్టమంచి రామలింగారెడ్డిగారు ప్రారంభోత్సవం జరిపిరి. ఈ భవనమును ఏకా దండయ్య పంతులుగారు కట్టించి ఇచ్చిరి. (స్వ. పి.)

తమిళనాడు హిందూమహాసభ, యిటీవల సేలంలో జరిగినపుడు తీసిన ఛాయాపటము. శ్రీ వి. డి. సవర్కరు, లాలా గోవిందదాస్, డా॥ పి. వరదరాజులునాయుడు మున్నగువారు పటమందున్నారు.



వీర్ సవర్కరుగారు మొన్న ఇండియన్ కలోనియల్ సొసైటీ వార్షికసభకు అధ్యక్ష వహించినపుడు తీసిన ఛాయాపటము. శ్రీ సవర్కరుగారును, తమిళనాడు హిందూమహాసభాధ్యక్షుడు డా॥ వరదరాజులునాయుడుగారు కలరు.

అఖిలభారత ముస్లిములీగు వర్కింగుకమిటీ యిటీవల లాహోరులో సమావేశమైనపుడు తీసిన ఛాయాపటము. మధ్య సోఫామీద బెంగాల్ మంత్రి నాజిముద్దీన్, ముస్లింలీగు అధ్యక్షుడు యం. ఏ. జిన్నా, పంజాబుప్రధాని సర్ శికిందరు హయత్ ఖాన్‌గార్లు కూర్చొనియున్నారు. వెనుక వర్కింగుకమిటీ యితరసభ్యులు కలరు.

శ్రీ ఏకా దండయ్యపంతులుగారు

గుంటూరులో హిందూకాలేజి కూ 20,000 విలువగల అసెంబ్లీహాలు కట్టించి యిచ్చిన దాత.

బెంగాలులో మద్యనిషేధం

విజయవంతమయ్యెనని ప్రధాని

ఎక్సైస్ గ్రాంటు ఆమోదింపబడుట

కలకత్తా మార్చి 26:—

ఎక్సైస్‌గ్రాంటుపై జరిగిన చర్చకు ప్రత్యుత్తర మొసంగుచు నొక హల్లీజిల్లాలో నమలుచేయబడిన మద్యపాననిషేధవిధానము విజయవంతమయ్యెనని ప్రధాని ఫజ్లులహక్కుగారు చెప్పిరి.

ఎక్సైస్‌గ్రాంటులో కొంత తగ్గింపవలెనని కృషిక ప్రజాపార్టీసభ్యుడు ప్రతిపాదించెను. ఇతర సభ్యులును, కాంగ్రెసు సభ్యులును మద్యనిషేధము విషయమై ప్రభుత్వము వారవలంబించుచున్న పాలసీని విమర్శించిరి. దేశమంతటిలోను సంపూర్ణముగా మద్యమును నిషేధింపవలెనని ప్రతిపక్షవర్గమువారు కోరిరి.

ఐరోపీయ గ్రూపువారి అభిప్రాయమును ప్రకటించుచు అమెరికా సంయుక్తరాష్ట్రముల లోను, భారతదేశమునందలి యితర రాష్ట్రముల లోను అమలుచేయబడిన మద్యనిషేధ పాలసీ విఫలమయ్యెనని హెన్రీ బర్కుమైరుగారు చెప్పిరి. బెంగాలులో మద్యనిషేధ పాలసీ పెరవేరు నవకాశమున్నను చాలకాలమునుండియు బెంగాల్ బడ్జెటులందు లోటు కనబడుచుండుటచే ప్రస్తుతము దానిని కొనసాగింపరాదని ఆయన చెప్పెను.

ప్రధానిప్రకటన

ప్రధాని ప్రభుత్వమువారి పాలసీని వివరించుచు నొక జిల్లాలో మద్యనిషేధము ఫలప్రదమయ్యెనని చెప్పెను. చిట్టగాంగు, కొమిల్లాలలో గూడ నమలు చేయుటకు ప్రభుత్వమువారు యత్నించుచున్నారని ఆయన చెప్పెను. మద్యపాననిషేధము ప్రభుత్వమువారి ఆశయమని యు, ప్రజలే దానిని చేయుటకు ప్రభుత్వమువారు ప్రయత్నించెదరనియు ఆయన చెప్పెను.

కోత తీర్మానము 78-36 వోట్లచే నిరాకరింపబడెను. ప్రభుత్వమువారు కోరిన 2,53,000 రూపాయలు ఆమోదింపబడెను. గర్వర్ తేపటివరకు ఆపు చేయబడెను. (అ. ప్రె.)

మ॥ రా॥ పరపతి సంఘ ఆస్తు

గవర్నరు సవరణ

నాగపూరు, మార్చి 26:—

నీరాలో సహకార పరపతి సంఘోద్యమము బలపడుటకై 1912 సం॥ పు మధ్యరాష్ట్రములు, నీరాలు పరపతి సంఘ ఆస్తును సవరించుటకు గవర్నరు శాసనము చేసియున్నారు. 1939 సం॥ ఆగస్టులో శాసనసభయందు ప్రతిపాదించుటకు పూర్వప్రభుత్వమువారు తయారు చేసిన బిల్లుపైనది ఆధారపడియున్నది.

నీరాలో పరపతిసంఘములకు వచ్చునుండిన నష్టమునకు ప్రభుత్వమువారు బాధ్యులు కాకపోయినను, రాకపోయినను, మధ్యవర్తిత్వము ద్వారానాని తగ్గింపబడిన సెంట్రల్ బ్యాంకుల ఋణముపై 100 కి మూడు చొప్పున వడ్డీ ప్రభుత్వమువారు గారంటీచేయుదురని నిర్ణయము ప్రకటన చేయబడుచున్నది. గారంటీనవరించి చెల్లింపబడిన మొత్తములు. సెంట్రలుబ్యాంకుల లాభములనుండి వాయిదాలప్రకారము వసూలు చేయబడును. సెంట్రలుబ్యాంకులకవన్న నష్టములను మార్చుటకు మూడేండ్లవరకు ప్రభుత్వమువారు ఒక లక్షరూపాయలచొప్పున ద్రవ్యసహాయము చేతురు. (అ. ప్రె.)

సోవియటుసైన్యములు

ఉత్తరఫిన్లండునుండి వెళ్లిపోవుచుండుట

ఆస్లో, మార్చి 25:—

సంధి షరతుల ప్రకారము ఉత్తరఫిన్లాండునుండి సోవియటుసైన్యములు వెళ్లిపోవ ప్రారంభించినవని నార్వే-ఫిన్లాండు సరిహద్దులలోని కర్కినాయిసునుండి వార్తవచ్చినది. తూర్పుకు నావలలో ప్రయాణముచేయుటకు గాను నేవలు పెట్రోలులో చేర్చబడుచున్నవి. (గూటురు)

స్త్రీలకు
అందమైన
గడియారములు

ప్రస్తుతం 'ఫేవర్ లూబా' వారు సమర్పిస్తున్న స్త్రీల గడియారం మోడర్నుగా కంటె నాజూకైనవి ఇంతవరకు మనపుడు తయారుచేసి వుండలేదు. వాటి సమానాన్, మోస్తరును, సరిగ్గా పైకు చూపించుటం మొదలైనవి చూస్తే ఆశ్చర్యపోతారు. వేడే చూడండి!

జెనిత్



$\frac{1}{4}$" సైజు
1153 స్టెయిన్‌లెస్ స్టీల్ రు. 96
1157 18 క్యా. బంగారము రు. 208
అరేబిక్ డయల్

డాండో

$\frac{5}{4}$" సైజు
3161 30 మైక్రో రోల్డు రు. 32
3163 స్టెయిన్‌లెస్ రు. 30
3165 9 క్యా బం. రు. 40
3167 18 క్యా. బం. రు. 56
అరేబిక్ సెమి ఇండెక్స్ డయల్

జాన్ బారెల్

$\frac{5}{4}$" సైజు
6101 రోల్డుగోల్డు రు. 17
6104 ముందు క్రోమియం వెనుక ఉక్కు రు. 20

మా రకం లేట్లు హెచ్చుతూ తగ్గుతూ వుండుటం చేత ధరలు మారుచుండవచ్చును. పోస్టుద్వారా ఆర్డరు చేయువారికి, ఆర్డరు పంపుకాలమునాటి ధరలు మారినట్లైయిన ముందుగా తెలియజేయుదును.

ఫేవర్‌లూబా వారి కిచ్చు మరామ్మతు పనులన్నీ స్విజర్లాండు నిపుణులచే తనిఖీ చేయబడును.

పోస్టుద్వారా ఆర్డరు: పైటూరికి వి. పి. పంపెదము. అందిన వెంటనే పంపవచ్చు అక్షరములిని పంపవచ్చు

FAVRE-LEUBA & COMPANY LIMITED

Printed & Published by S Sambha Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street Madras